ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు ONGC ద్వారా నాలుగో విడతగా రూ. 161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..
తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద
ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన..
పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..
గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20,000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..

epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 291, పేజీలు : 12 వెల : 6.50

జీవితాలను పణంగా పెడుతూ, రాత్రనకా, పగలనకా సముద్రం పైన కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

## ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలతో..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద

# ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కు శంకుస్థాపన.. పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ..

..వీటితో పాటు ONGC సంస్థ పైప్ లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని **23,458** మత్స్యకార కుటుంబాలకు మన ప్రభుత్వమే చొరవ తీసుకుని ONGC ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ. **11,500** చొప్పున 6 నెలలకుగాను రూ. **69,000**, మొత్తంగా రూ. **161.86** కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు తడ మండలం మాంబట్టు గ్రామం వద్ద బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

### 1 వైఎస్సార్ మత్స్యకార భరోసా

సముద్రంపై చేపల వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) అర్హతగల మత్స్యకార కుటుంబాలకు ఏటా రూ.10,000 ఆర్థిక సాయం.. మర, యాంత్రిక పడవలతో పాటు సముద్రంలో సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకారులకు కూడా భృతి చెల్లింపు.. ఈ నాలుగున్నరేళ్లలో మత్స్యకార భరోసా ద్వారా రూ.538 కోట్లు అందజేత..

### 2 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ. 3,793 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల ఏర్పాటు..

### 3 డీజిల్ పై సబ్సిడీ

డీజిల్ ఆయిల్ పై లీటరుకు సబ్సిడీ రూ.6.03 పైసల నుండి రూ. 9.00 లకు పెంపు.. మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల ద్వారా ఆయిల్ పోయించుకునే సమయంలోనే రేటు తగ్గించి పోసే ఏర్పాటు.. ఈ నాలుగున్నరేళ్లలో రూ.118.27 కోట్ల లబ్ధి..

### 4 ఎక్స్ గ్రేషియా

వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..



### 5 కొత్తగా 4 పోర్టులు

రాష్ట్ర చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ మత్స్య సంపద, ఇతర ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులకు ఊతమిస్తూ ఈ నాలుగున్నరేళ్లలోనే దాదాపు రూ. 11,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..







### 6 పులికాట్ పునరుద్ధరణ

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మూసుకుపోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ. 94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి, కుంచించుకు పోయిన సరస్సుకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు 20,000 మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్న జగనన్న ప్రభుత్వం..

### ఈ 54 నెలల్లో మత్స్యకారుల సంక్షేమం కోసం మన జగనన్న ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం..

| పథకం | లబ్ధిదారుల సంఖ్య | లబ్ధి (రూ.కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,15,618 | 538.01 |
| డీజిల్ పై సబ్సిడీ (పడవలు) | 20,514 | 118.27 |
| వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా | 159 | 15.90 |
| GSPC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం | 16,554 | 78.22 |
| ONGC త్రవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పరిహారం | 23,458 | 485.58 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ (కనెక్షన్లు) | 41,850 | 3,250.00 |
| మొత్తం | 2,18,153 | 4,485.98 |

## గత ప్రభుత్వం

- వేట నిషేధ భృతి మొదటి రెండేళ్లలో ఇచ్చింది కేవలం రూ. 2 వేలు మాత్రమే.. ఆ తర్వాత ఇచ్చింది కూడా కేవలం రూ.4 వేలే.. అది కూడా మర, యాంత్రిక పడవలకే పరిమితం.. కొందరికే లబ్ధి.. సగటున 60 వేల మందికి కూడా ఇవ్వని దుస్థితి.. ఏటా సగటున ఇచ్చింది కేవలం రూ. 21 కోట్లు మాత్రమే, అది కూడా పెండింగులు పెట్టి..
- డీజిల్ సబ్సిడీ లీటర్ కు కేవలం రూ. 6 మాత్రమే.. అది ఎప్పుడు ఇస్తారో తెలియదు.. అరకొరగా పారదర్శకత లేకుండా.. కేవలం 1,100 బోట్లకు మాత్రమే పరిమితం.. ఏటా సగటున చేసిన ఖర్చు కేవలం రూ. 12 కోట్లు మాత్రమే..
- ఆక్వా రైతులకు ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వరకు యూనిట్ విద్యుత్ రూ. 3.80 పైసలు.. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు 4 నెలల ముందు సబ్సిడీపై రూ. 2లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని జీవో ఇచ్చి సబ్సిడీ ఇవ్వకుండా రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి..
- వేట చేస్తూ మరణించిన మత్స్యకార కుటుంబాలకు ఇస్తామన్న ఎక్స్ గ్రేషియా కేవలం రూ. 5 లక్షలు.. అందించింది అరకొరగా పెండింగ్ లతో అదీ కొందరికే..
- వలసలు నివారించేందుకు చర్యలు శూన్యం.. మన మత్స్యకారులు పాకిస్తాన్ జైళ్లలో చిక్కుకుని నానా అగచాట్లు.. పట్టించుకోకుండా వారి మానాన వారిని వదిలేసిన వైనం..
- దేశీయ చేపల వినియోగం పెంచి మత్స్యకారులను ఆదుకోవాలనే ఆలోచనే లేదు..

## మన ప్రభుత్వం

- అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి ఏటా వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి రూ. 10,000 లకు అంటే రెండున్నర రెట్లు పెంపు.. మర, యాంత్రిక పడవలతో పాటు సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకార కుటుంబాలకు కూడా లబ్ధి.. అర్హులైన అందరికీ ఏటా సగటున దాదాపు 1,10,000 కుటుంబాలకు అందించిన లబ్ధి రూ.110 కోట్లు.. గతంతో పోలిస్తే 5 రెట్లు అధికం.. చెప్పిన మాట ప్రకారం ప్రతి ఏటా వేట నిషేధ సమయంలోనే భృతి చెల్లింపు..
- డీజిల్ సబ్సిడీ లీటర్ కు రూ. 9 లకు పెంచడమే గాక మత్స్యకారులకు మేలు కలిగేలా స్మార్ట్ కార్డుల జారీ.. దీని ద్వారా మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా, డీజిల్ పోయించుకునేటప్పుడే సబ్సిడీ మొత్తాన్ని మినహాయించి వారికి ఆ తక్కువ ధరకే డీజిల్ అందించేలా ఏర్పాటు.. 20,514 పడవలకు లబ్ధి చేకూరుస్తూ రూ.118.27 కోట్లు సబ్సిడీ..
- ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి రోజు నుండి ఆక్వా రైతులకు సబ్సిడీపై యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే ఇస్తూ గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 451.77 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 3,250 కోట్ల విద్యుత్ సబ్సిడీ చెల్లింపు..
- వేట చేస్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఎక్స్ గ్రేషియా రెండు రెట్లు పెంచి రూ. 10 లక్షలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. పారదర్శకంగా, అర్హులందరికీ..
- వలసల నివారణపై ప్రత్యేక దృష్టితో కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టుల నిర్మాణం.. పాకిస్తాన్ భద్రతా దళాలకు పట్టుబడి నెలల తరబడి కరాచీ జైలులో గడిపిన 23 మంది మత్స్యకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, విదేశాంగ శాఖతో పలుమార్లు మంతనాలు జరిపి వారిని పాకిస్తాన్ చెర నుండి విడుదల చేయించడంతో పాటు వారికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా అందించిన జగనన్న ప్రభుత్వం..
- "ఫిష్ ఆంధ్ర" బ్రాండ్ ద్వారా నాణ్యమైన చేపలు, రొయ్యలు అందుబాటులోకి తీసుకొచ్చి దేశీయ వినియోగం పెంచడం.. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వా హబ్ లు వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు.. ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాల ఏర్పాటు..

మత్స్య, ఆక్వా రైతులకు సేవలు అందించేందుకు వీలుగా వెబ్ అప్లికేషన్ eMatsyakar ప్రారంభం... సహాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 155251 / జగనన్నకు చెబుదాం 1902

**డా॥ సీదిరి అప్పలరాజు**, మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా మాంబట్టు వద్ద 'రాయదరువు ఫిష్ ల్యాండింగ్ సెంటర్'కు 21 నవంబర్, 2023 ఉదయం 10 గంటలకు శంకుస్థాపన మరియు మత్స్యకారులకు జీవనోపాధి ఆర్థికసాయాన్ని విడుదల చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




సోమవారం విశాఖలోని ఘటనా స్థలంలో పరిశీలన జరుపుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు, అధికారులు

# ఫిషింగ్ హార్బర్

>> బృందాలు కృషి చేసి అదుపు చేశారు. అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టారు..

**రోడ్డున పడ్డ మత్స్యకారులు**

విశాఖ హార్బర్లో ఆదివారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా వందలాది మంది మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడ్డాయి. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే చేశారని తద్వారానే ఎప్పుడిదో లేని విధంగా అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు, ఫిషింగ్ హార్బర్ ప్రధాన ద్వారం వద్ద మత్స్యకార కుటుంబాలు ఆందోళనకు దిగాయి. దగ్ధమైన బోటులకు, దానిపై ఆధారపడిన మత్స్యకారులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలానికి సీఎం వైఎస్ జగన్ రావాలని డిమాండ్ చేస్తూ హార్బర్ గేటు వద్ద మత్స్యకార కుటుంబాలు బైఠాయించారు.

**ఘటానా స్థలానికి చేరుకుని విచారించిన సిపి రవిశంకర్, డిసిపి ఆనందరెడ్డి...**

విశాఖ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని విశాఖ సిపి రవిశంకర్ తెలిపారు. ప్రమాదం తర్వాత యువకులు పరారయ్యారని... వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. సుమారు రాత్రి 11 గం. సమయంలో మంటలు చెలరేగాయని, గాలుల తీవ్రతతో పక్క బోట్లకు వ్యాపించాయని డీసీపీ ఆనందరెడ్డి తెలిపారు. బోట్లలో సిలిండర్లు, డీజిల్ ఉండడంతో మంటలు తీవ్రత పెరిగిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**అగ్ని ప్రమాదానికి కారకులెవరు?**

హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి కారకులెవరనేది పోలీసలు దర్యాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరగడానికి ఓ మందు పార్టీ, ఆ తర్వాత జరిగిన ఘర్షణే కారణంగా తెలుస్తోంది. ఓ యూ ట్యూబర్‌కి బాలాజీ అనే వ్యక్తికి ఆదివారం రాత్రి ఒకటో నెంబర్ జెట్టీలో గొడవ జరిగినట్లు అనుమానిస్తున్నారు. యూ ట్యూబర్ బోటుని అమ్మకానికి పెట్టడంతో బాలాజీ అనే వ్యక్తి కొనుగోలు చేసుకుని అడ్వాన్స్‌గా కొంత సొమ్ము ఇచ్చినట్లు, కొద్ది రోజులకి అడ్వాన్సు తిరిగి ఇవ్వాలని బాలాజీ అడిగినట్టు అందరూ అనుకుంటున్నారు. ఈ విషయంలోని ఆదివారం రాత్రి వాళ్ల మధ్య గొడవ జరగడంతో, మద్యం మత్తులో బోటు తగలబెట్టి ఉంటారు అని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ ప్రమాదం ఘటనలో యూట్యూబర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

**సిఎం జగన్ దిగ్భ్రాంతి.... 80 శాతం నష్టపరిహారం ప్రకటన...**

విశాఖ హార్బర్ ప్రమాదంపై సిఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్స్యకారుల బోట్ల దగ్ధంపై దర్యాప్తునకు ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లి వివరాలు సేకరించాలని మంత్రి సీదరికి సిఎం సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని... ప్రమాదం వెనుక ఎవరున్నా వదిలిపెట్టవద్దంటూ జగన్ అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం 80 శాతం నష్టపరిహారాన్ని సిఎం జగన్ ప్రకటించారు.

**హార్బర్ చరిత్రలోనే ఘోర అగ్ని ప్రమాదం....**

హార్బర్ చరిత్రలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడూ జరగలేదని స్థానికులు తెలిపారు. లంగర్ వేసిన బోటులో పార్టీ జరిగిందని... అక్కడ గొడవ జరగడంతోనే మంటలు చెలరేగాయని పేర్కొంటున్నారు. హార్బర్‌లో ఈ ప్రమాదానికి అసాంఘిక శక్తులు కారణమై ఉండవచ్చని, ఎపి మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకీరామ్ పేర్కొన్నారు. 40 బోట్లు కాలిపోయాయని, మరో 40 బోట్లు దెబ్బతిన్నాయన్నారు. ఒక్కరి వల్ల ఇంతమంది తీవ్రంగా నష్టపోయారు.రని... జానకీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ విశాఖ ఫిషింగ్ లో ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరగలేదని, బోటు కింద భాగంలో మత్స్యకారులు వలలు, డీజీల్, వంట చేసుకునే గ్యాస్, ఇతర పరికరాలు ఉంటాయని, చిన్న అగ్ని ప్రమాదం జరిగినా పెద్ద నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని అందులో భాగంగా ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో భారీ నష్టం వాటిల్లిందన్నారు.

# చంద్రబాబుకు బెయిలు

>> కేసు విచారణకు చంద్రబాబు విఘాతం కలిగించే అవకాశం లేదన్నారు.సీమెన్స్ డైరెక్టర్, డిజైన్‌టెక్ యాజమాని వాట్సప్ సందేశాలకు, చంద్రబాబుకు సంబంధం ఏమీటని చంద్రబాబు న్యాయవాదులు వాదించారు.ఈ కేసులో సిఐడి తరపున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.

లొంగిపోయేటప్పుడు రాజమండ్రి జైలు అధికారికి సీల్డ్‌కవర్‌లో వైద్య నివేదికలు అందజేయాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను చంద్రబాబు ఉల్లంఘించారన్నారు.ఆ నివేదికలు నమ్మశక్యంగా లేవని, బెయిల్ మంజూరుకు వాటిని పరిగణనలోకి తీసుకోనక్కరలేదని, ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు చేయించాలని, మధ్యం తర బెయిల్ పొందిన చంద్రబాబు హైదారాబాద్ వెళ్లి ర్యాలీ నిర్వహించి, కోర్టు షరతులను ఉల్లంపించారు.బేగంపేట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసారని తెలిపారు.ఈ కేసులో ఇతర నిందితులకు బెయిల్ మంజూరయిందన్న కారణంతో పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరడం సరికా దన్నారు. అందువల్ల ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును అభ్యర్థించారు.దీనిపై వాదోపవాదాలను విన్న పిమ్మట గత వారం తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.ఈ రోజు తీర్పును వెల్లడిస్తూ కేసులో నిందితుని అనారోగ్య కారణాలు, సాంకేతిక అంశాలనుపరిగణనలోకి తీసుకుని ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటిం చింది. బెయిల్ మంజూరు చేసినంత మాత్రన నిందితునిపై నేరాభియోగాలకు సంబంధించి సాక్ష్యా ధారాలు లేవనే దిశలో ఈ న్యాయస్థానం భావిం చడం లేదని న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు స్పష్టం చేసారు. ప్రాసిక్యూషన్ నిందితునిపై తదు పరి విచారణల్లో నేరాధారాలు చూపించాల్సి వుంటుందన్నారు.

# కులగణన

>> అంశాన్ని రాజ కీయ ప్రయోజనాల కోసం తీసుకోలేదన్నారు.సామాజిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం అన్నారు.అన్ని సామాజిక వర్గాలపై సీఎం జగన్‌కు ఎంతో గౌరవం ఉందన్నారు. బిసిల్లో కొన్ని కులాలు గుర్తింపులేని స్థితిలో ఉన్నయన్నారు.వాటిపి గుర్తించి మంచి చేయలన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికి సమ న్యాయం చేయాలన్నది సిఎం జగన్ లక్ష్యమన్నారు. కులగణనపై కీలక ప్రాంతాల్లో అఖిల పక్ష సమావేశాలు పూర్తికాగానే ఈ నెల21 నుంచి కులగణన జరుగుతుందన్నారు. 92 ఏళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగు నుందన్నారు. బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాంటీర్ల వ్యవస్థనను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ,రాజమహేంద్రవరం,విజయవాడ,తిరుపతి,క ర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసిసంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్,మెయిల్ ద్వారా కుడా సూచనలు తీసుకుంటామన్నారు.కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు.అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు.అక్కడ నుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కవ అవుతుందని గుర్తించామన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు. 25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పొరేషన్ ఏర్పాటు చేసామన్నారు.తాజా మంత్రివర్గ సమావేశంలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. సిఎం జగన్ నిరంతరం రాష్ట్రంలోని అన్ని పేదకులాలకు న్యాయంజరగాలని తాపత్రయపడు తున్నారన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి క్రైస్తవ మైనార్టీ సోదరుల కీలకంగా డిమాండ్ చేస్తున్న ఎస్సీ,క్రిస్టియన్ మైనార్టీ స్మశాన వాటికల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

# విశాఖ పోర్టు అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ.నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.ఆ మేరకు ఆయన వై(ట్వీటరు) వేదిక ట్విట్ చేసారు. ఈ ప్రమాదంలో తీ వ్రంగా నష్టపోయిన బోట్ల యజమానులను ఆదుకోవాలని ఏపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వం కొల్పోయిన మత్స్యకారులకు జీవన భృతి అందించాల్సి న అవసరం ఉందని చెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి భద్రతాపరమైన అంశాలపై సమీక్షించాలని కోరారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ ఘటన కారణాలను పూర్తి స్థాయిలో అన్వేషించాల న్నారు. ఘటనకు బాధ్యులెవ్వరినైనా గుర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 248935
2nd Prize Rs.7000/- 74557
3rd Prize Rs.3500/-
13505 18619 35735 50872 54051
55841 61858 74708 82864 83318
4th Prize Rs.200/-
0494 1655 1839 2863 4814 5286 5334
7003 7800 9369
5th Prize Rs.100/-
0172 1340 1550 2352 3110 4327 6580
7568 8227 9994
6th Prize Rs.50/-
0096 1575 2949 4369 5992 7886 9042
0223 1612 2998 4439 5996 7889 9137
0419 1616 3031 4560 6010 7906 9176
0437 2061 3308 4696 6196 8092 9385
0464 2194 3693 4698 6253 8107 9441
0607 2228 3731 4846 6523 8265 9476
0623 2251 3932 4869 6562 8272 9521
0742 2582 3951 5066 6570 8290 9671
0912 2659 3979 5069 6617 8512 9804
1049 2676 4057 5181 7201 8529 9914
1204 2691 4065 5287 7209 8593
1214 2849 4089 5298 7323 8651
1244 2861 4102 5440 7410 8663
1328 2867 4183 5498 7440 8739
1408 2934 4315 5849 7861 8828

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 639837
2nd Prize Rs.7000/- 51914
3rd Prize Rs.3500/-
04125 15828 34008 38877 41576
44550 48914 50636 56754 59115
4th Prize Rs.200/-
0439 1083 2226 3320 4673 6518 6790
7602 8125 9937
5th Prize Rs.100/-
0037 1629 1785 3264 3461 3557 5043
6460 8263 8815
6th Prize Rs.50/-
0008 1128 2759 4651 6382 8127 9283
0013 1220 3093 4723 6425 8142 9300
0025 1295 3134 4786 6437 8163 9425
0061 1499 3232 4796 6627 8250 9526
0106 1739 3368 4824 6645 8272 9619
0323 1844 3493 5050 6882 8320 9662
0382 2033 3508 5127 6941 8379 9718
0521 2116 3880 5356 6977 8388 9806
0652 2152 4033 5472 7007 8467 9874
0670 2170 4140 5576 7146 8511 9983
0747 2182 4170 5720 7398 8710
0750 2255 4220 5846 7418 8892
0798 2295 4233 5967 7803 9018
0905 2576 4274 5968 7968 9132
0960 2650 4276 6326 7989 9212

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 396452
2nd Prize Rs.7000/- 04827
3rd Prize Rs.3500/-
03640 12735 31102 37620 50210
64749 75213 75585 93714 99486
4th Prize Rs.200/-
1047 1427 1756 3011 3407 5661 6068
7638 8148 9093
5th Prize Rs.100/-
0373 3279 3891 5458 5703 6429 6899
7052 8690 9222
6th Prize Rs.50/-
0001 1041 2218 3262 5421 7897 9343
0038 1094 2226 3390 5601 8157 9403
0126 1293 2233 3393 5701 8272 9546
0222 1544 2298 3414 5750 8279 9563
0234 1548 2319 3437 5904 8425 9566
0449 1564 2557 3454 6067 8523 9587
0483 1640 2612 3579 6121 8811 9638
0538 1710 2660 3806 6321 8941 9800
0594 1740 2737 3923 7080 8972 9823
0654 1766 2816 4014 7144 9037 9957
0866 1818 2957 4195 7310 9078
0912 1857 3004 4198 7329 9202
0930 2050 3010 4338 7581 9240
1023 2059 3023 4454 7666 9274
1038 2163 3149 4489 7887 9321

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 166699
2nd Prize Rs.7000/- 80289
3rd Prize Rs.3500/-
07697 08156 23705 41729 42554
49762 55725 62013 75672 98345
4th Prize Rs.200/-
0673 3792 3857 4590 5591 7375 8910
9510 9856 9916
5th Prize Rs.100/-
0594 2207 4322 5455 6890 7146 7198
7261 7815 9731
6th Prize Rs.50/-
0139 1242 2726 4565 5963 7589 9382
0197 1350 2783 4637 5967 7622 9610
0241 1352 3007 4735 6431 7642 9615
0258 1544 3032 4824 6534 7715 9747
0387 1612 3117 4872 6547 7724 9750
0436 1776 3204 4973 6857 7750 9790
0493 1873 3383 5014 7160 7802 9838
0528 1895 3610 5064 7213 7881 9853
0535 1949 3850 5177 7284 8575 9914
0608 1973 3973 5228 7371 8612 9974
0784 2075 4029 5303 7442 8667
0859 2081 4330 5516 7517 8685
0874 2338 4444 5681 7526 8802
0922 2396 4498 5684 7562 8865
1038 2605 4530 5704 7575 8979

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 887598
2nd Prize Rs.7000/- 91492
3rd Prize Rs.3500/-
26886 37939 49530 52893 59264
66624 71743 82348 91166 99939
4th Prize Rs.200/-
0409 1682 2568 2778 3437 3957 7210
7555 7583 7599
5th Prize Rs.100/-
1211 1512 3743 3762 4269 4724 5601
7495 8254 8576
6th Prize Rs.50/-
0102 1222 2134 4436 6246 7638 8903
0143 1223 2141 4437 6432 7805 9005
0227 1225 2482 4594 6826 7848 9020
0372 1360 2627 4974 6850 7867 9100
0398 1373 2848 4993 6885 7905 9389
0401 1375 2989 4996 6962 7973 9395
0471 1419 3031 5481 6974 8032 9445
0572 1439 3132 5640 6975 8057 9450
0589 1516 3172 5842 6987 8161 9622
0734 1641 3376 5891 7143 8395 9699
0756 1685 3421 5929 7173 8445
0792 1776 3546 5954 7274 8504
0925 1802 4068 6048 7505 8550
0931 2009 4189 6228 7579 8570
0973 2122 4374 6236 7624 8710

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 564269
2nd Prize Rs.7000/- 79534
3rd Prize Rs.3500/-
05922 05962 24945 25733 28628
36043 54279 58884 66177 82687
4th Prize Rs.200/-
1098 1527 2497 2545 2923 4409 4959
7161 8690 9755
5th Prize Rs.100/-
0493 0761 1180 1300 1716 2520 2551
5635 7907 8715
6th Prize Rs.50/-
0008 1877 3312 4906 6527 7492 8861
0470 1890 3562 4978 6597 7559 8966
0572 2037 3787 5080 6677 7821 9110
0631 2287 3798 5103 6714 7872 9181
0647 2555 3845 5310 6813 7909 9375
0681 2643 3868 5421 6857 7953 9457
0817 2741 3895 5441 6978 7976 9705
0889 2813 3938 5608 6999 8379 9722
1182 2978 4180 5642 7001 8435 9770
1305 2980 4399 5671 7014 8518 9802
1315 3146 4469 5893 7175 8559
1335 3194 4528 5959 7217 8572
1441 3212 4705 6156 7269 8686
1591 3263 4890 6279 7278 8719
1813 3285 4898 6345 7280 8842

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 326842
2nd Prize Rs.7000/- 16668
3rd Prize Rs.3500/-
06297 10472 12064 35709 43173
54806 72557 76850 77943 92461
4th Prize Rs.200/-
1708 1924 3405 3879 4781 5069 5423
6115 9234 9451
5th Prize Rs.100/-
1450 2577 2917 3087 4024 7000 7870
7878 8605 9759
6th Prize Rs.50/-
0062 1587 2556 4050 5250 6710 8698
0113 1733 2590 4075 5334 7311 8788
0157 1741 2642 4185 5381 7492 8833
0239 1757 3053 4205 5504 7646 8858
0343 1824 3083 4242 5538 7669 8979
0359 1895 3127 4247 5578 7698 9549
0391 1907 3248 4261 5641 7743 9623
0492 1973 3251 4324 5704 7754 9808
0542 2129 3269 4341 5761 7811 9820
0601 2131 3540 4406 5825 7842 9991
0734 2258 3549 4573 6045 7868
0765 2280 3730 4600 6223 8151
0917 2401 3736 4808 6417 8226
0934 2424 4013 5063 6465 8376
1350 2518 4025 5244 6619 8404

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 697693
2nd Prize Rs.7000/- 83378
3rd Prize Rs.3500/-
05384 07762 12849 28658 34991
42678 43300 51268 59394 75738
4th Prize Rs.200/-
0664 0936 5075 5560 5639 7130 7781
8246 9453 9589
5th Prize Rs.100/-
0135 0452 0563 0571 1000 2118 3242
8449 8551 9345
6th Prize Rs.50/-
0075 1899 3676 4893 6095 7162 8666
0225 2437 3782 4902 6353 7287 8670
0285 2507 4007 5064 6354 7394 8805
0533 2532 4040 5089 6436 7597 8868
0534 2620 4193 5124 6521 7883 9025
0876 2651 4203 5228 6580 7902 9224
0884 2745 4233 5407 6633 7923 9252
1056 2776 4293 5440 6635 7941 9554
1132 3075 4352 5517 6733 7972 9560
1188 3343 4403 5783 6772 8126 9820
1395 3357 4730 5851 6773 8388
1401 3404 4731 5904 6784 8530
1626 3414 4739 5916 6888 8588
1650 3591 4802 5978 6915 8593
1748 3651 4808 6041 7094 8642

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 128576
2nd Prize Rs.7000/- 68536
3rd Prize Rs.3500/-
02485 03782 19284 25882 40087
47208 48357 56192 62194 91119
4th Prize Rs.200/-
0176 1512 3195 4726 5008 5371 6485
7405 8263 9713
5th Prize Rs.100/-
0265 0419 0590 1827 2719 3556 4990
5387 6702 8644
6th Prize Rs.50/-
0063 0914 1857 4286 5690 7240 8816
0114 0926 1896 4428 5707 7311 8823
0148 0943 1910 4587 5806 7454 8831
0254 1004 2294 4635 6008 7757 9142
0269 1078 2373 4702 6210 7805 9314
0272 1087 2694 4770 6222 7948 9343
0318 1291 2814 4936 6242 7959 9348
0415 1343 3052 5012 6605 7995 9491
0484 1405 3090 5116 6669 8064 9579
0507 1441 3138 5301 6868 8067 9732
0577 1451 3666 5435 6943 8103
0664 1480 3856 5457 6981 8132
0678 1666 3937 5549 7011 8305
0716 1763 3993 5572 7056 8596
0865 1797 4020 5577 7122 8656

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 554541
2nd Prize Rs.7000/- 52749
3rd Prize Rs.3500/-
07655 22252 23533 38460 53111
58586 59915 66123 66263 87392
4th Prize Rs.200/-
1047 1307 1486 1858 2233 2529 3541
3627 9654 9744
5th Prize Rs.100/-
0418 0865 5297 5942 6003 8054 8345
9205 9785 9983
6th Prize Rs.50/-
0129 1537 2549 3943 6142 7361 8600
0212 1737 2794 4093 6183 7501 8652
0256 1823 3023 4193 6544 7661 8792
0291 1831 3068 4431 6627 7664 9079
0373 1930 3287 4489 6632 7771 9081
0414 1966 3409 4662 6656 7780 9240
0490 2087 3451 5073 6749 7987 9249
0721 2130 3480 5159 6816 8006 9301
0729 2132 3547 5192 6984 8055 9911
0756 2134 3655 5434 6998 8114 9986
0823 2180 3714 5441 7036 8145
0992 2222 3760 5552 7073 8216
1067 2335 3769 5644 7175 8250
1082 2445 3815 5836 7286 8410
1337 2446 3941 5911 7290 8557

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 276276
2nd Prize Rs.7000/- 98237
3rd Prize Rs.3500/-
13685 19898 24755 34867 41321
56342 67851 74363 83406 83659
4th Prize Rs.200/-
0855 2507 3408 5647 5884 6528 6891
7091 7306 8422
5th Prize Rs.100/-
0129 0369 1932 3182 4506 5319 6964
7032 8902 9361
6th Prize Rs.50/-
0119 1325 2872 3918 5933 7416 9335
0157 1388 3003 4182 6137 7434 9392
0200 1801 3146 4368 6263 7635 9528
0322 1861 3177 4414 6422 7690 9531
0498 1883 3280 4458 6440 7715 9541
0543 1918 3284 4517 6561 7970 9622
0615 1975 3314 4749 6580 8214 9824
0635 2062 3321 4902 6693 8229 9859
0723 2162 3341 5490 6894 8392 9921
0731 2179 3420 5505 7126 8396 9980
0856 2199 3460 5603 7164 8463
1126 2257 3525 5614 7185 8915
1159 2312 3679 5687 7290 8939
1167 2536 3708 5822 7365 9012
1184 2707 3779 5850 7368 9107

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 697892
2nd Prize Rs.7000/- 18997
3rd Prize Rs.3500/-
14342 15667 25781 38928 47567
53608 62389 75963 87230 99456
4th Prize Rs.200/-
0231 0770 3521 3991 4036 4670 4773
6214 7362 8330
5th Prize Rs.100/-
0283 2991 3120 4420 4724 4784 6206
7080 8238 8411
6th Prize Rs.50/-
0131 2352 3605 5137 6187 7128 9004
0150 2358 3904 5161 6241 7184 9018
0151 2449 3924 5185 6395 7442 9093
0193 2583 3945 5340 6500 7477 9183
0247 2681 4008 5482 6563 7687 9243
0504 2706 4034 5619 6601 7760 9255
0544 2757 4086 5663 6619 7800 9319
0694 2838 4304 5665 6654 7890 9553
0964 3016 4495 5701 6663 7971 9576
1327 3121 4571 5843 6778 8078 9663
1338 3306 4638 5877 6828 8181
1421 3331 4713 5889 6911 8264
2023 3468 4727 5916 6953 8359
2227 3479 4798 5956 6963 8432
2241 3571 4851 6081 6993 8616

# ఓ రాజమహాల్

>> ధనంతో భవంతి నిర్మించుకునన సిఎంకు పేదలు, పెత్తందారులు అంటూ మాట్లాడే అర్హత లేదన్నారు. టూరిజం ప్రాజెక్టు పేరిట కోర్టులు, బ్యాంకులను తప్పుదారి పట్టించిన ఈ ప్రభుత్వంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. రుషికొండపై సిఎం క్యాంపు కార్యాలయం కోసం చేస్తున్న ఖర్చు. విలాసవంతమైన ఏర్పాట్లపై సోమవారం నాదెండ్ల మనోహర్ వీడియో సందేశంలో మాట్లాడారు. విశాఖలో రుషికొండపై రూ.108.30 కోట్ల అంచనాలతో టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పిన పర్యాటకశాఖ... కోర్టులు, బ్యాంకులను తప్పుదోవ పట్టించి గుట్టుచప్పుడు కాకుండా రూ.451.67 కోట్లు వెచ్చించి సిఎం కోసం కార్యాలయం, నివాస భవనాలను నిర్మించిందన్నారు. ప్రపంచంలో ఏదేశ అధినేత కూడ నివాస భవనాల కోసం ఇంతలా ప్రజాధనాన్ని వెచ్చించలేదన్నారు. ప్రభుత్వ ఖజానాకు ధర్మకర్తలా వ్యవహరించాల్సి న సిఎం తన విలాసాల కోసం ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయటం ఏంటని ప్రశ్నించారు.. ఓ మంత్రిగా రెండు రోజులనాడు కూడ అక్కడ కట్టేది టూరిజం రిసార్ట్స్ అని అంటున్నారని, ఆయనే చెబుతున్నారని అన్నారు.. గండికోట దగ్గర ఒబెరాయ్ గ్రూప్ సెవెన్‌స్టార్ హోటల్ నిర్మిస్తుందని చెప్పారన్నారు. ప్రపంచంలోఉన్నవే మూడోనాలుగో 7స్టార్ హోటల్స్ గండికోటలో వస్తుందని చెప్పారన్నారు. ఆ హోటల్ డిపిఆర్ చూస్తే రూ.350 కోట్ల ఖర్చు అని ఉందన్నారు. రుషికొండ ప్యాలెస్‌కుమాత్రం రూ.451.67 కోట్లు అంటే ఏంటని ప్రశ్నించారు.

# రాజీలేదు

>> ఫ్యాక్టరీ నిర్మాణానికి మార్గం సులభతరం అవుతుందన్నారు. విశాఖ నుంచి రాయలసీమ ప్రాంతానికి అత్యంత వేగంగా నడిచే రైళ్ళకోసం హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు కావాల్సి న అవసరం ఉందన్నారు.విశాఖ వయా కర్నూలు మీదుగా కడపకు అత్యంత వేగం నడిచే రైళ్ళ కోసం ఒత్తిడి తీసుకు రావాలన్నారు.దీని వల్ల మూడు ప్రాంతాల మధ్య రాకపోకలు అత్యంత సులభతరం అవుతాయి.విశాఖ రైల్వేజోన్ అంశంపై కుడా దృష్టి పెట్టాలన్నారు.

విజయవాడ, విశాఖ, తిరుపతి ఎయిర్‌పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మారుస్తాన న్నారు. విశాఖలో నేవీ కార్యకలాపాల వల్ల పౌర విమానాలకు తీవ్ర ఇబ్బంది వస్తోంది. దీంతో ఎయిర్‌పోర్టును వేరే చోటుకు బదిలీ చేయాల్సి న అవసరం ఏర్పడిందన్నారు.

# సమాజంలోని అంతరాలకు చెక్

>>తిక మండలి చైర్‌పర్సన్ వంగపండు ఉష ఆధ్వర్యంలో ప్రదర్శించిననృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**సమాజంలోని అంతరాలను తొలగించడానికి సామాజిక సాధికారిత చేయడం దుర్మార్గమా...**

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల పాలనతో విసిగిపోయి నిరాశ, నిస్పృహలతో నిట్టూరుస్తున్న వర్గాలకు జగన్ తన జనరంజక పాలనతో వెలుగులు నింపారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి దుర్మార్గుడని చంద్రబాబు చెప్తున్నాడని, సమాజంలోని అంతరాలను తొలగించడానికి సామాజిక సాధికారత చేయడం దుర్మార్గమా, పేదలకు అసైన్డ్ భూమిపై అధికారులకు కట్టబెడుతూ చట్టబద్దం చేయడ దుర్మార్గమా అని చంద్రబాబును ధర్మాన ప్రసాదరావు నిలదీశారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని డ్వాక్రా, రైతు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన విషయాన్ని ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు. తన వర్గానికి చెందిన కొంతమంది ధనవంతులకు సంపద దోచిపెట్టడానికి చంద్రబాబు అధికారం వినియోగిస్తాడని మండిపడ్డారు. విశాఖను రాజధాని ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు వస్తే ఈ ప్రాంతం వృద్ధి చెంది మన భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని, చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే మేలు జరుగుతుందన్నారు. ప్రతీ కార్యక్రమం జగన్ పాలనతో పారదర్శకంగా జరుగుతోందని, అవినీతి లేని సమాజాన్ని స్థాపిస్తున్నారని వివరించారు. ధనిక, పేద మధ్య ఉన్న అంతరాను తొలగించేది విద్య మాత్రమేనని సిఎం జగన్ గుర్తించారని, అందుకే నాడు-నేడు ద్వారా నాణ్యమైన విద్య అందించాలని సంకల్పించారన్నారు. చంద్రబాబు పదేపదే అభివృద్ధి చేశారని చెబుతుంటా దని, ఆయన చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్కటంటే ఒక్కటి చెప్పాలని ధర్మాన ప్రసాదరావు సవాల్ చేశారు.

**ఈ రోజు మహిళలకు కొనుగోలు శక్తి పెరిగింది..**

మనం సంక్షేమం చేస్తూనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో ఉన్నామని అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి అన్నారు. తాను మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 18 స్థానంలో ఉంటే జగన్ ప్రభుత్వంలో 7వ స్థానంలోకి వచ్చిందని మహిళల కొనుగోలు శక్తి పెరగడానికి సుమారు లక్ష నుంచి మూడు లక్ష రూపాయలు డిబిటి ద్వారా కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అందించడమే కారణం. జగన్ పాలనలో లబ్ధి పొందిన ప్రతీ కుటుంబం తిరిగి తమను దీవించాలని కోరారు.

**ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలి..**

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ టిడిపి గతంలో అనేక హామీలు ఇచ్చి మోసం చేయగా, జగన్ మాత్రం సిఎం అయిన వెంటనే రైతులకు, మహిళలకు, వృద్ధులకు, యువతకు చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ప్రజా ప్రతినిధులను ఉప ముఖ్య మంత్రులను ఉప ముఖ్యమంత్రులను చేసిన జగన్‌కు ఆయా వర్గాలన్నీ రుణ పడి ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ హయాంలో యలమంచిలిలో స్థాపించిన బ్రాండిక్స్ అపరల్ పార్కు, ఫార్మాసిటీ వంటి పారిశ్రామిక సంస్థల కారణంగా, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లా నిరుద్యోగులకు చేయూతనిచ్చి ఉపాధి లభిస్తోందన్నారు.

**యలమంచిలిలో ఎకరా కోటి రూపాయల విలువ ఘనత దివంగత నేత వైఎస్, సిఎం జగన్‌లదే : ఎమ్మెల్యే కన్నబాబు రాజు...**

యలమంచిలి ఎమ్మెల్యే కన్న బాబు రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన హయాంలో బిసిలను తొక్కి పడేశారని, ఏ రోజునా న్యాయం చేయలేదని గుర్తు చేశారు. జగన్ సిఎం అయిన తర్వాత అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చాని కెబినెట్‌లో 17 మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు, 4 రాజ్యసభ సీట్లు ఇచ్చారని, వెనుకబడిన వర్గాల పట్ల ఆయనకున్న ప్రేమకు ఇదే నిదర్శనమని వివరించారు. స్వర్గీయ వైఎస్ ఆనాడు చేసిన ఆలోచనలతో యలమంచిలి విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని కన్నబాబు వెల్లడించారు. దీని కారణంగా నియోజకవర్గం విస్తృతంగా అభివృద్ధి చెందని నేపథ్యంలో కోటి రూపాయలకు తక్కువగా ఎక్కడా భూమి దొరకని పరిస్థితి ఉందంటే ఏ స్థాయిలో పురోగతి సాధించామో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల రాష్ట్రాల్లో తనిఖీలు: భారీగా డ్రగ్స్, నగదు, మద్యం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబర్ 20:**దేశంలోని 5 రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ ఎన్నికల కమిషన్ అధికారుల తనిఖీలో భారీగా నగదు, మద్యంపట్టుబడుతోంది. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 5 రాష్ట్రాల్లో రూ.1,760 కోట్ల విలువైన మద్యం, నగదు, డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నట్లు ఇసి ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు జరిగిన సోదాల్లో దొరికిన ఆస్తులకంటే ఇవి 7 రెట్లు ఎక్కువని పోల్‌ప్యానెల్ పేర్కొంది. ఇప్పటికే మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఎన్నికలు జరగగా, రాజస్థాన్, తెలంగాణలో నవంబర్ 25, నవంబర్30న పోలింగ్ జరగనుంది.

## వారం - వర్జ్యం

తేది : 21-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
నవమి రా.1.10, శతభిష రా.8.01
వ.రా.2.04-3.33, దు.ఉ.8.30-9.15,
2) రా.10.37-11.27
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** లలితకళలపట్ల ఆసక్తిని కనబరుస్తారు. సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**వృషభం :** ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు. బహుమతులను ఇచ్చిపుచ్చుకుంటారు.

**మిథునం :** వ్యక్తిగత ప్రతిష్టను పెంపొందించుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు.

**కర్కాటకం :** మీకు మేలు కలిగించే సంఘటనలు చోటు చేసుకుంటాయి. పనులలో వేగం కనబడుతుంది.

**సింహం :** ఆర్థిక వనరులను పెంపొందించుకోవడానికి గాను అనుకూలమైన మార్గాలు లభిస్తాయి.

**కన్య :** జీవిత భాగస్వామి సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. ధన లాభ సూచన.

**తుల :** ప్రకృతి వైద్యం పట్ల మక్కువను చూపుతారు. క్షణం తీరిక లేకుండా కాలాన్ని గడుపుతారు.

**వృశ్చికం :** సన్నిహిత వర్గం యొక్క అభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**ధనుస్సు :** మిత భాషిత్వాన్ని, సహనాన్ని, ఓర్పును కలిగి ఉంటారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు.

**మకరం :** సహోద్యోగులు అసూయపడే విధంగా మీ పని తీరు ఉంటుంది. వత్తిడికి లోనవుతారు.

**కుంభం :** అకౌంట్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటారు. ఓర్పును కలిగి ఉండండి.

**మీనం :** రావలసిన ధనం సకాలంలో చేతికందివస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో.హైదరాబాద్

సాహిల్
గత వారం పుస్తకాలపై ఓ లుక్కు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 291, పేజీలు : 12 వెల : 6.50

నేడు తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం 6లో

రేపు పుట్టపర్తి రానున్న రాష్ట్రపతి, గవర్నర్



# చంద్రబాబుకు బెయిలు

## స్కిల్ స్కాంలో మంజూరు చేసిన హైకోర్టు

## 28 దాకా మధ్యంతర బెయిలు షరతులు అమలు

## 29 నుంచి సభలు, సమావేశాలకు అనుమతి

## 30న ఎసిబి కోర్టుకు హాజరు

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న విపక్షనేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఆయన ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని స్పష్టం చేసింది.29వ తేది నుంచి రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే ఈ నెల 30న ఎసిబి కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు ఆదేశించారు.చికిత్సకు సంబంధించిన నివేదికను ఎసిబికోర్టులో అందించాలని ఆదేశాలుజారీ చేసారు. సాక్ష్యాలను ప్రభావితం చేస్తారన్న ప్రాసిక్యూషన్ వాదనకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు.నిధులు విడుదల చేసినంత మాత్రాననేరంలో పాత్ర ఉందని చెప్పలేమన్నారు. చంద్రబాబు,తెలుగుదేశం ఖాతాకు నిధులు మళ్లింపుపై ఆధారాలపై స్పష్టమైన సమాచారం అవసరమై ఉంది. ప్రతి ఉపగుత్తేదారుల తప్పులకు సిఎంను బాధ్యుడా అన్న అంశంపైన అధ్యయనం జరగాలన్నారు, అంతవరకు ఆయన బాధ్యుడు అవుతాడని స్పష్టం చేయలేమన్నారు. ఉల్లంఘనలపై అధికారులకు సిఎం జగన్‌కు చెప్పినట్లు ప్రాథమిక ఆధారాలు లేవు.ఈ కేసు విచారణ మొదలయ్యాక 22 నెలలు చంద్రబాబు బయటే ఉన్నారు.

కొద్ది రోజులకు ముందు కొన్ని కీలకాధారాలును సిఐడి ఈ కేసులో సంపాదించినట్లు వెల్లడించింది. వీటి ఆధారంగా ఈ కేసులో చంద్రబాబును కీలక నిందితునిగా పేర్కొంటూ సిఐడి చంద్రబాబును అరెస్ట్‌చేసింది. ఈకేసులో విచారణ కాలంలో చంద్రబాబు కేసును ప్రభావితం చేసారనేందుకు ఒక్క ఆధారంలేదని ఆయనతరపు న్యాయవాదులు హైకోర్టు న్యాయమూర్తి ఎదుట వాదించారు. విచారణ కాలంలో ఆయన కేసును ప్రభావితం చేసారనేందుకు ఒక్క ఆధారం లేదన్నారు. ≫2

# భగ్గుమన్న ఫిషింగ్ హార్బర్



- 50 బోట్లు పూర్తిగా దగ్ధం
- మరో 40 బోట్ల ధ్వంసం
- దాదాపు 40 కోట్ల ఆస్తి నష్టం
- రోడ్డునపడ్డ వేలాది కుటుంబాలు
- ఘటనా స్థలానికి చేరుకుని విచారించిన సిపి రవిశంకర్, డిసిపి ఆనంద రెడ్డి
- ప్రమాదంపై సిఎం జగన్ దిగ్భ్రాంతి.. దర్యాప్తునకు ఆదేశం
- ఓ యూట్యూబర్ చర్యగా అనుమానాలు
- పోలీసుల అదుపులో యూట్యూబర్?
- 80 శాతం నష్టపరిహారం ప్రకటించిన సిఎం జగన్

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** విశాఖ హార్బర్ చరిత్రలో ఎప్పుడూ రగలేని విధంగా ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మత్స్యకారులందరూ గాఢనిద్రలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదం గంగపుత్రులకు కాళరాత్రిగా మారింది. లక్షలు విలువ చేసే మత్స్య సంపదతో కూడిన 40 బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారుగా 35 నుంచి 40 కోట్ల ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదానికి గురైన ఒక్కో బోటులో 5 నుంచి 6 లక్షల విలువైన చేపలుండడం అగ్ని ప్రమాదంలో అవి పూర్తిగా దగ్ధంకావడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి.. ఆకతాయిలు చేసిన పని వలన మత్స్యకారులు జీవనాధారాన్ని కోల్పోయారు.

**అగ్నికి ఆహుతై బూడిదైన 50 బోట్లు...**

విశాఖ హార్బర్‌లో ఆదివారం రాత్రి సుమారు 11గం. సమయంలో ఓ బోటు నుంచి ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.. ఆ తర్వాత ఆ అగ్ని కీలలు హార్బర్లో నిలిచి ఉన్న మరో కొన్నిబోట్లకు వ్యాపించడంతో అవన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 40 కోట్ల మేర ఆస్తీ నష్టం జరిగింది. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న అగ్ని మాపక, పోలీస్ బృందాలు ఘటనా స్థలాన్ని చేరుకున్నాయి. ఎగిసి పడుతున్న అగ్ని కీలలను ఫైర్ ≫2

# హక్కుల సాధనలో రాజీలేదు

## విభజనతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

## కేంద్రం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

## ఢిల్లీలో నేడు జరిగే సమావేశానికి హాజరవులున్న అధికారుల బృందం



**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. విభజిత ఎపికి కేంద్రం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి తీరాల్సిందేనన్నారు.ఈ విషయంలో మన హక్కుల సాధనలో రాజీపడేది లేదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో కొత్తగా కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం కచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.దుగ్గరాజపట్టణం పోర్టు నిర్మాణానికి కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. వీటన్నింటిపై కేంద్రంపపై వత్తిడి పెంచాలన్నారు,.రాష్ట్ర విభజన చట్టంలోని 13వ షేడ్యూల్‌ల్లో పేర్కొన్న అంశాల పురోగతిపై నేడు కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం జరుగుతుంది.ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా పలువురు అధికారులు హాజరవుతున్నారు. వారం దరితో సిఎం జగన్ తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.వారికి పలు విషయాలను వివరిస్తూ విభజనజరిగి పదేళ్లు కావొస్తున్న చట్టంలో పేర్కొన్న అంశాలు అమలు కాకుండా అలానే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదేనన్నారు.

అప్పుల్లో 58శాతం, ఎపికి 42శాతం తెలంగాణాకు కేటాయించారు. కాని రెవిన్యూపరంగా 58శాతం, తెలంగాణాకు కేటాయించారు.రెవెన్యూపరంగా 58 శాతం,42శాతం ఎపికి వచ్చిందన్నారు. పరిస్థితి ఇలాఉంటే రాష్ట్ర ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయన్నాయి. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదు. పోలవరంకు నిధుల సమస్యలున్నాయి, తెలంగాణా ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్తు బకాయిలు కుడా రాలేదన్నారు. అధికార వికేంద్రీకరణ సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించామన్నారు. మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థను అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.భవిష్యత్తులో కుడా వీటిని మరింత విస్తరించాల్సిర అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాలకు కేంద్రప్రభుత్వం నుంచి సమగ్ర సహకారం,సహయం అవసరమన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎపి పట్ల కేంద్రం తప్పని సరిగా ప్రత్యేకత చూపించాల్సిన అవసరం ఉందన్నారు.అప్పుడే విభజన నష్టాల నుంచి మన రాష్ట్రం గట్టెక్కగలుగుతుందన్నారు. అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా మూడు రాజధానులను ప్రకటించామన్నారు.ఈ ప్రాంతాల మధ్య సమతుల్యమైన,సమగ్రమైన అభివృద్ధి మన బాధ్యత అన్నారు.మూడు ప్రాంతాలను అనుసంధానిస్తూ రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.భవిష్యత్తులో కుడా వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమగ్రమైన సహకారం,సహాయం అవసరమన్నారు. దీని కోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం హామీనిచ్చిందన్నారు. స్టీల్ ప్లాంటుకు సమీప ప్రాంతంలో ఎన్ఎండీసీ నుంచి గనులు కేటాయింపు చేయాలన్నారు. దీంతో ప్రతిపాదిత ≫2

# దగ్ధమైన బోటులన్నిటికి 80% తక్షణ పరిహారం

## - సిఎం జగన్ ప్రకటన

**విజయవాడ,నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం కారణంగా బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు కనీవినీ ఎరుగని రీతిలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సహాయం ప్రకటించారు.దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా అందించాలని ఆదేశించారు.విశాఖ పిషింగ్ హార్బర్ ఘటనపై ఈ ఉదయం జరిగిన సమావేశంలో సీఎంవో అధికారులు సిఎంకు వివరాలు అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు మంత్రి సిదిరి అప్పలరాజు సహా జిల్లా కలెక్టర్ ఘటనా స్థలానికకి వెళ్లారన్నారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ప్రమాదంలో బోట్లు దగ్ధంకావడం మత్స్యకారుల జీవితాలకే పెద్దదెబ్బ అన్నారు.

సాయం విషయంలో అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహ రించాలన్నారు. మానవత్వం అనే పదానికి అర్థం చెబుతూ మత్స్యకారుల జీవితాలను తిరిగి నిల బెట్టేలా ఈ సాయం ఉండాలన్నారు..అందుకే ఈ విషయంలో ఉదారంగా ఉండాలని ఆదేశించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారం ఇవ్వాలని,వారు తిరిగి జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలన్నారు.



# సిఎం క్యాంప్ ఆఫీసు ఓ రాజమహాల్

## రూ. 451 కోట్లతో రుషికొండలో నిర్మించింది నిజంకాదా?

## జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు యుద్ధం జరుగుతోందని సభలు, సమావేశాల్లో పదేపదే మాట్లాడుతన్న సిఎం.. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణం కోసం పేదలకు సెంటు భూమి ఇచ్చి, తనేమో రుషికొండపై 9ఎకరాల్లో రూ.451 కోట్లలో రాజమహాల్ నిర్మించుకుంటున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏడు నక్షత్రాల హోటల్‌కంటే ఖరీదైన, విలాసవంతమైన భవంతిని ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు.

ఒబెరాయ్‌గ్రూపు గండికోటలోఏడునక్షత్రాల హోటల్ నిర్మించటానికి రూ.350కోట్లు ఖర్చు అంటూ డిపిఆర్‌ఇస్తే. సిఎం క్యాంపుకార్యాలయానికి మాత్రం రూ.451.67 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజా ≫2



# సామాజిక ప్రయోజనాలకే కులగణన

## - మంత్రి వేణుగోపాల కృష్ణ

**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక ప్రయోజనాల కోసమే రా ష్ట్రంలో కుల గణనను చేపట్టామని ఎపి బిసి సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ (వేణు) అన్నారు.కులగణన ద్వారా ఒక చారిత్రక ఘట్టానికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఏపీలో కులగణన-2023పై ప్రాంతీయ సదస్సు విజయవాడలో జరుగు తుంది. ఈ సదస్సులో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ సిఎం జగన్ తీసుకున్న ఈ నిర్ణయం చారి త్రాత్మకమన్నారు. దేశంలో అన్నిరాష్ట్రాలు జగన్ ఆలోచనలను అనుసరిస్తున్నాయన్నారు. గతంలో మంజునాథన్ కమిషన్ విఫలమైందన్నారు. అందుకే సిఎం జగన్ శాశ్వత బిసి కమిషన్‌ను వేసారన్నారు. బీహార్‌లో కులగణనకు రాజకీయకోణం ఉందన్నారు. మన సిఎం జగన్ మాత్రం ఈ ≫2

# అన్ని జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌లు

## విమాన ప్రయాణం సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చే దిశలో కార్యచరణ ముమ్మరం కావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.వ్యాపార వాణిజ్య, రవాణా రంగాల పరంగా ప్రజలకు ప్రయోజనం లభించాలంటే డోమేస్టిక్ విమాన ప్రయాణాలు అందుబాటులోకి రావాలన్నారు.ఈ దిశలో కీలక కార్యచరణ అవసరమన్నారు. విమాన ప్రయాణం సామాన్య,మధ్యతరగతి వర్గాలకు అందుబాటులోకి తీసుకుని రావాలని తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రవాణా సులభ తరం కావడం వలన విద్య,వాణిజ్య,వర్తక సంబంధాలు అందుబాటులోకి వస్తాయన్నారు.ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు ఉండాలన్నది మంచి కాన్సెప్ట్ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.అధికారులకు విమానయానానికి సంబంధించి అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీచేస్తూ. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎయిర్ పోర్టుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో ఏకరీతిగా విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు సూచించారు. బోయింగ్ విమానాలు సైతం ల్యాండింగ్‌అయ్యేలా రన్‌వే అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు.

నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపాయాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ తెలిపారు.పోర్టులపైన సిఎం జగన్ సమీక్ష రాష్ట్రంలో చేపడుతున్న 9 ఫిషింగ్ హార్బర్లు, 3 పోర్టులను అత్యతం ప్రాధాన్యతగా తీసుకొని నిర్మాణం చేపట్టి, పనులు వేగవంతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సివుందన్నారు.



సోమవారం యలమంచిలిలో జరిగిన సామాజిక సాదికార బస్సుయాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

# సమాజంలోని అంతరాలకు చెక్

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మొదటి మెట్టుపైకి తెచ్చిన సిఎం జగన్: మంత్రి ధర్మాన

## ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలను డిప్యూటీ సిఎంలను చేసిన జగన్: ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**యలమంచిలి, నవంబరు 20, ప్రభాతవార్త:** సామాజిక అంతరాలను తొలగించడమే జగన్ చేసిన తప్పా, చంద్రబాబు చేసిన అభివృద్ధి ఎంత వరకు జీవన ప్రమాణాలు పెంచాయో చెప్పాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అశేష జనసందోహం హర్షధ్వానాల మధ్య ఉత్తరాంధ్రలో సామాజిక సాధికార బస్సుయాత్ర జోరుగా సాగుతోంది. అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ప్రజలు సుస్వాగత నినాదాలతో ఘనంగా సాగింది. బస్సు యాత్రలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో పాటు ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, కన్నబాబు రాజు తదితరులు కలిసి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం అచ్యుతాపురం పోలీస్‌గ్రౌండ్స్‌లో భారీబహిరంగసభ జరిగింది. సభ ప్రారంభానికి రాష్ట్ర సాంస్కృ ≫2


బహిరంగసభకు హాజరైన అశేష జనసందోహం

వార్త

ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషికన్నా అద్భుతమైనది ఏమీ లేదు.

- సోఫోక్లిస్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారోకానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా ఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలోనైతే పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర నిఘా విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబయి, బెంగళూరు తదితర నగరాల్లో విమానాశ్రయాల్లోనూ ఇతర ప్రాంతాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ రూ.500 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ మధ్యఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవికాదు. అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నాయి. ఇక విమానాల్లో రహస్యంగా తీసుకువస్తున్న మత్తుపదార్థాలు తక్కువేమీ కాదు. ఇద్దరు మహిళలు సూట్‌కేసుల్లో రహస్యంగా వైర్‌బండీళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డారు. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అస్సాంలో వెలుగుచూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలు అంగీకరిస్తున్నారు. ముంబయి మహానగరంలో కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడం లేదు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో భారీగానే సాగుచేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ పోలీసు అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతులు, రైతు కూలీలు,ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అంతేకాదు అత్యంత విలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు అఫ్ఘనిస్తాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. మరోపక్క మయన్మార్‌లో రెండేళ్ల క్రితం జరిగిన సైనిక తిరుగుబాటు నుంచి మణిపూర్, మిజోరాంలలోకి భారీగా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్యభారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశభద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది.ఈ యేడాది జనవరి, అక్టోబరు మధ్యకాలంలో మయన్మార్ వలసదారుల నుంచి పద్దెనిమిది ఆయుధాలు, డెబ్బైనాలుగు కోట్ల రూపాయల విలువైన అక్రమ రవాణా వస్తువులు దాదాపు రెండువందల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. మొత్తం మీద ఈ సరఫరా ముఠాలు కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు, తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా మత్తు పదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆమాట కొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మరొకపక్క ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు.జైళ్లకు పంపుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు వేలాది టన్నులకుపైగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం విస్తరించడం అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది.అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.ముఖ్యంగా మాదకద్రవ్యాల సరఫరాలో పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్ర ధారులను కూడా బయటకు తీయాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వ వ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్ని దేశాలు పరిగణిస్తున్నాయి. కాంబోడియా, వియత్నాం, సింగ్‌పూర్, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరాలకు ఏకంగా మరణశిక్ష విధిస్తున్నాయి. పాలకులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టిసారించాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకుంటే తప్ప ఇది ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

మానవుని నడక నవగ్రహాల మీద కాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

## ప్రజావాక్కు



### ఇంతకీ మీరేవిట్లు?

**ఒకప్పుడు** పల్లెల్లో, నగరాల్లో ఈ మాట ఎక్కువగా వినబడేది. మీరేకులం? అంటూ ఎంక్వయిరీ చేయడం అన్న మాట. మీరేవిట్లు అని అడగడం. అది ఈ మధ్య వినబడడం తగ్గింది. అంటే తెలుసుకోవాలన్న కుతూహలం తగ్గిందని కాదు. వేరే మార్గాల్లో తెలుసుకుంటున్నారు. డైరెక్ట్‌గా కనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ పని ఇప్పుడు ప్రభుత్వం చేయబోతుంది అధికారికంగా. మీఇంటికి ప్రభుత్వ అధికారులు లేదా వలంటీర్లు వచ్చి అధునాతన యాప్‌లు, ట్యాబ్‌లు పట్టుకొని మిమ్మల్ని మీరేవిట్లు? అని అడిగి నోట్ చేసుకుంటారు. గమ్మత్తుగా ఉంది కదా! అయినా మంచికే లేండి. కులగణన అని కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించి దేశంలో తొంభై ఏళ్లు దాటింది. చివరి సారిగా 1931లో అలా లెక్కించారు. అప్పుడున్న 30కోట్ల జనాభాకు 100కోట్లు అదనంగా చేరింది. ఒక్క షెడ్యూల్ కులాలు, తెగలు తప్పించి మిగతా అన్ని కులాల్ని జనరల్ కేటగిరిలో లెక్కవేస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌సహా కొన్నిరాష్ట్రాలు కులగణనకు పూనుకుంటున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఎవరి మాటలు నమ్మవొద్దు

**మేం** అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తాం అన్నారుఒకరు.మేంవస్తే బిసిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెడతామని ఇప్పుడు మరొకరు అంటున్నారు.అప్పుడెప్పుడో అన్న మాట ఇప్పటివరకు అమలుకాలేదు.ఇప్పుడు అంటున్న మాటా అమలు కాబోదు. రాజకీయ నాయకుల మాటలు, వారి మేనిఫెస్టోలు ఎప్పటికి అమలుకావు.అలానే ప్రతి యేడాది దీపావళి రోజున రాత్రి పది గంటల తరువాత టపాసులు కూల్చకూడదని, బాంబులు పేల్చకూడదని పోలీసులు విధించే ఆంక్షలు కూడా ఎప్పుడూ నిజంకావు. అర్థరాత్రి సమయంలోనూ చెవులు చిల్లులు పడేలా చప్పుళ్ల వినిపిస్తూనే ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### ఆశ నిరాశే

**ఎన్నికలు** వస్తూంటాయి,పోతుంటాయి. ఆగ్రామం,ఆ వీధిలో అందరూ ఒకరికోసం మరొకరు కలిసి ఉండాలి అనే సోయిపోయింది.జల,శబ్ధ,వాతావరణ కాలుషా ్యన్ని మించిన ప్రమాదస్థాయికి రాజకీయ కాలుష్యం చేరింది. ప్రజాధన వ్యయం పెరిగింది.ఎవరు ఏపార్టీలోగెలిచారో తెలియదు.ప్రతిప్రభుత్వంలో ఉంటారువారే.ఎన్నికైన పార్టీ నుంచి మారితే సభ్యత్వం రద్దయి ఆ ఖాళీ అలాగే ఉంచి తదుపరి ఎన్నికల వరకు రాష్ట్రపతి పాలనలోకి వచ్చేయాలి.

- వి.ఆర్.ఆర్.ఎ. రాజు, హైదరాబాద్

### అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలోని పాతబోయిన్ పల్లి ప్రధాన కూరగాయల మార్కెట్, డైమండ్‌పాయింట్, తార్నాక ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డులో సీతాఫల్ మండి టీ జంక్షన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి యేదాది గడుస్తున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడం వలన ట్రాఫిక్‌కు విపరీతమైన అంతరాయంకలుగుతుంది.తద్వారా పద్మవ్యూహంలో వాహనాలు చిక్కుకొని వాయుకాలుష్యంతోపాటు సమయం ఇంధనం వృధా అవ్వడం, తరచుగా ప్రమాదాలకు దారితీస్తూ ఉన్నది. ట్రాఫిక్ సిబ్బంది వాహనాలరాకపోకలను నియంత్రణ చేస్తున్న రాకపోకలకు విపరీతమైన జాప్యం జరుగుతున్నది. లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి అలంకారంగా ఉంచడం విచారించదగ్గ విషయం. డైమండ్ పాయింట్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ ఐదు రహదారులకు సరిగా ఉపయోగపడడం లేదని తెలుస్తున్నది. కావున సత్వరమే ఇక్కడ ఉన్న సిగ్నల్స్‌ను సరిచేసి నగరంలో అలంకారప్రాయంగా ఉన్న ఇతర ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

### బి.సి. ముఖ్యమంత్రి!

**ప్రతిపక్షంలో** ఉండగా బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఏం చేసారు? ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వడం కుదరదని ఖరాఖండిగా చెప్పేశారు. ఆందోళనలు, అలజడులు, గొడవలు ఎందరు ఎన్ని చేసినాససేమిరాఅన్నారు.అలాగే తెలంగాణలోఎన్నికల ముందు బిసిజపంచేస్తున్నారు.బిసిలపై ఎంతోప్రేమను కనబరుస్తున్నారు. బిజెపి పాలిత అతిపెద్ద రాష్ట్రంలో బిసి వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిగా నియమించలేని వారు తెలంగాణలో పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న బిసిని పదవిలోంచి తీసి పడేసిన వారుఇప్పుడు పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామంటున్నారు. వీరి మాటలు నమ్మేటట్టుగా ఉన్నాయా?

-ఎమ్.ఎస్. శర్మ, హైదరాబాద్

### కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈపాలల్లో ప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులువిక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాల కొరకు ప్రజలజీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సామాజిక మాధ్యమాలదే కీలక పాత్ర!

**వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్తవహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి.**



డా.పోలం సైదులు

ప్రస్తుత సమాజంలో చరవాణి (మొబైల్ ఫోన్) జీవితంలోఒకభాగం అయిపోయింది. అది లేకపోతే జీవితమే లేనట్లుగా తయారై, అందులో యువత సామాజిక మాధ్యమాలను వినియోగించడానికే అత్యధిక సమయాన్ని కేటాయిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ఒకప్పుడు సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలంటే ఎంతో శ్రమనోడ్చి ఎదురుచూడాల్సివచ్చేది. కానీ సామాజిక మాధ్యమాల వినియోగం వాడుకలోకి వచ్చాక నైపుణ్యం ఉంటే రాత్రికి రాత్రే సెలబ్రిటీగా అవతారం ఎత్తుతుండడం చూస్తూనే ఉన్నాం. దీనికిగల ప్రధాన కారణం వీక్షకుల సంఖ్య ఎక్కువగా ఉండటం. అంటే ఏదైనా సమాచారాన్ని వ్యాప్తిచేయాలంటే సామాజిక మాధ్యమాలు ఎలా ఉపయోగపడుతున్నాయో అవగతం అవుతుంది. ఎవరైనా, ఎప్పుడైనా, ఏవైనా సంఘటనల నేపథ్యంలో తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఒక వేదికగా తయారైపోయింది.అంతెందుకు ఒకప్పుడు సమాజంలో ఏంజరుగుతుందో, జరగబోతుందో అనే విషయాన్ని వివిధ న్యూస్ పేపర్స్, న్యూస్ ఛానల్స్ చూస్తేనే తెలిసేది. కానీ ప్రస్తుతం అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు జరిగే విషయాలను తెలుసుకోవడానికి దోహదపడుతుంది. అంటే కారణం సోషల్ మీడియా అని చెప్పకతప్పదు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో సోషల్ నెట్‌వర్క్స్ ఎలాంటి పాత్ర పోషిస్తున్నాయో వేరే చెప్పక్కర్లేదు. ప్రత్యేకంగా ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను వివిధ రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు తమ మనుగడకై ఉపయోగించుకుంటూ సామాన్య మానవునికి అందుబాటులోకి వెళ్లతున్నాయి.2014 పార్లమెంట్ ఎన్నికలలో మొదటిసారిగా నరేంద్ర మోడీ ట్విటర్‌తో ప్రారంభించి ఫేస్‌బుక్, తమ పార్టీ సభ్యత్వాలకై ప్రత్యేక యాప్‌లను ఉపయోగించుకుంటూ అప్పటికే 8 సంవత్సరాలకుపైగా ప్రభుత్వాన్ని నడుపుతున్న యూపిఏ పార్టీ అధికారంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారని, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, మరొకపక్క ఎన్డీయే అధికార పగ్గాలను చేపట్టడానికి సహకరిస్తే నల్లధనాన్ని వెలికితీస్తానని, అవినీతిరహిత పాలన అందిస్తానని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని, తమ మేనిఫెస్టోను రూపొందించి సామాజిక మాధ్యమాల ప్రచారం కొనసాగించి అధికారం చేపట్టింది. నాటి నుండి నేటివరకు ఆ ప్రభుత్వం ఎలాంటి కార్యకలాపాలను మొదలు పెట్టినా సామాజిక మాధ్యమాల ద్వారా క్షేత్రస్థాయిలోకి సమాచారాన్ని చేర్చగలుగుతున్నారు. దానిని గ్రహించిన మిగతా పార్టీలు సైతం ప్రస్తుత కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సామాజిక మాధ్యమాల వినియోగంలో పరిగెడుతున్నాయని చెప్పవచ్చు. నేడు ఒక్కొక్క ఇంట్లో రెండుకుపైగా స్మార్ట్ ఫోన్ల వాడకం కొనసాగుతున్నది. ధనిక,పేద, అక్షరాస్యుడు, నిరక్షరాస్యుడనే బేధాలు లేకుండా వ్యవసాయ కూలీలు,జంతువుల కాపలాదారులు సైతం స్మార్ట్‌ఫోన్లు కలిగిఉండి వివిధ సామాజికమాధ్యమాల్లో అకౌంట్స్‌తెరిచి ఉపయోగిస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.అలాగే నేడు ఉన్నతమైన విద్యనభ్యసించి వివిధ రకాల ఉద్యోగాలు చేస్తున్నవారు ఎక్కువగా పట్టణాలు, నగరాలలో నివసించేవారు యాంత్రికపరమైన జీవనాన్ని గడుపుతున్నారు. ప్రభు



త్వాల పనితీరును, రాజకీయపక్షాల వాగ్దానాలను సైతం గమనించలేని పరిస్థితిలో ఉన్నారు. వీరందరూ తీరిక సమయాల్లోసామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోవడం మూలంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. కావున వీరందరి కోసం అతి సులభంగా వారి వారి సమాచారాన్ని చేరవేయడానికి యూట్యూబ్ ఫేస్‌బుక్,ట్విట్టర్ లాంటి ఎన్నో రకాల యాప్‌లను ఉపయోగించుకొని తమ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. తెలంగాణ రాష్ట్రంలో సైతం గతంలో ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పలు సమస్యలకు స్పందిస్తూ వెంటనే పరిష్కారానికై చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ప్రతి నియోజకవర్గం నుండి ప్రతి ఎమ్మెల్యే ప్రతిపక్షనాయకులు సైతం సామాజిక మాధ్యమాలలో ఖాతాలు తెరిచి ఒక ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేసి అనుక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తమ ప్రచార కార్యకలాపాలను గావిస్తున్నారు. గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నా, తమ కార్యకలాపాలను కార్యకర్తలకు తెలియచేయాలనుకున్నా ప్రజల మన్ననలు పొందటానికి ఏ పని చేసినా కేవలం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాపైననే ఆధారపడేవారు. కానీ నేడు ఆ పరిస్థితులు మారి ఏ విషయాన్ని అయినా క్షణాల్లో ప్రజలకు అందచేస్తున్నారంటే కారణం సామాజిక మాధ్యమాలే అని చెప్పకతప్పదు. ప్రతి విషయం, ప్రతి కార్యక్రమాన్ని అప్లోడ్ చేయడానికి, స్పందించడానికంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్స్టాగ్రామ్‌లను ఎక్కువగా వాడుతూ ప్రతి సంఘటనను ప్రతి విషయాన్ని కార్యకర్తలకు చేరువ చేస్తున్నారు. ఎంతగానంటే న్యూస్ ఛానల్స్, పేపర్లు సైతం వాటినిబట్టి వార్తలు రాసుకునే స్థాయికి ఎదిగాయన్నా ఆశ్చర్యం అక్కరలేదు. ఈ మధ్య ప్రజలు సైతం పలురకాల విషయాలను సంఘటనలను సమాచారాలను డ్రాఫ్ట్ ద్వారానో, ఫొటోల ద్వారానో వీడియో రూపంలో గానీ అప్లోడ్‌చేసి ప్రజల్లో రోజురోజుకు ఆదరణను పెంచుకుంటున్నారు. అందుకే ఈ దఫా జరిగే శాసనసభ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరికి టికెట్స్ ఇచ్చారు, వివిధ పార్టీ మేనిఫెస్టో ఏంటి? ఎవరు గెలిస్తే ఏం చేయబోతున్నారు? ఇతరులపై వారు చేసే కామెంట్స్‌ఏంటి? వివిధ రకాల సర్వేలు ఏంచెబుతున్నాయి? అనే పలు విషయాలను సులభంగా తెలుసుకోవడానికి ఈ మాధ్యమాలు ఉపకరిస్తున్నాయనడంలో నిజం లేకపోలేదు. ఏదిఏమైనప్పటికీ ప్రస్తుత రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ మీడియా ద్వారానైనాసరే వాస్తవ పరిస్థితులను సమీక్షించి చైతన్యమవ్వడే కాకుండా సమాజాన్ని సైతం జాగృతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉన్నది. ఏయే నియోజకవర్గాల్లో ఎవరెవరు పోటీ చేస్తున్నారు? అందులో సమర్థుడైన వ్యక్తి ఎవరు? ఎవరు నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయగలరు? ఎవరు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పని చేయగలరు? వాస్తవిక సమాచారాన్ని, వివరాలను వివరిస్తూ ప్రజలకు తెలియచేస్తూ ఓటుహక్కు వినియోగం గురించి మరింత చైతన్యాన్ని కలిగించే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వివిధ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించి అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకొని ఉచిత హామీలను సైతం వెల్లడించి ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు. కావున ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సరైన నిర్ణయాన్ని తీసుకుని సమర్థుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి, అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు. అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది. కావున జాగ్రత్త వహిస్తూ మంచి సమాచారాన్ని చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలి. ●

# నిరుద్యోగులను పట్టించుకోని పార్టీలెందుకు?

నామాల ఆజాద్

అరవై యేళ్ల ఆంధ్ర పాలకుల చేతిలో బందీ అయిన తెలంగాణ నేడు స్వరాష్ట్ర పాలకుల చేతిలో బంది అయింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంతో సాగిన పోరాటం సొంత రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబ ప్రయోజనాలు కాపాడటానికి మాత్రమే పరిమితం అయింది. విశ్వవిద్యాలయాల కేంద్రంగా,విద్యార్థుల అమరుల త్యాగాల పునాదుల మీద సాగిన తెలంగాణ ఉద్యమం గ్రామస్థాయిలో తెలంగాణ వాదానికి బాటలు వేసింది. నాటి పాలకులు, కుహనా ఉద్యమకారులు ఉద్యమ విచ్ఛినానికి పన్నిన కుట్రలను, కుయుక్తులను ఛేదించింది.పోలీసు నిర్భంధాలు, లాఠీ తూటాలు, అక్రమ అరెస్టులు, కేసులకు బెదరకుండా మొక్కవోనిదీక్షతో ఉద్యమం ముందుకు సాగింది. మిలియన్ మార్చ్, సాగరహారం, రైలురోకో, రాస్తారోకో,సకల జనుల సమ్మె లాంటి అనేకరకాల పోరాటాలు, ఉద్యమ జ్వాలలు రాజేయడానికి చేసిన ప్రాణత్యాగాలు స్వరాష్ట్ర సాధనలో అజరామరం. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల పునాదులపైన గద్దెనెక్కిన కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా అమరవీరుల ఆశయాలపై, విద్యార్థుల ఆకాంక్షలపై నీళ్లు జల్లుతూనే ఉన్నది. ఈ తీరు నేడు తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోపడ్డ చందంగా మారింది. గత ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ విద్యార్థి యువతకు అరచేతిలో వైకుంఠం చూపే హామీలను ఇచ్చారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు అధికార పీఠాన్ని అడ్డంపెట్టుకొని ఇచ్చినహామీల్లో ఏఒక్కటి నెరవేర్చకుండా పూర్తిగా విస్మరించారు.విద్యారంగ మనుగడను విద్యార్థి, యువత భవిష్యత్తు జీవితాల్లో ప్రశ్నార్థకంగా మార్చివేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు ఊసే లేదు. గత ఎన్నికల్లో అచ్చేదిన్ అంటూ అధికారంలోకి రాగానే యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, ఇంటికొక ఉద్యోగం అన్న కెసిఆర్ ప్రభుత్వాలు తెలంగాణ విద్యార్థి, యువతను మోసపూరిత మాటలతో నయవంచనకు గురి చేశారు. విద్యార్థిలోకం అగ్రభాగాన నిలబడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ ప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. గతనాలుగు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థిలోకం అనేక అవస్థలు పడుతున్నారు. కెజి నుండి పీజీవరకు ఉచిత ఇద్య అందిస్తామని కులాల వారిగా వర్గీకరణ చేసి ప్రారంభించిన గురుకులాలు అద్దె భవనాలలో, అరకొర వసతులతో, కాంట్రాక్టు అధ్యాపకులతో, సరిపడ నిధుల కేటాయింపులు లేక కునారిల్లుతున్నాయి. గురుకులాలు, సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం లభించక విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తూ అద్దె భవనాలలో, ఇరుకు గదుల్లో అత్తేసరు వసతులతో చదువుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ నిరాధారణకు గురై నిధులు లేక విద్యాప్రమాణాలు, పరిశోధనలు కుంటుబడి పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయాయి. కష్టపడి చదివి యూనివర్సిటీలో సీటు సంపాదించిన పేద విద్యార్థులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల బూచి చూపి కనీసం హాస్టల్ వసతి కూడా కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ యూనవర్సిటీల్లో నెలకొంది. విద్యను ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు కట్టబెడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీ పేదవర్గాలకు విద్యారంగాన్ని దూరంచేస్తున్నారు. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు కల్పించి, అభివృద్ధి చేయకుండా రేషనలైజేషన్ పేరుతో వందలాది ప్రభుత్వ పాఠశాలలు మూసివేసింది. హైస్కూల్ నుండి యూనివర్సిటీ స్థాయివరకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీచేయకపోవడంతో విద్యారంగం అగమ్యగోచరంగా తయారైంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యార్థుల మెదడులో కుల,మతాలనే విష బీజాలు నాటుతూ భావి భారత పౌరులను మతోన్మాదులుగా మార్చేందుకు విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుతంత్రాలకు పాల్పడుతున్నది. నూతన జాతీయ విద్యావిధానం 2020 అమలుతో దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలకు పూనుకున్నది. ఉన్నత చదువులు చదివినా సరైన కొలువులేక విద్యార్థి,యువత నిరుద్యోగ కుంపటిలో కూరుకుపోతున్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలన్నీ నేడు నిరుద్యోగ ఖర్ఖానాలుగా మారిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి చదువులకు తగిన ఉద్యోగ,ఉపాధి కల్పనలో ప్రభుత్వాలుపూర్తిగా వైఫల్యం చెందుతున్నారు.ఉన్న ఉద్యోగాలు,ఊడగొడుతూ పేదల ఉద్యోగ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారు.నియామకాలకోసం టియస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలన్నీ లీకులై ఉద్యోగాల కోసం విద్యార్థి,యువత పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలు అయిపోయాయి. డిగ్రీ, పీజీ, పిహెచ్‌డిలు చేసిన సరైన నోటిఫికేషన్లు లేక కొలువులు రాకబతకలేక భవిష్యత్తు అంధకారంగా మారుతున్నది. విద్యార్థి యువతకు విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేని పార్టీలకు రాష్ట్రాన్ని పాలించే అర్హతలేదు. విద్యారంగ అభివృద్ధిని, విద్యార్థి, యువత భవిష్యత్తును తెలంగాణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన పార్టీల నిజస్వరూపాన్ని ఈ ఎన్నికల్లో బట్టబయలు చేయాల్సిన అవశ్యకత నెలకొని ఉన్నది. గతంలో వారు చేసిన వాగ్దానాలు అమలు ఏ స్థాయిలో ఉన్నదో ఈ ఎన్నికల్లో అడగండి, కడగండి, ప్రశ్నించండి. ●

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తిస్తేనే పేదరిక నిర్మూలన

దుంగ జయరాం

తరతరాలుగా మానవ జాతిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య పేదరికం. పేదరిక శాపాన్ని రూపుమాపడం అంత సులభంకాదు. పేదరికం నుండి బయట పడడానికి ఒక రోజు చాలదేమోకానీ, పేదరికంలోనికి కూరుకుపోవడానికి ఒక సెకను చాలు. అవి ప్రకృతి ప్రకోపాలు అయినా కావచ్చు. మానవ నిర్మిత చర్యలైనా అవ్వొచ్చు. యుద్ధాలయినా కావచ్చు. లిబియాలో వరదలు, అఫ్ఘనిస్థాన్‌లో భూకంపాలు, ఇజ్రాయిల్ పాలస్తీనామధ్య యుద్ధం రెండు ప్రాంతాలలో పౌరులను పేదలుగా మార్చేశాయి. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనచేతిలో లేదు.కానీ యుద్ధాలు, ఉగ్రవాదం, తీవ్రవాదం లాంటివి ఆపడం మన చేతిలో ఉన్నదే. పేదరికం కొలవడానికి ఒక ప్రమాణం చాలదు. ఇది ఎన్నో అంశాలపై ఆధారపడి ఉంటుంది. సరళంగా చెప్పాలంటే ఒక వ్యక్తి లేదా కుటుంబానికి కనీస జీవన ప్రమాణాలను భరించే ఆర్థిక వనరులు లేని పరిస్థితి పేదరికం అని చెప్పొచ్చు. పేదరికం అనేది కేవలం ఆర్థిక సమస్యకాదు. ఇది ఒక వ్యక్తి ఆదాయం, సమాజంలో గౌరవంగా జీవించేహక్కు రెండింటి కలబోత. వీరు వారి పేదరికానికి తోడుగా ప్రమాదకరమైన ప్రదేశాలలో పనిచేయడం, సరైన గృహ వసతి లేకపోవడం,పోషకాహారాన్ని తినలేకపోవడం, సమన్యాయం పొందలేకపోవడం, రాజకీయశక్తి లేకపోవడం, నాణ్యమైన వైద్యం లభించకపోవడం మొదలైన ఇతర పరిస్థితులను కూడా కలిగి ఉంటారు. అంతర్జాతీయ నివేదికలు ప్రధానంగా ఒక కుటుంబం ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఐక్యరాజ్యసమితి విభాగమైన ఆర్థిక, సామాజిక వ్యవహారాల శాఖ పేదరికం లేని ప్రపంచం కోసం చర్యలను వేగవంతం చేసేలా ఉండాలని, 2030 అజెండాకు అనుగుణంగా స్థిరమైన అభివృద్ధి అనికూడా పరిగణించింది.దాని తీర్మానం 72,233 లో సాధారణ సభ 2018 నుండి 2027 మధ్య కాలాన్ని పేదరిక నిర్మూలన కోసం మూడవ ఐక్యరాజ్యసమితి దశాబ్దంగా ప్రకటించింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2023 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల్లో 1.1 బిలియన్ల (18 శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు (9.5శాతం), అరబ్ దేశాలలో 53మిలియన్లు (4.7శాతం)లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలలో 33 మిలియన్లు (4.7శాతం), యూరప్, మధ్య ఆసియా



దేశాలలో రెండు మిలియన్లు (0.2శాతం) మంది పేద ప్రజలు ఉన్నారు.ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్ప ఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566 మిలియన్ల మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే. 1.84 శాతం మంది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారుఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉందని తెలిపింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-06లో 44.3 శాతం నుండి 2019-2021లో 11.8 శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5శాతం నుండి 1.5 శాతానికి తగ్గాయి.తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు, వెనుకబడిన వారి శాతం ఈ కాలంలో 16.4శాతం నుండి 2.7కి విద్యుత్ (29శాతం నుండి 2.1 శాతానికి),గృహ నిర్మాణం 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు, సామాజిక, ఆర్థిక సమూ హాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతో సహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర, సామాజిక అభివృద్ధి పథకాలు అయిన ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్, ప్రధానమంత్రి జన్-ధన్ యోజన, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన,సంసద్ ఆదర్శ్ గ్రామయోజన, బలహీనవర్గాల ఆర్థిక సాధికారత,ప్రధానమంత్రి గరబీకళ్యాణ్ యోజన, జాతీయ పోషకాహార మిషన్ పోషణ్ మొదలైనవి. ప్రభుత్వాలు చేయవలసిన పని వ్యాపారాలు, పౌర సమాజ సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాలు నెలకొల్పాలి. పేదలందరికీ సమానమైన అభివృద్ధిని సాధించడానికి ఎవరూ మినహాయించబడకుండా లేదా వెనుకబడి ఉండకుండా చూసుకోవడానికి సంక్షేమ పథకాలు ఉండాలి. పరిశ్రమలు స్థాపనకు అనువైన వాతావరణంకల్పించి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నంచేయాలి. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపడానికి వ్యవసాయాన్ని ఒకపరిశ్రమగా గుర్తించాలి. దీనికొరకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు గ్యారంటీరుగా వ్యవహరించాలి. వ్యవస్థలో అవినీతిని కట్టడి చేయాలి. అందరూ గౌరవంగా జీవించే పరిస్థితులను కల్పించడంద్వారా పేదరికాన్ని పూర్తిగానిర్మూలించడమే అంతిమలక్ష్యంగా పెట్టుకోవాలి. ●

# అల్‌షిఫా ఆస్పత్రిలో భారీ సొరంగం

## గుర్తించిన ఇజ్రాయెల్.. ఖండించిన గాజా ఆరోగ్యమంత్రి



**టెల్‌అవీవ్, నవంబరు 20:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం కొనసాగనున్నది. గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్నది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఒకేసారి ఐదువేల రాకెట్లతో దాడులకు దిగిన తర్వాత భీకర యుద్ధం మొదలైంది. గాజాలో అతిపెద్ద ఆస్పత్రి అల్‌షిఫా ఆస్పత్రి కేంద్రంగా హమాస్ జరుపుతున్న కార్యకలాపాలపై ఇజ్రాయెల్ ఖండించింది. పట్టుబడిన సైనికుడిని హమాస్ చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇటీవల డిఫెన్స్ ఫోర్సు అల్‌షిఫా ఆస్పత్రితో పాటు కిండర్‌గార్టెన్‌లలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, విడియోలను ఇజ్రాయెల్ సైన్యం సోషల్ మీడియాలో విడుదల చేసింది. అయితే, అక్టోబరు 7 తర్వాత గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ సైనికులు కిడ్నాప్‌నకు గురయ్యారని, దీనిపై సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఐడిఎఫ్ పేర్కొన్నది. అపహరణకు గురైన వారిలో నోహ్‌మార్సియానో అనే 19 యేళ్ల ఇజ్రాయెల్ సైనికుడు ఉన్నాడని పేర్కొంది. అయితే, నోహ్ మృతదేహాన్ని అల్‌షిఫా ఆస్పత్రిలో స్వాధీనంచేసుకున్నది. ఇదిలా ఉండగా.. నోహ్ ఇజ్రాయెల్ వైమానిక దాడిలో మరణించినట్లు హమాస్ ప్రకటించింది.

ఫోరెన్సిక్ దర్యాప్తులో అనేక దాడులకు గురైనట్లు తేలిందని సైన్యం వెల్లడించింది. నోహ్‌ను హమాస్ ఉగ్రవాదులు షిఫా ఆస్పత్రిలో హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాన ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి తెలిపారు. అయితే, తాజాగా ఇజ్రాయెల్ అల్‌షిఫా ఆస్పత్రిలో 55 మీటర్ల సొరంగాన్ని గుర్తించినట్లు డిఫెన్స్ ఫోర్స్ పేర్కొంది. గాజాలో సొరంగాలు, బంకర్ల పెద్ద నెట్‌వర్క్ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది. దీన్ని హమాస్ ఖండించింది. సొరంగంపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన ప్రకటన పూర్తిగాఅబద్ధమని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మునీర్ ఎల్ బార్స్ పేర్కొన్నారు. ఎనిమిది రోజులుగా ఆస్పత్రిలోనే ఉన్నానని, అలాంటిదేమీ కనిపించలేదన్నారు.



# రష్యా సైనికుడిని కాల్చివేసిన ఉక్రెయిన్ స్నైపర్

**ఉక్రెయిన్, నవంబరు 20:** 'సైనిక చర్య' పేరిట తమ భూభాగంలోకి అడుగుపెట్టిన రష్యా దళాలతో దాదాపు యేడాదిన్నరకుపైగా ఉక్రెయిన్ సైన్యం పోరు సాగిస్తోంది. యుద్ధంలో భాగంగా తాజాగా ఓ ఉక్రెయన్ స్నైపర్ (షార్ప్ షూటర్).. చాలా దూరం నుంచి రష్యా సైనికుడిని కాల్చివేసినట్లు తెలుస్తోంది. ఏకంగా రెండున్నర మైళ్ల దూరం నుంచి ఈ షార్ప్ షూటర్ గురిచూసి కాల్చినట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ విభాగానికి చెందిన ఓ స్నైపర్.. 3.8 కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యా సైనికుడిని కాల్చి చంపినట్లు ఆ విభాగం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ క్రమంలోనే షార్ప్ షూటింగ్‌లో అతడు ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు ఉక్రెయిన్ మీడియాకు తెలిపింది. గతంలో 2017లో కెనడియన్ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన ఓ స్నైపర్. ఇరాక్‌లో 3.54 కి.మీ. దూరంలో ఉన్న శత్రువును కాల్చి చంపాడు. అంతకు ముందు, 2009లో ఓ బ్రిటిష్ స్నైపర్.. అఫ్గానిస్థాలోని తాలిబన్ ఫైటర్‌ను రెండున్నర కి.మీ. దూరం నుంచి చంపేశాడు. ఇప్పుడీ రికార్డులను ఉక్రెయిన్ స్నైపర్ అధిగమించినట్లు ఉక్రెయిన్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2022 ఫిబ్రవరిలో సైనికచర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగిన విషయం విదితమే. అప్పటినుంచి రెండు దేశాల మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఈయుద్ధంలో ఇప్పటివరకు ఇరువైపులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

# జైషే మొహామ్మద్ ఉగ్రవాది తాజ్ మహ్మాద్ కాల్చివేత!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మాద్ సభ్యుడు తాజ్ మహ్మాద్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అతడిని కాల్చి చంపినట్లు తెలుస్తోంది. అనేక హింసాత్మక ఉగ్రవాద ఘటనలతో సంబంధమున్న మోస్ట్ వాంటెడ్ జైష్ ఇ మహ్మాద్ ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్‌కు తాజ్ మహ్మాద్ రైట్ హ్యాండ్, సమీపబంధువు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, జైషే ముఠాలో అత్యంత కీలకమైన ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అస్గర్. ముఖ్యంగా ఇండియాలో పఠాన్‌కోట్, నగ్రోటా, యూరీ, పుల్వామా వంటి ఉగ్రదాడుల్లో అతనిదే కీలకపాత్ర. 1999లో అఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌లో భారత విమానాన్ని హైజాక్ చేసిన ఘటనలో రవూఫ్ ప్రధాన సూత్రధారి.

అంతేగాక, 2001లో భారత పార్లమెంట్‌పై ఉగ్రదాడి, 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో భారత వాయుసేన స్థావరంపై దాడి, అలాగే 2014, 2019 మధ్య భద్రతా సిబ్బందిపై జరిగిన అనేక దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలున్నాయి. 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 42 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఛార్జిషీట్‌లో రౌఫ్ అస్గర్, మసూద్ అజర్ పేర్లు ఉన్నాయి.



# మూడేళ్లుగా ఏం చేస్తున్నారు?

## తమిళనాడు గవర్నర్‌ను ప్రశ్నించిన సుప్రీం

**న్యూఢిల్లీ,నవంబరు 20 :** శాసన సభ తీర్మానం పొందిన బిల్లులను ఆమోదించకుండా మూడు సంవత్సరాలుగా ఏంచేస్తున్నారని తమిళాడు గవర్నర్‌ను సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా మూడేళ్లుగా ఏం చేస్తున్నారని తమిళాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవిని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. శాసనసభ ఆమోదం తెలిపిన బిల్లులను ఉద్దేశపూర్వకంగానే గవర్నర్‌లు ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని తమిళనాడు, కేరళ, పంజాబ్ ప్రభుత్వాలు పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. బిల్లులకు ఆమోదంతెలుపకుండా తమిళనాడు గవర్నర్ మూడేళ్లుగా ఏంచేస్తున్నారని ప్రశ్నించింది. మరోవైపు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మాద్ ఖాన్, ఆయన కార్యాలయంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. బిల్లుల ఆమోదానికి జరుగుతున్న జాప్యానికి కారణాలు వివరించాలని నోటీసుల్లో ఆదేశించింది. కేరళ ప్రభుత్వం తరఫున సీనియర్‌న్యాయవాది కేకే వేణుగోపాల్ వాదనలు వినిపించాయి. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగంలోని ఆర్టికల్ 168 ప్రకారం గవర్నర్ శాసనసభలో భాగమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోర్టుకు విన్నివించారు. అందుకు సంబంధించిన వివారాలు సుప్రీం ధర్మాసనానికి సమర్పించారు. గత 21 నెలలుగా ఎనిమిది బిల్లులను గవర్నర్ ఆమోదించలేదని తెలిపారు.



# అర్జెంటీనా కొత్త అధ్యక్షుడిగా జేవియర్ మిల్లా

**బ్యూనోస్, నవంబరు 20 :** అర్జెంటీనా కొత్త అధ్యక్షుడిగా జేవియర్‌మిల్లా బాధ్యతలు స్వీకరించనున్నారు. అధ్యక్ష పదవికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో మిల్లాకు 55.8శాతం ఓట్లు రాగా సెర్గియో మాసాకు 44.2శాతం ఓట్లు పోలయ్యాయి. లా బిర్డా అవాంజా నేతయిన జేవియర్ మిల్లా ఎన్నికల ప్రచారంలో అర్జెంటీనాలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అర్జెంటీనా ఎన్నికల సమయంలో ఆర్థికవ్యవస్థ ద్రవోల్బణం పెద్ద సమస్యలు పెను సవాలుగా మారాయి. ద్రవోల్బణం 140 శాతానికి పెరిగింది. సెర్గియా మాస్సా పార్టీ పేరోనిస్ట్ మూవ్‌మెంట్ గత 20 ఏళ్లలో 16 సంవత్సరాలపాటు పరిపాలించింది. ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ ప్రజలు ఈ సారి భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నారన్న ఆయన మిల్లాకు అభినందనలు తెలిపారు.

త్వరలోనే క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకోనున్నట్లు పేర్కొన్నారు. అయితే మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో పోలుస్తుంటా. ట్రంప్‌లాగే మిల్లాకు వాతావరణ మార్పులపై నమ్మకం లేదు. ఎన్నికల్లో విజయం తర్వాత స్పందిస్తూ అర్జెంటీనా పునర్నిర్మాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 10న ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

జేవియర్ రాజకీయాల్లోకి రాకముందు ప్రొఫెసర్‌గా పని చేశారు. పలువిశ్వవిద్యాలయాల్లో ఆర్థిక శాస్త్రం బోధించారు. అలాగే ఆర్థికశాస్త్రం, రాజకీయాలపై అనేక పుస్తకాలను రాశారు.

# నౌక హైజాక్‌లో మా పాత్ర లేదు: ఇరాన్




**టెహ్రాన్,నవంబరు 20 :** జపాన్ నిర్వహిస్తున్న ఓ కార్గోనౌకహైజాక్ ఉదంతంలో ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ హైజాక్‌లో తమపాత్ర లేదని స్పష్టం చేసింది. మరో పక్క ఇజ్రాయెల్ మాత్రం ఈనౌక అపహరణ వెనుక ఇరాన్‌పాత్ర ఉందని బలంగా ఉందని వాదిస్తోంది. ఇక జపాన్ ప్రభుత్వ బృందాలు ఈ నౌకను విడిపించడానికి పనిచేస్తున్నాయి.తుర్కియో నుంచి భారత్‌కు వస్తున్న గెలాక్సీ లీడర్ నౌకను యెమెన్ వద్ద హౌతీ హైజాక్ చేయడంలో తమ పాత్ర ఏమాత్రం లేదని ఇరాన్ వివరణ ఇచ్చుకొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ ప్రతినిధి నాస్సెర్ కనానీ ఓ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాంతంలోని సంస్థ స్వతంత్రంగా వారి ప్రజల ప్రయోజనాల కోసం పని చేస్తోందని గతంలో మేము ఎన్నోసార్లు చెప్పాము. ఇక ఇజ్రాయెలీలు వారి పరాజయంపై నుంచి దృష్టి మళ్లించడానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు అని పేర్కొన్నారు.

మరోవైపు ఈ నౌక జపాన్‌కు చెందిన ఓ సంస్థ నిర్వహిస్తోందని గుర్తించారు. తాజాగా జపాన్ ఈ హైజాక్‌పై స్పందించింది. జపాన్ ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. పరిష్కారానికి కేబినెట్ సెక్రటరీ పని చేస్తున్నారని వెల్లడించారు. జపాన్‌కు చెందిన నిప్పన్ యూసేన్ అనే సంస్థ ఈ నౌకను నిర్వహిస్తోంది. ఈ ఘటనపై ఆ సంస్థ దీనిపై స్పందిస్తూ.. ప్రస్తుతం రవాణా శాఖ విదేశాంగ శాఖలు సమచారాన్ని సేకరిస్తున్నాయి. నౌక విడిపించడానికి సంబంధించి ఆయా దేశాలతో చర్చిస్తున్నాయి అని జపాన్ కేబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో పేర్కొన్నారు. మరోవైపు హౌతీ రెబల్స్ ప్రతినిధి యాహ్యా అల్ సరయా మాట్లాడుతూ ఆ నౌక ప్రస్తుతం యెమెన్ దేశ తీరంలోనే ఉందని వెల్లడించారు. ఈ నౌక ఇజ్రాయెల్‌కు చెందిందని అతడు పేర్కొన్నాడు. ఈ నౌకలో బల్గేరియా, ఫిలిప్పీన్స్ మెక్సికో, ఉక్రేయిన్‌కు చెందిన సిబ్బంది ఉన్నారు. అందులో తమ దేశస్థులు ఎవరూ లేరని ఇజ్రాయెల్ వెల్లడించింది. భారతీయులూ లేరని ధ్రువీకరించింది. ఇరానియన్ ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది.

ఈ నౌక బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలోనిదని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. రే కార్ క్యారియల్స్ అనే సంస్థ ఈ నౌక యమంలోనిదని, జపాన్ నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. రే కార్ క్యారియర్స్ అనే సంస్థ ఈ నౌక యజమానిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంది. ఆ సంస్థ అబ్రహాం రామి ఉండర్ అనే వ్యాపారిది. ఆయన ఇజ్రాయెల్‌లో అత్యంత సంపన్నుడు.

# సైన్యానికి కొసరికొసరి వడ్డించిన బైడెన్!




**వాషింగ్టన్, నవంబరు 20:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సైన్యానికి విందు ఇచ్చారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ మోహరించిన నౌకలోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు దీనిలో పాల్గొన్నారు. అమెరికాలో థ్యాంక్స్ గివింగ్ డిన్నర్స్ జోరందుకున్నాయి. ఈ సందర్భంగా అమెరికాలోని నోర్‌ఫోక్స్ నేవీ స్థావరంలో మిలిటరీ సిబ్బంది కుటుంబాలకు అధ్యక్షుడు జోబైడెన్ 'ఫ్రెండ్స్ గివింగ్' విందు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడే స్వయంగా వడ్డించారు. ఆయన తన సతీమణి జిల్‌తో కలిసి ఆహార కౌంటర్‌లోకి వచ్చారు. ఈ విందులో బైడెన్ మాష్డ్ పొటాటోను వడ్డించగా.. జిల్ స్వీట్ పొటాటో కాసెరోల్స్ అతిథులకు తినిపించారు. ఈ విందుకు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు అయిన ఐసర్ హోవర్, గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ సిబ్బంది, వారి కుటుంబాలు హాజరయ్యారు. ప్రస్తుతం ఈ రెండు నౌకలను ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణల నేపథ్యంలో మధ్యధరా సముద్రంలో మోహరించారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ.. 'ఈ ఆపరేషన్‌కు మీరు వెన్నెముక. మీ కుటుంబ సభ్యులు దీనికి గుండె వంటి వారు' అని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, వారి కుటుంబసభ్యుల కోసం వోంకా అనే చిత్రాన్ని ముందస్తుగా ప్రదర్శించారు. శ్వేతసౌధం చేపట్టిన జాయినింగ్ ఫోర్స్ కార్యక్రమానికి అనుబంధంగా నోర్‌ఫోక్స్‌లో విందు ఇచ్చారు.

యేటా సంప్రదాయంగా జరిగే థ్యాంక్స్ గివింగ్ టర్కీ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నారు. నేడు బైడెన్ 81వ జన్మదినం. తర్వాత ఆయన అట్లాంటిక్‌లోని నాంటక్ట్‌కు వెళ్లనున్నారు. అమెరికా చరిత్రలో అత్యంత వృద్ధ అధ్యక్షుడిగా జోబైడెన్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే.

# మరోసారి భగ్గుమన్న చైనా, ఆస్ట్రేలియా విభేదాలు



**కాన్‌బెర్రా, నవంబరు 20 :** ఆస్ట్రేలియా -చైనా మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తమ దేశ యుద్ధ నౌకలోని డ్రైవర్లతో చైనా అనుచితంగా ప్రవర్తించడాన్ని ఆస్ట్రేలియా ప్రధాని తప్పుపట్టారు. ఆస్ట్రేలియా-చైనా మధ్య మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. చైనా నౌకదళచర్యలు అత్యంత ప్రమాదకరమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ తప్పుపట్టారు. ఇటీవల జపాన్ సముద్ర జలాలల్లో జరిగిన ఓ సంఘటనను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 14వ తేదీన ఆస్ట్రేలియాకు చెందిన ఫ్రిగెట్ ప్రొపెల్లర్‌లో చేపల వల ఇరుక్కొంది. దీనిని తొలగించేందుకు ఆస్ట్రేలియా డ్రైవర్లు సముద్రంలోకి దూకారు. అదే సమయంలో చైనాకు చెందిన ఒక డెస్ట్రాయర్ నౌక అక్కడకు చేరుకొని.. అక్కడ సోనార్‌ను వాడటం మొదలు పెట్టింది. ఈ ఘటనలో ఆస్ట్రేలియా డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు. తాజాగా ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్పందిస్తూ చూనా నౌకదళ చర్యలు అత్యంత ప్రమాదకరమని ఆందోళ వ్యక్తం చేశారు. వారి చర్యల కారణంగా ఒకరు గాయపడ్డారని పేర్కొన్నారు. ఇటీవల అమెరికాలో జరిగిన అపెక్ సమ్మిట్‌లో ఈ అంశాన్ని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వద్ద ప్రస్తావించారా లేదా అనే అంశాన్ని మాత్రం అల్బనీస్ వెల్లడించలేదు.

దీనిపై స్పందిస్తూ.. నేను మీకు ఒక విషయం చెప్పదల్చుకొన్నాను. ఈ అంశాన్ని సరైన చోట సరైన విధంగా లేవనెత్తుతాము' అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై చైనా ప్రభుత్వం ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి వారం ముందే ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ బీజింగ్‌లో పర్యటించి వచ్చారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న తీనరవ ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఈ పర్యటన చేపట్టారు. ఇక తాజ ఘటనతో మరోసారి విభేదాలు పెరుగుతాయా అన్నప్రశ్నకు ఆల్బనీస్ స్పందిస్తూ.. ఇరు దేశాలు ఎక్కడ సహకరించుకోగలవో అక్కడ కలసి పని చేస్తాము అదే ఎక్కడ విభేదించగవో అక్క విభేదిస్తామని తెలిపారు.

# కిసాన్ సమ్మాన్ రూ.12వేలు ఇస్తాం: ప్రధాని మోడీ

**జైపూర్, నవంబరు 20:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గెలుపే లక్ష్యంగా బిజెపి అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదలడంలేదు. ఇప్పటికే మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎల్పీజీ సబ్సిడీ ఆఫర్‌ను ప్రకటించిన బిజెపి మరింత దూకుడు పెంచింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారర్యాలీలో మరో బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ప్రభుత్వం ఏటా రూ.12,000 ఇస్తుందని ఆయన ప్రకటించారు. రాజస్థాన్ బిజెపి రైతులనుంచి కనీస మద్దతుధరకు పంటలను కొనుగోలు చేస్తుందని, ఇందుకు అదనంగా బోనస్ ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాజస్థాన్‌లో అధికంగాఉన్న పెట్రోల్ ధరలపై బిజెపి అధికారంలోకివస్తే సమీక్ష జరుపుతుందని కూడా హామీ ఇచ్చారు. పేదలను మోసం చేసేవాళ్లను కటకటాల వెనక్కి పంపుతామన్నారు. 200 మంది సభ్యులున్న రాజస్థాన్ అసెంబ్లీకి నవంబర్ 25న ఒకే విడతలో పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

# రెండేళ్ల బాలిక అవయవదానం..ఇద్దరికి పునర్జన్మ




**న్యూఢిల్లీ,నవంబరు 20 :** ఓ చిన్నారి తల్లిదండ్రులు పెద్ద మనసు చాటుకున్నారు. జీవన్మృతురాలైన (బ్రెయిన్ డెడ్) తమ రెండేళ్ల కుమార్తె శరీరంలోని అవవయావలను దానం చేసి ఇద్దరు పిల్లలకు పునర్జన్మ నిచ్చారు. ఢిల్లీలో ఓ చిన్నారి తల్లిదండ్రులు పెద్ద మనసు చాటుకున్నారు. ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ రెండేళ్ల కుమార్తె శరీరంలోని అవయవాలను దానంచేసి ఇద్దరు పిల్లలకు పునర్జన్మ నిచ్చారు. రెండేళ్ల దివ్యాన్షి మూడు అంతస్తుల భవనంపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడింది. చికిత్సకోసం ఎయిమ్స్‌కు తరలించగా ఆమె బ్రెయిన్‌డెడ్‌కు గురైందని వైద్యులు తెలిపారు. బాలిక శరీరంలోని అవయవాలు సక్రమంగా పని చేస్తున్నాయని.. వాటిని అవసరాలో ఉన్న వారికి దానం చేయాల్సిందిగా కోరారు. దీనికి వారు ఒప్పుకోవడంతో బాలిక గుండెను చైన్నెలోనిఎంజీఎం ఆస్పత్రిలో 8నెలల పాపకు అమర్చారు. రెండు కిడ్నీలను ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న మరో 17 బాలికకు అమర్చారు. కళ్లను ఐ బ్యాంకులో భద్ర పరిచారు.

ఢిల్లీలో అతిచిన్న వయసులో అవయవదానం చేసిన బాలికగా దివ్యాన్షి రికార్డులకెక్కింది.ఢిల్లీ ఎయిమ్స్ అస్పత్రిలో మరో అవయవదానం జరిగింది. ఈ నెం 16న నోయిడాల జరిగిన ఓరోడ్డు ప్రమాదంలో శశి అనే 48ఏళ్ల మహిళకు తీవ్రంగా గాయమైంది. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ నవంబరు 17న ఆమె బ్రెయిన్‌డెడ్ అయ్యింది. ఆమె తన కిడ్నీలను ఎయిమ్స్‌లోని రోగికి, మరోకటి ఆర్మీ ఆస్పత్రిలో చికిత్స పొందుత్ను మరో పేషెంట్‌కు డాక్టర్లు అమర్చారు.

# మురుగ మఠాధిపతికి అరెస్టు వారంటు



**బెంగళూరు, నవంబరు 20:** పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధకచట్టం కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న మురుగ మఠాధిపతి మురుగ శరణకు సెకెండ్ అడిషనల్ జిల్లా అండ్ సెషన్స్ కోర్టు సోమవారంనాడు అరెస్టు వారెంట్లు జారీ చేసింది. రెండు పోస్కో కేసులను మురుగ శరణ ఎదుర్కొంటున్నారు. రెండవ పోస్కో కేసులో మురుగ శరణను రిమాండ్‌కు ఇవ్వాలని కోర్టు ముందు హాజరైన చిత్రదుర్గ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ముద్దురాజు కోరారు.

కోర్టు తాజా ఆదేశాలతో దేవనగరెలోని విరక్త మఠాధిపతిని పోలీసు టీమ్ తమ అదుపులోకి తీసుకోనుంది. కాగా, పోస్కో మొదటి కేసులో నవంబర్ 16న మురుగ పీఠాధిపతి బెయిలపై విడుదలయ్యారు. బెయిలు వచ్చిన రోజే ఆయన కారులో తన ఆశ్రమానికి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన ఆశ్రమంలోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో పోస్కో రెండో కేసులో తిరిగి ఆయనపై అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. కాగా, తాజా అరెస్టు వారెంట్లను మురుగ శరణ తరఫు న్యాయవాదులు కర్ణాటక హైకోర్టులో సవాలు చేసే అవకాశాలున్నాయి.

# పాక్‌కు గూఢచర్యం కేసులో మరో నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:** వైజాగ్ కేంద్రంగా సాగిన పాకిస్తాన్ నిర్వహించిన గూఢాచర్యం కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) మరో నిందితుడిని అరెస్టు చేసింది. ఈ మేరకు ఎన్ఐఎ ఢిల్లీ అధికారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రక్షణ బలగాలకు చెందిన సమాచారంతో పాటు శ్రీహరికోటలో తయారయ్యే రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చెందిన నిఘా వర్గాలకు ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా చేరవేసిన గూఢచర్యం కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టవడం తెలిసిందే. ముంబాయికి చెందిన అమన్ సలీం షేక్‌ను సోమవారం ఉదయం ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేశారు. ఇదే సమయంలో మహారాష్ట్రలోని రెండు ప్రాంతాలతో పాటు అస్సాంలోని మరో చోట ఎన్ఐఎ దాడులు నిర్వహించింది. తాజా అరెస్టుతో ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన వారి సంఖ్య మూడుకు చేరింది. ఇంతకు ముందు ఇదే కేసులో ఇద్దరు అరెస్టవడం తెలిసిందే. ఈ కేసులో ఎన్ఐఎ మొదటి ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. 2021లో పాకిస్తాన్ నిఘా వర్గాల అధికారులు వాడిన సెల్‌ఫోన్‌లోని సిం కార్డులను యాక్టివ్ చేసింది తాజాగా అరెస్టయిన అమన్ సలీం షేక్‌గా తేలింది.

దీనిపై 2021 జనవరి నెలలో ఎపి పోలీ సులు కేసు నమోదు చేశారు. ఈ కేసును 2023 జూన్ నెలలో ఎన్ఐఎ విచారణకు స్వీకరించింది. కాగా ఈ కేసులో తాజాగా అరెస్టయిన అమన్ సలీం షేక్ వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను, మరికొన్ని పత్రాలను ఎన్ఐఎ అధికారులు జప్తు చేశారు.

# అభివృద్ధి సంక్షేమం కోసం జనసేన టిడిపిని గెలిపించండి

## టిడిపి ఇన్చార్జ్ సత్య ప్రభ

**శంఖవరం నవంబర్ 20**



**ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమం కోసం జనసేన టిడిపిని గెలిపించాలని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ యనమల సత్య ప్రభ కోరారు భవిష్యత్ గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో ఆమె దూసుకు పోతున్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వరుపుల సత్య ప్రభ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం జనసైనికులతో కలిసి సత్యప్రభ పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఆమె కు మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు అడుగడుగునా నీరాజనాల పలికారు. ఇంటింటికి వెళ్లిన తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో అంశాలను వివరించారు ప్రజా సంక్షేమ కోసం రెండు పార్టీలు అనేక జనరంజక పథకాలను రూపొందిస్తున్నాయని అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం జనసేన పార్టీలను గెలిపించాలని కోరారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని రాబోయేది తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు యన్నా శివ టిడిపి నాయకులు పర్వత సురేష్ పరుపులు తమ్మయ్య బాబు గాబు కృష్ణ కాలింగ్ జనార్ధన్ దేశ లంక వెంకటరమణ సాధనా ల లక్ష్మీ బాబు కొయ్య రమణ వీర సత్యనారాయణ గాబు నాని తెలుగుదేశం జనసేన గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సోమవారం స్పందన కు హాజరైన కలెక్టర్ , ఎస్పీ

## సోమవారం జిల్లా స్థాయి స్పందనకు వచ్చిన అర్జీలు 192

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వర పరిష్కారం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు వాటి వివరాలు మార్గదర్శకాలు మేరకు ఆన్లైనలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కె. మాధవీ లత పేర్కొన్నారు సోమవారం కలెక్టరేట్ లో ప్రజల నుంచి కలెక్టర్, ఎస్పీ పి. జగదీష్, జేసీ తేజ్ భరత్ లు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, సోమవారం పరిపాలన పరమైన, పోలీస్ శాఖకు చెందిన 192 అర్జీలు వచ్చాయన్నారు. ప్రతిరోజూ జేకేసి పోర్టల్ ను సందర్శించి శాఖల వారీగా ఉన్న అర్జీలను 24 గంటల్లో ఓపెన్ చేసి, ఇచ్చిన కాల పరిమితి లోగా పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, పంచాయతీ శాఖల కు చెందిన 6 అర్జీలు ఎస్ ఎల్ ఏ కాలపరిమితి లోగా పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు. పరిపాలన సంబంధమైన 152 అర్జీలలో రెవెన్యూ, పంచాయతి రాజ్ ,తదితర శాఖలకు చెందిన అంశాలపై అర్జీలు వచ్చాయన్నారు. నిర్దిష్ట సమయంలోగా పరిష్కారం కానీ ఆరు అర్జీలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలు, మద్యం, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అటువంటి వారి పై, వారిని ప్రోత్సహించే వారిపై పిడి కేసులను నమోదు చేస్తామని అన్నారు. ఇప్పటికే కేసులు నమోదు చేసిన వారికి మద్దతు తెలుపుతూ అర్జీలు ఇచ్చే వారి విషయంలో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. స్పందనలో అధికారులకు ఇచ్చిన అర్జీలను తప్పని సరిగా ఆన్లైన్ లో నమోదు చేసుకుని, తగిన రశీదు పొందాలని సూచించారు. ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కటినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంఘ విద్రోహ కార్యకలాపాలు నిర్వహిస్తున్న, మాదక ద్రవ్యాలు సేవిస్తూన్నా, కలిగి ఉన్నా వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుంది సివిల్ తగాదాలకు చెంది భూ వివాదాలకు దారి తీసే కేసులు నమోదు కోసం అర్జీలు రావడం జరుగుతొందని, సామరస్య చర్చలు ద్వారా పరిష్కారం చేసుకోవడం కేసు ఇరు పక్షాలు రాజీ పడడం వల్ల త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పోలీసు శాఖ పరిధికి చెందిన 40 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. వాటి సత్వర పరిష్కారం కోసం స్టేషన్ హౌజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ , రీ ఓపెన్ అయిన అర్జీలను పరిష్కారం చేస్తున్నా తిరిగి వస్తుండడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పంచాయతీ అనుబంధ శాఖల కి చెందిన శానిటేషన్ , ఆక్రమణలు , సిబ్బంది పనితీరుపై , రెవెన్యూ భూ సంబంధ, రీ సర్వే , పోలీస్ శాఖ కి చెందిన నాలుగు అర్జీలు ఉన్నాయన్నారు. అర్జి పరిష్కారం చేసేకా ఫోటో అప్లోడ్ చెయ్యాల్సి ఉందన్నారు.



**స్పందనలో వొచ్చిన ఆర్జిలు:**

బందపురం గ్రామంలో ముత్యాలమ్మ గుడి దగ్గర ఉన్న కాలనీలో మౌలిక సదుపాయాలు %ళి%సిసి రోడ్డు, (డ్రైనాణ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, పారిశుధ్య నిర్వహణ పై దండోరా, ప్రభుత్వ కుళాయి ఏర్పాటు కల్పనలో పంచాయతి సెక్రటరీ చర్యలు తీసుకోవాలని దేవరపల్లి మండలం బందపురం కి చెందిన పెదవేగి సత్య ప్రకాష్ అర్జి అందచేశారు. వేణుగోపాల గుడి వద్ద, 22 వ వార్డు, రాజమండ్రిని చెందిన భాగవతి నాగలక్ష్మి వారి తల్లిగారైన బి. భారతి గారికి పెన్షన్ నెం: 110750160 వృద్ధాప్య పింఛను వేలిముద్ర పడటం, లేదనే కారణంతో నిలిపి వేసినారు. ఒక రైసుకార్డుపై 2 పింఛన్లు ఇవ్వటం ఇవ్వడం సాధ్యం కాదని తెలియ చేసియున్నారు. ఇప్పుడు నేను విడిగా రైసుకార్డు తెచ్చు కారణంగా తిరిగి మా అమ్మగారి పింఛను ఆమెకు అందే విధంగా వెలినవారు చర్యలు తీసుకొన గలరని వారి అర్జిలో కోరి ఉన్నారు. పిడి డిఆర్డీఏ ఆమేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెరవలి మండలం ఖండవల్లి గ్రామం 7 వ గ్రామ సంఘంకి చెందిన కిరణ్మయి డ్వాక్రా సంఘా సభ్యులు కె. మణి, కె. విజయలక్ష్మి, గంట దుర్గ లు గతంలో గ్రామ వి వో శ్రీదుర్గ శ్రీనిధి వాడుకుందని, అధికారులు విచారించి ఆమె నుండి కొంచెం వసూలు చేసి, మిగిలినది పలుదఫాలుగా కట్టేటట్లు మాట్లాడడం జరిగిందన్నారు . ఇదే విధంగా మరికొన్ని గ్రూపుల నుంచి శ్రీ నిధి దుర్వినియోగం ఇంకను కొంచెం శ్రీనిధి బ్యాలెన్స్ కట్టవలసియున్నది. ఇదే మాదిరి కొన్నిగ్రుపులకు కూడా శ్రీనిధి నిధులు దుర్వినియోగం చేసినట్లు పేర్కొన్నరు. స్పందన లో గతంలో ఫిర్యాదు చేసినందున పెరవలి ఎపీఎం , సిసి కాకర్ల రమేష్ హెచ్చరించి దూషిస్తూ న్నట్లు, తగిన చర్యలు తీసుకోవాలని అర్జి అందచేశారు. పిడి డిఆర్డీఎ వారిని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈరోజు స్పందన లో డి ఆర్వో జి. నరసింహులు, అదనపు ఎస్పీ (ఏ) ఆర్ రాజశేఖర రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , టూరిజం అర్ డి వి. స్వామి నాయుడు, కే ఆర్ ఆర్ సి ఎస్ డి టి కృష్ణ నాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారోత్సవాలు



**కాకినాడ రూరల్, నవంబర్,20(ప్రభాతవార్త) :**

ది కాకినాడ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ యూనియన్ డిప్యూటీ రిజిస్టర్, సహకార శిక్షణ కేంద్రం లెక్చరర్ వి. కృష్ణ కాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగంలో కొనసాగుతున్న వ్యవస్థలన్నీ సమర్థవంతంగా పనిచేస్తున్నప్పుడే తగిన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. ది కాకినాడ కో%--%ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో కేసీబీఎస్ అధ్యక్షుడు కోసూరి శ్రీనివా సత్య నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన సహకార వారోత్సవాల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సహకార సొసైటీలు ఎలా అభివృద్ధి చెందాలనే అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సహకార సంఘాలు పారదర్శకంగా పనిచేస్తూ సేవలు మెరుగుపరుచుకున్నాయని, ఇప్పుడు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలుస్తు న్నాయన్నారు. సహకార రంగం బలోపేతంగా ఉన్నప్పుడే వాటి ఫలాలు ప్రజలకు అందుతాయన్నారు. అనేక సంఘాలు స్వయం సమృద్ధి సాధించి వేల నుంచి లక్ష్యల్లో పంట రుణాలు, ఇతర ప్రయోజనాలను అందించ గలుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసీసీబీ జనరల్ మేనేజర్ జి.ప్రవీణ్‌కుమార్, కేసీబీఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివబాలయోగి, మేనేజర్ చీమలకొండ గంగాధరం తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# భక్తులతో కటకటలాడిన విశ్వేశ్వరస్వామి ఆలయం

## ఆలయంలో జ్యోతిర్లింగార్చన

**శంకవరం నవంబర్ 20 ప్రభాత వార్త**

పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది . మండలంలోని కత్తిపూడి గ్రామంలో ...కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు దర్శనాలు ప్రారంభమయ్యాయి... ఆలయ అర్చకులు ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ శర్మ స్వామివారికి ముందుగా మహన్యాస పూర్వక అభిషేకం నిర్వహించి సర్వదర్శనాలు ప్రారంభింపజేశారు... అభిషేకాలు చేసుకునేవారు భక్తులు, అయ్యప్ప స్వాములు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ కమిటీ సేవా సమితి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.... స్వామివారికి అలంకరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి పంచ హారతులు,నక్షత్ర హారతులు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలను భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి నీ దర్శించుకున్నారు సాయంత్రం ఆలయ ఆవరణలో నిర్వహించిన జ్యోతిర్లింగార్చున కార్యక్రమంలో మహిళలు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయచంద్రారెడ్డి దుర్గారావు సుబ్రహ్మణ్యం గోవిందు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు



# గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది.

## పి.గన్నవరంలో గుంతల రోడ్డుపై బైఠాయించిన టిడిపి,జనసేన పార్టీ శ్రేణులు..

**పి.గన్నవరం(అంబాజీపేట), నవంబర్ 20,ప్రభాతవార్త..**

వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రం గుంతల రాష్ట్రంగా తయారైందని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనూ, పి.గన్నవరం నియోజకవర్గంలోనూ రోడ్లు అధ్వానంగా మారాయని పి. గన్నవరం నియోజవర్గ టిడిపి టూమెన్ కమిటీ సభ్యులు గంటి హరీష్ మాధుర్, నామన రాంబాబు, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త మద్దా చంటిబాబులు ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై టిడిపి, జనసేన ఇరు పార్టీలు సోమవారం ఉమ్మడి కార్యాచరణ చేపట్టారు. పి.గన్నవరం మండలం పోతవరంలో ఇరుపార్టీల నాయకులు ఆద్వానంగా తయారయిన ప్రధాన రహదారిని పరిశీలించి 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' అంటూ ర్యాలి నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే లు, మంత్రులు నిత్యం ఈ అధ్వాన రోడ్లపై ప్రయాణిస్తున్నా వారిలో చలనం లేకపోవడం దారుణమన్నారు. పాదచారులు, వాహనదారులు ఈ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్రంలోని రోడ్లన్నీ బాగు చేయించాలని, లేనిపక్షంలో టీడీపీ,జనసేన పార్టీలు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాయన్నారు.పి.గన్నవరం- అమలాపురం ప్రధాన రహదారిలోని పి.గన్నవరం నుండి ముంగండ గుంతల మయంగా మారిన ప్రధాన రోడ్డును 30 రోజుల్లో చేపట్టకపోతే ఉమ్మడి పార్టీలు అభ్యర్థుల ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం పోతవరం నుండి పి.గన్నవరం తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసుకుంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇక టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు, మండల శాఖ అధ్యక్షులు దంతులూరి శ్రీనురాజు, మొల్లేటి శ్రీనివాస్, తోలేటి సత్తిబాబు, చిట్టూరి శ్రీనివాస్, గణపతి



వీర రాఘవులు, గూడాల ఫణి, బొంతు పెదబాబు, బొండాడ నాగమణి,నాగాబత్తుల వెంకటసుబ్బారావు, చిన్నం బాల విజయారావు, మందపాటి కిరణ్ కుమార్, సుధా బాబ్జి, జాలెం సుబ్బారావు, చిట్టుగుళ్ళ కిషోర్, మట్టపర్తి భారతి, కొప్పినీడి ఈశ్వరరావు,మందపాటి అనిత, పడాల సూపర్, భోగి రమేష్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ,జాలెం శ్రీనివాసరాజ, అరికల సూరిబాబు, అరిగెల సూరిబాబు, చింతపల్లి సీతారాం ప్రసాద్, శిరి సతీష్, కోపరేటివ్ సాయి సూర్య, తొత్తరమూడి హృదయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ లో చేతుల పరిశుభ్రత పై అవగాహన

**అమలాపురం,నవంబరు20,ప్రభాతవార్త.**

కిమ్స్ హాస్పిటల్ లో శుభ్రమైన చేతులే సురక్షితం అనే నినాదంతో చేతుల పరిశుభ్రత అవగాహనా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కిమ్స్ మైక్రో బయాలజీ విభాగ అధిపతి డా.ఎన్.పద్మజ తెలిపారు.కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.పి. సుబ్బారావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వారోత్సవాల ఆరంభ సభలో కిమ్స్ వైద్య విభాగాధి పతులు,వైద్యులు,నర్సులు,పారా మెడికల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీన్ డా.ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ సిబ్బంది తరచూ చేతులను శుభ్ర పరచుకుంటూ ఉండాలని, రోగులకు చికిత్స,ఇతర వైద్య సేవలు అందించే ముందు తరువాత కూడా తప్పక చేతులను కడుక్కోవాలి అన్నారు.తద్వారా అనేక వ్యాధులు ఒకరి నుండి మరొకరికి సంక్రమించకుండా జాగ్రత్త తీసుకోవడం సాధ్యమని తెలిపారు.హాస్పిటల్ సిబ్బంది తో పాటు రోగులు వారి బంధువులకు కూడా చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగించడం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం ఈ అవగాహనా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని డా.ఆనంద్ ఆచార్య తెలిపారు.సూపరింటెండెంట్ డా.పి. సుబ్బారావు మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత కేవలం హాస్పిటల్ సిబ్బందికి మాత్రమే కాక ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆచరించవలసిన అవసరం ఉందని,కోవిడ్ అనుభవంతో ప్రజలందరూ చేతుల పరిశుభ్రత ప్రాముఖ్యతను గుర్తించారని, దీనిని సక్రమంగా ఆచరించి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.హాస్పిటల్ లో చేతుల పరిశుభ్రత సక్రమంగా పాటిస్తే అనేక యాంటీ బయోటిక్ మందులు వాడవలసిన అవసరం తగ్గుతుందని,తద్వారా చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని, రోగులు త్వరగా కోలుకుంటారని డా.ఉమా మహేశ్వరరావు తెలిపారు.ప్రజల ఆరోగ్య సంక్షేమం కొరకు ఈ అవగాహనా వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు,ఎం.డి.రవి కిరణ్ వర్మ అభినందించారు.



# విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి.

## -ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి పిలుపు.

**ఆత్రేయపురం, నవంబర్ 20( ప్రభాతవార్త )**

విద్యార్థులందరూ విధిగా గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి పిలుపునిచ్చారు. ఆమె మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రంథాలయం లో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 20 మంది పేద విద్యార్థులకు గ్రంథాలయం సభ్యత్వం కడతానని హామీ ఇచ్చారు. ఈ సభకు యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ప్రసాదు అధ్యక్షత వహించగా మరో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గడ్డం సుధ పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు అందరూ అంబేద్కర్ మహాశయుని ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకుని రాణించాలన్నారు. ఇందులో మరో ముఖ్య అతిధి గా మండల విద్యాశాఖ అధికారి పి వరప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎందరో గ్రంథాలయాలలో పుస్తకాలు చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలలో విశ్రాంత ఉద్యోగి జిల్లా ప్రతిభా పురస్కార గ్రహీత అల్లు రామకృష్ణ విద్యార్థులకు నాణేల ప్రదర్శన, వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ముఖ్య అతిథులు చేతులు మీదుగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో సీనియర్ పాత్రికేయులు చిలువూరి చిన వెంకటరాజు పాల్గొని, విద్యార్థినీ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. చివరగా స్థానిక లైబ్రేరియన్ తమ్మా నమఃశివాయ మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి నేటి వరకు వారోత్సవాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిపి, ఈ కార్యక్రమాల విజయవంతానికి కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# గ్రంథాలయాల సేవలు హర్షణీయం.

**మామిడికుదురు.నవంబర్20 ప్రభాతవార్త.**



గ్రంథాలయాల సేవలు హర్షణీయ మని మామిడికుదురు గ్రామ సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ పేర్కొన్నారు.స్థానిక గ్రంధాలయం వద్ద సోమవారం 56 వ.గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం జరిగింది. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందించారు.ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. నిరంజని, నిర్వాహకులు కె.సూర్యనారాయణ ,బీడీఎస్ యెరుబండి కన్నబాబు,బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో గుంతల ఆంధ్రప్రదేశ్ గా మారింది.

**జగ్గంపేట నవంబర్ 20 ప్రభాతవార్త :**



జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతలప్రదేశ్ గా మారిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు.తెలుగుదేశం ,జనసేన పార్టీ ఆద్వర్యంలో జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి సోరంపాలెం బాలు జనసేన, టిడిపి నాయకులకు తో కలిసి జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం నుండి రాజపూడి గ్రామం వరకు నాలుగు కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. అధ్వానంగా ఉన్న రోడ్లు పరిస్థితిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదని అన్నారు. గత ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా ఉండగా రాజపూడి నుండి మన్యం వారి పాలెం, కృష్ణాపురం వరకు కోటి 30 లక్షల రూపాయలతో రోడ్డు పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే అసమర్థ్యంతో ఈ రోడ్డు వర్క్ ఆర్డర్ రద్దుచేసి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో ఒక తట్ట మట్టి కూడా వేసి గుంతలు పూడ్చలేదన్నారు. ఎమ్మెల్యే గెలిచిన వెంటనే శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గం లోని 20 లింక్ రోడ్లను పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ రాష్ట్రంలో రోడ్లకు గుంతలు, గోతులు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లె బ్బులు, పాఠం శెట్టి మురళీకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, పొట్రూ కృష్ణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, వెలిశెట్టి శ్రీను, పొట్రూ రాముడు, నంగన నారాయణరావు, మీసాల సత్తిబాబు, ఎం.వి పాలెం బుజ్జి, బత్తుల వెంకన్న, ఇంజరపు దుర్గాప్రసాద్, గనిశెట్టి సన్యాసిరావు, ముమ్మన దుర్గ, నంగన శ్రీను, జన సైనికులుమిరియాల దేవిడ్‌పల్లెల ప్రసాద్,కొట్టేటి లోకేష్,బూరికట్ల కాటుస్వామి,చెల్లా స్వామరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఎ.పి.కి జగనన్నే రాష్ట్రానికి ఎందుకు కావాలి.

**మామిడికుదురు.నవంబర్20 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మామిడికుదురు మండలం లోని ఈదరాడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ,అభివృద్ధి పధకాలను వివరించారు.గ్రామంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సూచించే పట్టికను, సెంటర్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్, జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, సొసైటీ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్,ఎంపిపి కుసుమ వనజకుమారి,పార్టీ నాయకులు యెరుబండి సూరిబాబు,సూరిశెట్టి బాబి,ఎండివై షరీఫ్,ఉచ్చుల విష్ణు, వలవల పెదబాబు,చాట్ల సత్యనారాయణ,కుసుమ పెరుమాళ్ళ కుమార్,ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం.

**మామిడికుదురు.నవంబర్20 ప్రభాతవార్త.**

నగరం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం కమిటీ చైర్మన్ నక్కా కృష్ణవేణి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు.మార్కెట్ కమిటీకి గత నెలలో12.82 లక్షల ఆదాయం వచ్చినట్టు కార్యదర్శి జి.ప్రదీప్ తెలిపారు.మార్కెట్ కమిటీ ప్రాంగణంలో వే బ్రిడ్జి నిర్మాణం,కార్యాలయం చుట్టూ ఉన్న సర్వే చెట్లు తొలగించడానికి , పి.గన్నవరం లో రైతు బజార్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ తీర్మానాలు చేశారు.రూ.12 లక్షలతో వ్యయంతో ఆధునీకరించిన మార్కెట్ కమిటీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.వైస్ చైర్మన్ కొమ్ముల సత్యామణి, పాలకవర్గ సభ్యులు యు.వి.వి. సత్యనారాయణ,అప్పన అనంతలక్ష్మి,కొప్పిశెట్టి హేమసుందర్,గుత్తుల మధుసూదనరావు,తాటికాయల మధుబాబు, మండల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ముల రాము, నక్కా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# ముగిసిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**చాగల్లు,నవంబర్20,ప్రభాత వార్త**

తూర్పుగోదావరి జిల్లా, స్థానిక చాగల్లు శాఖా గ్రంథాలయంలో ముగింపు వేడుకలు జరిగాయి.. ఈ సందర్భంగా చాగల్లు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులచే సామూహిక స్వీయ పఠనం నిర్వహించబడినది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మనశ్శాంతి , చాగల్లు మండల ఎంపిపి వీరాస్వామి , శ్రీనివాసరావు గారు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి వీరభద్రరావు, ఎస్ వి ఆర్ కె పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు పాల్గొన్నారు కార్యక్రమంలో కవి నేలపూరి రత్నాజీ సంకల్పం చేసిన సంఘీభావ కవిత్వ పుస్తకం అతిధులచే ఆవిష్కరణ చేయబడినది సభానంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధులచే బహుమతి ప్రధానం చేయబడినది.. వందన సమర్పణతో వారోత్సవాలు ముగించినట్లు శాఖా గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు..



# చంద్రబాబుకు బెయిల్ రావడంపై హర్షం..

## బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు..

**అంబాజీపేట, నవంబర్ 20, ప్రభాతవార్త..**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకి స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ కేసులో బెయిల్ రావడంపై టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో సోమవారం సాయంత్రం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన పార్టీల నాయకులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించి, అరెస్టు చేయడంతో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 53 రోజులు రిమాండ్ ఉన్న చంద్రబాబుకు అక్టోబర్ 31న షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు వయస్సు, ఆరోగ్య పరిస్థితి కారణంగా పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేయడంతో న్యాయం గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, గూడాల ఫణి,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయరావు, దువ్వూరు సురేష్, జల్లి బాలరాజు, అయ్యగారి సూరిబాబు, పబ్బినీడి రాంబాబు, వక్కలంక బుల్లియ్య, కొప్పునీడి ఈశ్వరరావు,పెదపూడి శ్రీను, మంద రాజేష్, నేదునూరి రాజ్ కుమార్, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సాయి కృష్ణ,చింతపల్లి సీతారాం ప్రసాద్, మట్టపర్తి సోమేశ్వరరావు, పితాని రామకృష్ణ, బండారు అబ్బులు, మైపాల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కుంచె.

**సీతానగరం నవంబర్ 20 ప్రభాతవార్త.**



సీతానగరం శ్రీ దుర్గా భవాని ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కుంచె అచ్యుత రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షుడిగా కూడా అచ్యుత రామారావు ను ఎంపిక చేయడం జరిగింది. ఆటో యూనియన్ సభ్యుల సమస్యలను పరిష్కరించడం కోసం, రహదారి విస్తరణలో భాగంగా ఆటో యూనియన్ సభ్యులు ఆటోలు నిలుపుకోవడానికి ఇబ్బందికరంగా ఉన్న సందర్భంగా సమస్యను శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అచ్యుత రామారావు ఎంపిక పట్ల యూనియన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# అండర్ 17 బాలికల కోకో పోటీలు

**యానం నవంబర్ 20, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం స్థానిక మహాత్మా గాంధీ గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో అండర్ 17 బాలికల కోకో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఫైనల్స్ లో ఫరంపేటలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల, సాయి జూనియర్ కాలేజ్ తలపడ్డాయి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం సాధించగా,సాయి జూనియర్ కాలేజ్ ద్వితీయ స్థానం సాధించింది. విజేతలను విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్,ఏ డి పి సి కమిటీ ప్రభాకర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ గేమ్స్ కన్వీనర్ పాలిక శివ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చంద్రబాబు హైకోర్టు బెయిల్ మంజూరు పట్ల హర్షం

## :మాజీఎమ్మెల్యే పిల్లి దంపతులు

**కాకినాడ రూరల్, నవంబర్ 20 (ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు అయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. ఒక ప్రకటనలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు చంద్రబాబు పాలన కావాలని కోరుకుంటున్నారని, న్యాయం ఎప్పుడూ గెలుస్తుందని అన్నారు. సీఎం జగన్ చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల నుండి మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పక్షాన ప్రజలు మద్దతుగా నిలిచి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు.

# కొబ్బరి రైతులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేలా కొబ్బరి కొనుగోలు..

## ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు..

**అంబాజీపేట, నవంబర్ 20, ప్రభాతవార్త..**



కొబ్బరి రైతులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేలా కొబ్బరి కొనుగోలు చేస్తామని,నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించి కొబ్బరి కొనుగోళ్లు చేస్తామని ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు చెప్పారు. అంబాజీపేట మార్కెట్ యార్డు ఆవరణలో స్థానిక విలేకర్లతో ఆయన సోమవారం మాట్లాడుతూ సెప్టెంబర్ 16నప్రారంభమైన నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంలో ఇంత వరకు సీఎం యాప్ ద్వారాకొనుగోళ్లు నిర్వహించామన్నారు. ఇకపై రైతులకు పూర్తి న్యాయం చేసేందుకుఎస్ఈఎంఎల్ (ఎన్సిడెక్స్ ఈ మార్కెట్ లిమిటెడ్) ఈ సమృద్ధి యాప్ ద్వారా కొబ్బరికొనుగోళ్లును చేస్తారన్నారు. డిశంబర్ నెలాఖరు నాటికి నాఫెడ్ ద్వారా 42,500క్వింటాళ్లు కొనుగోళ్లు లక్ష్యంకాగా ఇంత వరకు 600 క్వింటాళ్ల కొబ్బరి కొనుగోలుచేసామన్నారు. మిల్లింగ్ కోప్రా క్వింటాళ్లుకు రూ.10,860లు, బాల్ కోప్రా


రూ.11.750లకు వచ్చే నెల డిశంబర్ నెలాఖరు వరకు కొనుగోలు చేస్తున్నామన్నారు.జనవరిలో కేంద్రప్రభుత్వం నిర్ణయించిన నూతన ధరల ప్రకారం కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కొబ్బరి తోటలు ఈ క్రాపింగ్ జరగకపోయినప్పటికి రైతుభరోసా కేంద్రాలలో నమోదు చేసిన వివరాల ప్రకారం రైతులకు న్యాయం జరిగేలాకొబ్బరిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. అంబాజీపేట కొబ్బరి కొనుగోలుకేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి రైతులు మిల్లింగ్ కోప్రాను తీసుకువచ్చే రైతులు

ఆయా ప్రాంతాల్లోని రైతులు ఆర్బీకేల్లో వివరాలను నమోదు చేసుకున్న అనంతరంకొనుగోలు చేస్తామన్నారు.

# సమస్యలపై జిల్లా కలెక్టర్ అర్జీలు

**రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయితీ లో రహదారులు, పాఠశాల, అంగన్వాడీ భవనాలు, పీహెచ్ సిలో సమస్యలపై అర్జీలను ఇచ్చినట్లు జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ తెలిపారు. జడ్డంగి నుండి చిన్నయ్యపాలెం, జమ్మిచావిడి మీదుగా సింగంపల్లి తారు రోడ్డు,జడ్డంగి హాస్పటల్లో పలు సమస్యలు, బర్త్ వెయిటంగ్ హాలు, రాబిస్ వ్యాక్సిన్, మందుల బడ్జెట్ పెంచాలని, పీహెచ్ సి చుట్టూ అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలని అర్జీ లో పేర్కొన్నారు.జడ్డంగి చైతన్య నగర్ లో అంగన్వాడీ కేంద్రం నిర్మాణం కోసం, రేవటిపాలెంలో ఎంపీపీ స్కూల్ భవన నిర్మాణం కోసం,నేషనల్ హైవేలో రోడ్డు పక్క ఉన్న ఇల్లు కోల్పోయిన వారికి త్వరగా డబ్బులు వెయ్యాలని, కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు.జడ్డంగి నుండి సింగంపల్లి రహదారి పనులకు డిసెంబర్ మొదటి వారంలో మంజూరు చేస్తామని చెప్పారన్నారు.. అలాగే 516 ఈ జాతీయ రహదారి లో ఇల్లు కోల్పోయిన వారికి 15 రోజుల్లో డబ్బులు ఎకౌంట్లో వేయిస్తామని చెప్పారు. హాస్పటల్ లో మందుల సమస్య లేకుండా చేస్తానని చెప్పారు అన్ని సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వీరమళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు



# శివాలయాలకు పోటెత్తిన భక్తులు

**రౌతులపూడి, నవంబర్ 20( ప్రభాతవార్త ):**

కార్తీక మాసం ప్రారంభమై మొదటి సోమవారం కావడంతో భక్తులు శివాలయాలకు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి శివుడికి అభిషేకాలు చేయుటకు బారులు తీరారు. రౌతులపూడి లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి, శృంగవరం,మెరకచామవారం మధ్య స్వయంభుగా వెలసిన శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు ఆశేషంగా తరలించి అభిషేకాలు గావించారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు పొందారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పండితులు భక్తులను ఆశీర్వదించారు.



# అభివృద్ధికి ఆమడ దూరంలో ముమ్మిడివరప్పాడు

**రావులపాలెం, నవంబరు 20 (ప్రభాతవార్త) :**

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు ధ్వజమెత్తారు. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడులో సోమవారం సాయంత్రం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం చూడం, మతం చూడం, పార్టీ చూడం అని ధాంబికాలు పలికి, మాట తిప్పం మడమ తిప్పం అని గొప్పలు చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారిని దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసిందేమీలేదని అన్నారు. జాతీయ రహదారికి చేరువలో ఉన్న ముమ్మిడివరప్పాడు గ్రామం అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి పరిస్థితి అధ్వానంగా మారినా స్థానిక ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. దీంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. గ్రామంలో మౌలిక వసతులు సైతం సమకూర్చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం ఖాయం అని అధికారంలోకి రాగానే ముమ్మిడివరప్పాడు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చేస్తామని సత్యానందరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, అడపా పార్థసారథి, నూకపెయ్యి రమేష్, అధికారి నాగేశ్వరరావు, యల్లమిల్లి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ కు సాయం అందజేత.

**అమలాపురం,నవంబరు20,ప్రభాతవార్త.**

డిసెంబర్10వ తేదీ నుండి 18 వరకు మలేషియా దేశంలో జరగనున్న ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్ క్లాసిక్ సబ్ జూనియర్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనేందుకు అమలాపురం కు చెందిన బిటెక్ విద్యార్థిని పిల్లి వందన ఎంపికైయ్యారు.ఈపోటీల్లో పాల్గొనేందుకు మలేషియా వెళ్ళనున్న వందనకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించింది.ఈ మేరకు సోమవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో నియోజకవర్గ వైసిపి సీనియర్ యువజన నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణా రావు సునీత దంపతులు వందన కు రూ.25 వేలు చెక్కును అందజేసి తమ ప్రోత్సాహాన్ని తెలిపారు.ఛాంపియన్ షిప్ లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సామాజికవేత్త పచ్చిమాల బాబ్జి,ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కుంచే అర్జున్,పరమట రాజేష్, దోనిపాటి రాంబాబు,పోలినాటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గండేపల్లిలో ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు

**గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 70వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కె.వి.చౌదరి (బాబి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సహకార పతాకాన్ని అధ్యక్షులు కె.వి. చౌదరి(బాబీ), డైరెక్టర్ లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామదాసు సహకార శిక్షణ కేంద్రం డిప్యూటీ రిజిస్టర్ వి. కృష్ణకాంత్ సహకార వారోత్సవాలు ప్రాధాన్యతను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ అధికారి జి.ఎన్.వి.ప్రసాద్,సిఇఓ పి.కనకరాజు, డి.సి.సి బ్యాంక్ మేనేజర్ టి.రాధాకృష్ణ, సూపర్ వైజర్ బాల సుబ్రమణ్యం, సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వం తోనే అభివృద్ధి

**రావులపాలెం, నవంబరు 20(ప్రభాతవార్త) :**

ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జడ్పిటీసీ కుడిపూడి శ్రీనివాస్ కోరారు. సోమవారం గోపాలపురం పంచాయితీ వద్ద ఎపి కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సబ్బితి మోహనరావు సంక్షేమం ప్రగతి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ల రామచంద్రారెడ్డి (రాము) వైస్ ఎంపీపీ గన్నవరపు వెంకట్రావు, కర్రి గోవింద కృష్ణారెడ్డి, ఎంపిటిసి పల్లి ఆశియ్య, కాకి సువర్ణకుమార్, ఎంపిడిఓ జి రాజేంద్రప్రసాద్, ఈఓపిఆర్డీ గంగుల కృష్ణ, కార్యదర్శి మహ్మద్ అన్వర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# యు.టి.ఫ్ జిల్లా కార్యదర్శిగా భూషణం మాస్టర్

**గోకవరం నవంబర్ 20 ప్రభాత వార్త**



గోకవరం మండలం నుండి సీనియర్ ఉపాధ్యాయుడు,రెండుపర్యాయములు గోకవరం మండల యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయులకు విశిష్ట సేవలు అందించిన కొత్తపల్లి నాగభూషణంను యు.టి. ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ లో జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నవయుగ ఫ్రెండ్స్ సర్కిల్ కుటుంబ సభ్యులు ఏ.ఎం.జయ బాబు,పెనుగొండ నాగేశ్వరరావు,కే.దయానంద రాజు,కొల్లపు చిన్నారావు, గొల్ల.డేవిడ్ ప్రభాకర్,అల్లాడి వీర్రాజు,కే.ఆదియ్య పంచాయతీ బిల్ కలెక్టర్ అంబటి అబ్రహం,ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తలారి సూర్య ప్రకాశరావు,ఈసీ మెంబర్ మెప్పెల్లి జయరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు

# అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

## - మాజీ ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట నవంబర్ 20 (ప్రభాత వార్త) :**



అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు డిమాండ్ చేసారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట బస్టాండ్ సెంటర్లో సోమవారం తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు న్యాయపరమైనవని జగన్ ప్రభుత్వం తక్షణమే వాటిని పరిష్కారించి వారికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీలకు టీడీపీ మద్దతుగా ఉంటుందని, అవసరమైతే వారితో కలిసి పోరాటం చేయడానికైనా సిద్దంగా ఉన్నామని సత్యానందరావు తెలిపారు.

# భాష్యం విద్యార్థుల ప్రతిభ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 20 (ప్రభాతవార్త):**

గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో భాష్యం విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్ ఎం లోకేశ్వరరావు తెలిపారు. కథలు, వ్యాసరచన చిత్రలేఖనం పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని తెలిపారు. ఈ విజయం పట్ల ఛాంప్స్ మేడం రమా జ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# మాతృదేశం యొక్క సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలి

**రౌతులపూడి, నవంబర్ 20( ప్రభాతవార్త ):**

ప్రతి ఒక్కరూ తమ మాతృదేశం యొక్క సంస్కృతి, సాంప్రదాయాలనుగౌరవించాలని,విదేశీ సంస్కృతిని విడనాడాలని శ్రీశ్రీ శ్రీ దివ్యానంద సరస్వతి స్వామీజీ అన్నారు. సోమవారంరౌతులపూడి శివాలయం దగ్గర సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమంలోఆయన పాల్గొని ప్రసంగించారు. పరాయి దేశస్తుల పరిపాలనలో హిందూ ధర్మం మసకబారిందని, ఆ మసకను ప్రతి ఒక్కరూ తొలగించాలన్నారు. భాషలు, ప్రాంతాలు, మతాలువేరైనా దేశమంతా ఒకటేనని అలాగే రూపాలు వేరైనా దేవుళ్ళందరూ ఒకటేనని పోల్చి చెప్పారు. అనంతరంవివిధ గ్రామాల నుండి విచ్చేసినహైందవ సమూహంతోఆధ్యాత్మిక కళలను ప్రదర్శించారు. కనకదుర్గమ్మ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారకప్రడాల రఘు, సబ్ డివిజన్ ధర్మప్రచారక్ పంపన బోయిన వరహాలు, కొరప్రోలు శ్రీనుగురుస్వామితదితరులు పాల్గొన్నారు.



# పనిచేసే నాయకుడు జగనన్న..

## పని చేయించుకునే సత్తా మనలో ఉండాలి

## -మాజీ మంత్రి తోట నరసింహం





**గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త):**

పనిచేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయనతో పని చేయించుకునే సత్తా మనలో ఉండాలని అప్పుడే రాష్ట్రంతో పాటు నియోజకవర్గం అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవవచ్చునని మాజీ మంత్రి తోట నరసింహ అన్నారు. గండేపల్లి మండలం సింగరం పాలెం లో కోర్పు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యధికంగా గృహ నిర్మాణ పథకంలో వ్యక్తిగతంగా ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా దేశంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు అత్యధికంగా చేయించి అవార్డు కూడా తీసుకోవడం జరిగిందని, పుష్కర ఎత్తిపోతల పథకం పై అదనపు లిఫ్ట లు మంజూరు చేయించడం జరిగిందని,పుంత రోడ్లను పంట పొలాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేయడం జరిగిందని, డిగ్రీ కళాశాల,ఫైర్ స్టేషన్ తదితర అనేక అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు.తన అనారోగ్య దృష్ట్యా నియోజకవర్గానికి కొన్ని సంవత్సరాలు దూరంగా ఉన్నా ప్రజల మనసుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడం జరిగిందని ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించిన వాడే నాయకుడని నరసింహ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తోట రాంజీ, రామకుర్తి మూర్తి, అత్తులూరి సాయిబాబు, గఫూర్, రీజినల్ ఎస్.సి సెల్ కో ఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు,తోట అయ్యన్న,తులా రాము తదితరులు పాల్గొన్నారు.

# దళిత శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**పి.గన్నవరం (అంబాజీపేట) నవంబర్ 20, ప్రభాతవార్త..**



వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ దళిత శంఖారావం పూరిస్తున్నామని, ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ పరిధిలోని టిడిపి జనసేన పార్టీల దళిత నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావులు పిలుపునిచ్చారు. పి గన్నవరంలో స్థానిక విలేకరులతో వీరు మంగళవారం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో దళితులపై ఎన్నో దారుణాలకు ఒడిగట్టిందని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠ%శీ% చెప్పేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించే దళిత శంఖారావం కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, టిడిపి, జనసేన పార్టీలోని దళితులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో గంటి హరీష్ మాధుర్, చిన్నం బాల విజయరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మందపాటి కిరణ్ కుమార్, జాలెం సుబ్బారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, బొండాడ నాగమణి, చిట్టుగుళ్ళ కిషోర్, పెదపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు

## -కలెక్టర్ డా. కృతికాశుక్లా

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 20 (ప్రభాతవార్త):**



ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సోమవారం జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఈట్ల కిషోర్, కాకినాడ పట్టణం తహసీల్దార్ పీవీ సీతాపతిరావు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం, అగ్నిమాపక సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# చంద్రబాబుకు బెయిల్ పై సంబరాలు

## మాజీ మేయర్.సుంకర పావని

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్,20 (ప్రభాతవార్త):**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబు హై కోర్టు లో బెయిల్ మంజూరు కావడంతో మాజీ మేయర్,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయకత్వం వర్ధిలాలని నినాదాలు చేస్తు ,చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ"సత్యమేవ జయతే " సత్యం ఎప్పుడు గెలుస్తుందని సుంకర పావని ఆనందాన్ని వ్యక్తంచేశారు.ఈ రోజు హై కోర్టు లో బెయిల్ మంజూరు ఐన సంధర్భంగా చంద్రబాబు త్వరలో సుప్రీం కోర్ట్ లో కేసు స్క్వాష్ చేయ్యటమవుతుందని, జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు పై పెట్టిన అక్రమకేసులు అన్నిటినుండి కడిగిన ముత్యం లా బైటకు వస్తారని పావని పేర్కొన్నారు.



# చెత్త సేకరణ ట్రాక్టర్ ప్రారంభించిన మాజీ మంత్రి నరసింహ

**గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం రామయ్య పాలెం లో రౌతు సత్తిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెత్త సేకరణ ట్రాక్టర్ ను మాజీ మంత్రి తోట నరసింహం ప్రారంభించారు. గ్రామంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ఉంటుందని దాని వలన గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తాను తన సొంత నిధులతో గ్రామంలోని చెత్తను తరలించేందుకు ట్రాక్టర్ ను ఏర్పాటు చేసినట్లు రౌతు సత్తిబాబు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ సత్తిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, రామకుర్తి మూర్తి, ఒబిణ్ణి సత్యనారాయణ,పరిమి వెంకటేశ్వరరావు, తారకం తదితరులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామకం కింద నలుగురికి ఉద్యోగాలు

## -నియామక పత్రాలు అందించిన కలెక్టర్ కృత్తికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 20 (ప్రభాతవార్త):**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన నలుగురి ఉద్యోగుల కుటుంబీకులకు సోమవారం కలెక్టరేట్ లో జరిగిన జేకేసీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద ముగ్గురికి జూనియర్ సహాయకులుగా, ఒకరికి ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఉద్యోగం పొందిన అభ్యర్థులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.



# ఆంధ్ర శబరిమలై కు పాదయాత్రగా వచ్చిన భక్తులు

**శంఖవరం నవంబర్ 20 ప్రభాతవార్త**

శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం ప్రారంభమైందంటే ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయి దీనిలో భాగంగానే పలువురు భక్తులు తమ ముక్కులను తీర్చుకోవడం కూడా జరుగుతుంది మండలంలోని సిద్ధి పుణ్యక్షేత్రంలో కొలువైన ఆంధ్ర శబరిమలై ఆలయానికి కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని పలు గ్రామాల నుండి భక్తులు చెక్కపల్లి కోటేశ్వరరావు బృందం, స్వాములు సత్యదేవునీ మాలదారులు ఆంధ్ర శబరిమలై చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు స్వామివారి దర్శనానికి విచ్చేసిన పాదయాత్ర బృందానికి ఆలయ చైర్మన్ కూసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్తీక మాసం కావడంతో ప్రతి బుధవారం స్వామివారికి విశేషాలు అలంకరణ చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రముఖ దినాల్లో స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొని స్వామివారి దర్శించుకోవాలని ఆయన కోరారు



# అంగన్వాడీల హామీలను అమలు చేయాలి

**అమలాపురం,నవంబర్ 20, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కృష్ణవేణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక సందర్భాల్లో శాసన మండలిలో అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశామని ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతానని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలు మాటే ఎత్తట్లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం చేయమని వెళితే పోలీసులను అడ్డుగా పెట్టుకొని ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆమె అన్నారు.అనేక రాష్ట్రాల్లో అంగన్వాడీలకు పెన్షన్ గ్రాడ్యుటి ఇస్తామని హామీ ఇచ్చారని, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతుందని ఎద్దేవా చేశారు.అలాగే గర్భిణీలకు బాలింతలకు ప్రతినెల పౌష్టికాహారం అందించే వారికి ఫేస్ యాప్ పెట్టడం వల్ల గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సెంటర్ కు నెలకు



నాలుగు సార్లు రావడం జరుగుతుందని వారికి ఇబ్బంది గురవుతున్నారని తక్షణం ఫేస్ యాప్ రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మినీ వర్కర్లని మెయిన్ వర్కర్లను మార్చాలని నాణ్యమైన సెల్ ఫోన్ ఇవ్వాలని అర్హులైన వాళ్లందరికీ ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కె.విజయ,పి.అమూల్య,మణి మాల,రుక్మిణి, దైవ కృప తదితరులు పాల్గొన్నారు.

# "భారత్ కో జానో" క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

**తుని(శంఖవరం) నవంబర్ 20 ప్రభాత వార్త**

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గౌతమి లైబ్రరీ, రాజమహేంద్రవరములో ఆదివారం నాడు నిర్వహించిన ప్రాంత్ స్థాయి "భారత్ కో జానో" క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. జూనియర్స్ విభాగంలో అజితేష్ త్రిపాఠీ, 8 వ తరగతి మరియు గణేష్ పార్థు, 7 వ తరగతి ప్రథమ బహుమతి సాధించి ఈనెల 26వ తారీఖున విశాఖపట్నంలో జరగబోయే రీజనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సీనియర్స్ విభాగంలో 10 వ తరగతి విద్యార్థినులు ఆర్. లలిత శరణ్య, ఇ. హర్షిత ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొవ్వూరు ఆర్డీవో ఎస్. మల్లిబాబు గారు మాట్లాడుతూ విద్యార్థుల మేధాసంపత్తికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఇక్కడ పాల్గొన్న ప్రతి విద్యార్థి చక్కని ప్రతిభ కనబరిచారని, అదేవిధంగా రీజనల్ స్థాయి పోటీలలో కూడా ఇదే ప్రతిభ కొనసాగించి బహుమతులు పొందాలని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి. వి. ఎస్. మూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



# శ్రీవాగ్దేవి విద్యార్థులచే సైన్స్ ప్రయోగాలు

**అమలాపురం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త**

అమలాపురం పట్టణం లో ప్రముఖ శ్రీ వాగ్దేవి పాఠశాలలో రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కృష్ణసాయి చే సైన్స్ ప్రయోగకృత్యాల నిర్వహణా విధానం మరియు మెళకువల్ని వివరించే కార్యక్రమం నిర్వహించడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ప్రతి పాఠ్యాంశంలో వచ్చే ప్రతి ప్రయోగకృత్యాన్ని విద్యార్థులతో చేయిస్తూ, వాటిలో ఇమిడిఉన్న మెళకువల్ని వివరిస్తూ ఎంతో ప్రభావవంతమైన పరిజ్ఞానాన్ని అందిస్తూ సందేహాల్ని నివృత్తి చేస్తూ ఆద్యంతం ఆసక్తికరంగా ఈకార్యక్రమం కొనసాగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ చదవడం వలన కలిగే పరిజ్ఞానం కంటే ప్రయోగకృత్యాల్ని స్వయంగా నిర్వహిస్తూ, పరీక్షల్లో ఒత్తిడి లేకుండా సులభంగా సమాధానాలు వ్రాయడానికి ఈ ప్రయోగకృత్యాల లైవ్ సెషన్స్ ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. డైరెక్టర్ పరసా భరత్ మాట్లాడుతూప్రతి విద్యార్థిలో ప్రయోగ పరిజ్ఞానం పెంపొందించడం ద్వారా సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, విషయావగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు..ఈ సందర్భంగా శ్రీ కృష్ణసాయి మాట్లాడుతూ సైన్స్ సబ్జెక్టును ప్రయోగాత్మకంగా భోధించడం ద్వారా ప్రతి విద్యార్థికి సైన్సు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి.సుబ్రహ్మణ్యం మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతీ పాఠశాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి.

## - ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి.

**ఆత్రేయపురం, నవంబర్ 20( ప్రభాతవార్త )**

రాబోయే విద్యా సంవత్సరం 2024-2025 కు సంబంధించి ప్రతి పాఠశాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, బడ్జెట్ సిద్ధం చేయాల్సిందిగా ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి ఆదేశించారు. ఆమెఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు గుర్తించి, బడ్జెట్ తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పి. వరప్రసాదరావు, పి సాహెబ్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, జ్ఞానేశ్వరి, ఎస్ వి ఎస్ ప్రసాద్, ఏం రాంబాబుతదితరులు పాల్గొన్నారు. -ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ 2023.

ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆడదాం ఆంధ్ర టోర్నమెంట్ పై సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ ఈ టోర్నమెంటు డిసెంబర్ 15 నుంచి ప్రారంభమవుతుందని, 15 సంవత్సరాల నిండిన ఎవరైనా ఆటలలో పాల్గొనవచ్చని అన్నారు. సచివాలయ సిబ్బంది, స్పోర్ట్స్ వాలంటీర్లుకు పోటీలు నిర్వహణకు కబడ్డీ, కోకో, క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఈవో పి ఆర్ ఎన్ ఆర్ డి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖఅధికారి పి. వర ప్రసాదరావు, మండల పరిషత్ ఏవో టీవీ సురేంద్ర రెడ్డి, పీఈటీలు రవిరాజు, సుబ్బారావు, సల్మాన్, శోభారాణి, మంగా లక్ష్మి, శ్రీనివాసులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది , స్పోర్ట్స్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసే నాయకుడు సీఎం జగన్

## -ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త):**

రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయననే మరోసారి సీఎం గా కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి లో వైఎస్ఆర్ సీపీ నాయకులు దొమ్మా శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు సీఎం గా జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే చంటిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామానికి సుమారు 50 కోట్ల రూపాయల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే ప్రతి ఒక్కరూ మరొక్కసారి జగన్ను ఆదరించాలని అదేవిధంగా జగ్గంపేట ఎమ్మెల్యేగా తనను ఆదరించాలని కోరారు. అనంతరం ఇంటింటా తిరిగి జగన్ సంక్షేమ పథకాలు ఏ కుటుంబానికి ఎన్నెన్ని అందాయి అనే దానిపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు బిట్రా గిరిబాబు,కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కేతిన బాబి, బలిరెడ్డి గంగరాజు వరలక్ష్మి వివిధ శాఖల అధికారులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతీ పేద వానికి ఇల్లు ఉండాలన్నదే జగన్ ఆశయం.... కొండేటి.

**మామిడికుదురు.నవంబర్20 ప్రభాతవార్త.**

ప్రతీ పేదవానికి స్వంత ఇల్లు ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు.మండలం లోని బి.దొడ్డవరం గ్రామంలో సోమవారం 27.40 పెరుగులంకను 84 మంది ఎస్సీ లబ్ధిదారులకు సోమవారం సాయంత్రం ఐదేళ్ళ లీజు పట్టాలుగా అందించారు. గతంలో ఏడాదికి లీజుకు ఇచ్చే భూములను ఐదేళ్లకు లీజుకు ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము, జడ్పిటీసీ కశిరెడ్డి ఆంజనేయులు,సర్పంచ్ చెల్లుబోయిన రామ శివ సుబ్రహ్మణ్యం,ఎంపీటీసీ వాసంశెట్టి వెంకట రమణ,పిఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, ఎఎంసీ వైస్ చైర్మన్ కొమ్ముల సత్యామణి,పార్టీ నాయకులు కుసుమ శ్రీధర్,యూవివి సత్యనారాయణ,తులా గోపాలకృష్ణ,కేదారిశెట్టి మల్లి,జోగి రామకృష్ణ,తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# మృత్యుంజయునికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేకాలంకారాలు



**శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించేవారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 30వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ రామారావు, పర్యవేక్షించారు.ఆలయంలో రికార్డు స్థాయంలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 194 మందిని అనుమతించారు.దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు.



# స్వర్ణమ్మ హారతి ఉత్సవాల పనుల పరిశీలన

## - డిసెంబర్ 12 స్వర్ణమ్మకు హారతులు

**శ్రీకాళహస్తి, నవంబర్ 20 ప్రభాతవార్త** కార్తీకమాసం పవిత్రమైంది. శివకేశవులకు ప్రీతిపాత్రం. ఈనేపథ్యంలో ప్రతి ఏడాది దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంకు ఆనుకుని ఉన్న పవిత్ర స్వర్ణముఃనదికి కార్తీకమాసంలో ప్రతి ఏడాది హారతులివ్వడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో ఈఏడాది కూడా స్వర్ణమ్మహారతులకు ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పనులను పరిశీలించి పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ఈఈ నూతకరత్నంతో కలసి పనులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత వైభవంగా 40 నుంచి 50 అండుగులతో ఐదు సార్లు నదీహారతులు ఇచ్చేందుకు అనుగుణంగా శాశ్వతవేదిక ఏర్పాటు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈవేదిక ద్వారా స్వర్ణమ్మ మహాహారతిని సామాన్యభక్తులు వీక్షించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ అధికారులను కోరారు. నేటి నుంచి జెసిబి సాయంలో ప్రాంగణం మొత్తం పరిశుభ్రం చేసి పనులను ప్రారంభిస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని సని న్నిధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలకు స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రంలో భాగంగా రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచేచ్చసినపుడు ఇక్కడి స్వర్ణముః నదిలో ' కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాల్ని చేపట్టారు. ఇదో మహా ఉత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్వర్ణముః నదికి నీళ్ళు కూడా వచ్చాయి. అంతేకాక రెండేళ్ళ క్రితం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించిన మేరకు స్వర్ణముః ఆధునీకరణ పనులు చక చకా సాగుతున్నాయి.

# ఇసుక,మద్యం,మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని పురందేశ్వరి కలగనడం హాస్యాస్పదం: విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:** అవినీతికేసులో ముద్దాయి చంద్రబాబుని వెనకేసుకొచ్చే పురధేశ్వరిగారు ఇసుక, మద్యం, మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని కలగనడం హాస్యాస్పదం అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ప్రజలంతా ఒకలా అనుకుంటే, పురందేశ్వరిగారు ఇంకోలా భ్రమపడుతుంటారని,ప్రభుత్వంపై నిందలేసే ముందు మీరు మీ భర్త, మీ కుమారుడు ఎంత నిజాయితీపరులో ఆలోచించుకోవాలని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.-పురందేశ్వరిగారు మీరు ఇసుకర్యాంప్స్, వైన్‌షాప్ స్ కి వెళ్తుంటే కనీసం నలుగురు బిజెపి నాయకులైనా మీతోవస్తున్నారా? మీరు ఏ పార్టీకోసం పని చేస్తున్నారో బిజెపి నాయకులకే కాదు, ఆ పార్టీ క్యాడర్‌కు తెలుసు. మీకుసపోర్ట్‌గా టిడిపి వారు మాత్రమే మైకుల ముందుక వస్తున్నారు. తరచుగా పార్టీలు మారే మీరు ఇప్పటికైనా ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకే పనిచేయండని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిసలహా ఇచ్చారు.

# తప్పుడు కేసులు నిలబడవు

## సిఐడి బుకాయింపులు సిగ్గుచేటు

## మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తమ అధినేత చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావటం సంతోషకరమని తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు వ్యాఖ్యానించారు. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఎపి సిఐడి మానుకోవాలన్నారు. జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం ఇప్పటికే సిఐడి తప్పుడు కేసులు బుకాయించటం సిగ్గుచేటన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సిఎం చంద్రబాబు 53 రోజులు జైలులో ఉండటం దురదృష్టకరం అన్నారు.. తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు భారతదేశ , మరియు వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారందరూ కూడ వారి యొక్క సంఘీభావాన్ని తెలియజేశారన్నారు. నిరసనలు, ఆందోళనలు చేశారన్నారు. ఒక్కనాయకుడిని అరెస్టు చేస్తే ప్రజల్లో ఆందోళన, ఆగ్రహావేశాలను ఎపుడూ లేనవిధంగా చూశామని, అన్యాయంగా తమ నాయకుడు చంద్రబాబును జైలులో ఉన్నారు అనే బాధ కసి మాలో ఉన్నాయన్నారు.. ఇవాళ రెగ్యులర్ బెయిల్ వచ్చిందని, మేమేమీ పొంగిపోవటం లేదని మిగిలిన కేసుల్లో కూడ బెయిల్ వస్తుందన్నారు. జగన్‌రెడ్డి తన బినామీల ద్వారా లిక్కర్ వ్యాపారం చేస్తూ సాయంత్రానికి తాడేపల్లి ప్యాలెస్‌కు కోట్లు వెళుతున్నాయని, ఇసుక ద్వారా దాదాపు 40వేల కోట్ల అవినీతి జరిగిందని మేము ఆధారాలతోచూపించామన్నారు. 15 నెలలు జైల్లో ఉండి 12 చార్జిషీట్లను జగన్‌మోహన్‌రెడ్డి ఎదుర్కొంటూ ఉండగా, చంద్రబాబు ఏ మరకలేకుండా ఉన్నారన్నారు. ఆయనకు కూడ ఏదో ఒక మరక అంటిస్తే ప్రజల్లో పలచన చేయాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదన్నారు. ప్రజలందరూ అర్ధంచేసుకున్నారని, ఈ సిఎం జగన్ పెట్టిన కేసులన్నీ కూడ తప్పుడు కేసులు అని తెలుసు కున్నారన్నారు.

# ప్రజల సొమ్ముతో జగన్‌రెడ్డి విలాస జీవితం

## రూ.433 కోట్లతో రుషికొండపై భారీ ప్యాలెస్ నిర్మాణం

## రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపాల్సిన సిఎం ప్రజల సొమ్ముతో విలాసాలు - ఎపిలోనే చూస్తున్నాం

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి చినరాజప్ప



**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడపాల్సిన సిఎం ...ప్రజల సొమ్ముతో విలాస వంతమైన జీవితం గడపటం ఈ రాష్ట్రంలోనే చూస్తున్నామని ,ప్రకృతి వనరుల దోపిడీపై జగన్‌రెడ్డికి ఉన్న మోజు ఇంకా తీరలేదని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆరోపించారు.. సోమవారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు.. సిఎం జగన్ తన దోపిడీని మరింత యధేచ్ఛగా కొనసాగఇదంచటానికి ఆయన విశాఖలో మకాం పెట్టబోతున్నారని అన్నారు. ప్రజారాజధాని అమరావతిని విధ్వంసం చేసిన జగన్‌రెడ్డి, మూడు రాజధానుల నాటకమాడి చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండాచేశారన్నారు. మూడు రాజధానుల ముసుగులో తన పార్టీ వారితోరాష్ట్ర వ్యాప్తంగా భూకబ్జాలు చేయించిన జగన్‌రెడ్డి, తన దోపిడీని ఇకపై విశాఖ కేంద్రంగా కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చారన్నారు. ఆ క్రమంలోనే విశాఖలోని రుషికొండపై రూ.433 కోట్లతో విలాస వంతమైన భారీ భవనాన్ని నిర్మింపజేస్తున్నారన్నారు.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవటంతో రాష్ట్రంలో ఎవరూ రోడ్లు వేయటానికి, మరమ్మతులు చేయటానికి ముందుక రావటం లేదన్నారు. మరోపక్క ఆరోగ్యశ్రీ బిల్లులు తాలూకా బకాయిలు ఆసుపత్రులకు దాదాపు రూ.వెయ్యికోట్ల వరకు బకాయి పెట్టంతోపేదలకు వైద్యసేవలు నిలిచిపోయే పరిస్థితి ఉందన్నారు.. ఇలా రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చే అనేక రకాల చెల్లింపులు పక్కన పెట్టిన సిఎం తన విలాసాలకోసం ఏకంగా రూ.450 కోట్ల వరకు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయటానికి సిద్ధమవ్వటం నిజంగా బాధాకరం అన్నారు. రుషికొండపై జగన్‌రెడ్డి నిర్మింపజేస్తున్న భారీ రాజభవన నిర్మాణ బిల్లుల వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టకపోవటంపై న్యాయస్థానాలు ఆగ్రహం వ్యక్తం చేశాయని చినరాజప్ప తెలిపారు.. పర్యాటక ప్రదేశమైన రిషికొండను తన నివాసానికి అనుకూలంగా జగన్‌రెడినడ మార్చుకోవటం ముమ్మాటికీ చట్టవిరుద్ధమని అన్నారు. అలాగే రుషికొండపై తన విలాస జీవనం కోసం సిఎం నిర్మించుకుంటున్న రాజభవనం నిర్మాణానికి సంబంధించిన సమాచారాన్ని, ప్రజలముందు పెట్టకుండా దాచిపెడుతున్నారని అన్నారు.

# కడపలోని ప్రతి గడప గర్వపడేలా జగన్ పరిపాలన

## - మైదుకూరులో పండుగలా సామాజిక బస్సుయాత్ర

**మైదుకూరు,నవంబర్ 20ప్రభాతవార్త:** కడప జిల్లాలోని ప్రతి గడప గర్వపడేలా ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన చేయగా నేడు అదే స్ఫూర్తితో ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తున్నాడని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి విడుదల రజిని తెలిపారు. ఇంత గొప్ప నాయకుడిని అందించినందుకు ఈ జిల్లాకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. సాధికార బస్సు యాత్ర ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారంచేడితే తండ్రి బాటలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రారంభించారన్నారు. సోమవారం మైదుకూరు పట్టణంలో వైఎస్ఆర్‌సిపి నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర పండుగలా జరిగింది. నియోజకవర్గంలోని చాపాడు, మైదుకూరు, ఖాజీపేట,బి.మఠం, దువ్వూరు, మైదుకూరు మున్సిపాల్టీల నుండి వేలాదిమంది ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలతో బాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వైఎస్ఆర్‌సిపి అభిమానులు, ప్రజా ప్రతినిధులు మైదుకూరు పట్టణా నికి చేరుకున్నారు. ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సారధ్యంలో నిర్వహించిన సాధికార సామాజిక బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు, అభిమా నులు, ప్రజా ప్రతినిధులు జైజగన్, జైజైజగన్ అంటూ నినదించారు. మైదుకూరు మున్సిపాల్టీలో నంద్యాలరోడ్డులో కెవిఆర్ కళ్యాణమండపం నుండి ప్రారంభమైన బస్సు యాత్ర సుమారు 3కిలోమీటర్లు పాలకులు, కార్యకర్తలు,ప్రజలు వైఎస్ఆర్‌సిపి జెండా లతో కళకళలాడుతూ డప్పువాయిద్యాలతో కోలాట లతో స్వాగతం పలుకుతూ ప్రొద్దుటూరురోడ్డులోని రాయల్‌కూడలిలో సభావేదిక వద్దకు చేరింది. జనం పెద్ద ఎత్తున రావడం సంతోషంగా ఉందన్నారు.

# నిజం గెలిచింది న్యాయం నిలిచింది

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త** నిజం గెలిచింది...న్యాయం నిలిచింది టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బెయిల్ మంజూరు కావడం హర్షణీయమని మాజీ మంత్రి,ఉత్తర నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్ మంజూరు అంశం సర్వసాధారణమైన రాజ్యాంగ హక్కు..ఇప్పటికే ఇది కాలాతీతం అయ్యిందన్నారు. లక్షలాది మంది ప్రజల ఆశలు ఫలించాయన్నారు. రేయింబవళ్ళు ప్రజల కోసమే పరితపించే ప్రజా నేతకు పూర్తిస్థాయిలో బెయిల్ రావడం ఇదే ప్రజా గెలుపునకు మొదటి సంకేతం..మరియు ఆంధ్ర రాష్ట్రానికి శుభసూచికమన్నారు.

# పనిచేసే నాయకుడు జగనన్న పనిచేయించుకునే సత్తా మనలో ఉండాలి

## - మాజీ మంత్రి తోట నరసింహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి నవంబర్ 20, ప్రభాతవార్త :** పనిచేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఆయనతో పని చేయించుకునే సత్తా మనలో ఉండాలని అప్పుడే రాష్ట్రంతో పాటు నియోజకవర్గం అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవవచ్చునని మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సింగరంపాలెంలో కోర్పు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యధికంగా గృహ నిర్మాణ పథకంలో వ్యక్తిగతంగా ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా దేశంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు అత్యధికంగా చేయించి అవార్డు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకంపై అదనపు లిఫ్టులు మంజూరు చేయించామన్నారు.

# విజ్ఞాన సమపార్జనకు గ్రంథాలయాలు ఆలవాలం


## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలలకు జ్ఞాపికలు బహూకరించిన ఎమ్మెల్యే ఉదయభాను.

**జగ్గయ్యపేట, నవంబర్ 20, ప్రభాతవార్త** గ్రంథాలయాలు విజ్ఞాన సమపార్జనకు ఆలవాలంగా నిలుస్తాయని, నిరుద్యోగ యువత గ్రంథాలయాల్లోని పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలను వినియోగించుకోవాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో సోమవారం జరిగిన 56వ గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. పలు పోటీల్లో పాల్గొన్న చిన్నారులను ప్రోత్సహిస్తూ జా ్ఞపికలు బహూకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, గ్రంథాలయాలను వినియోగించుకునే వారు తమ భవితకు ఉన్నత స్థాయికి అవసరమైన విజ్ఞానాన్ని పొంద వచ్చునని అన్నారు. వారోత్సవాల సందర్భంగా సాహితీ, వ్యాసరచన, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స, ముగ్గుల పోటీలు, పుస్తక ప్రదర్శనాది కార్యక్రమాలను స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్నారని గ్రంథాయాధికారిని, సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీచైర్మన్ కృష్ణ, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ, బిడిసి నాగమల్లిక, సత్యవతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వైభవంతో పులకించిన శ్రీశైలక్షేత్రం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్20,ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్యక్షేత్రం కార్తిక వైభవంతో భక్తిపారవశ్యంతో శ్రీశైల క్షేత్రం పులకించింది.కార్తికమాసంలో మొదటి సోమవారం రోజున భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు.ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది.క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు బక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు.భక్తులు వేకుజామునసే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు. దర్శనం ఏర్పాట్లు:-కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు,కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది.భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.కార్యనిర్వహణాదికారి పెద్దిరాజు ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లును,ఆర్జిత క్యూలైన్లు ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువ జామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దిరోజులలో గర్బాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించబడుతున్నాయి.

# ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయండి : సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చేపట్టిన ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్.జవహర్‌రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడలోని తన నివాస బంగ్లాలో అధికారులతో సమావేశం అయిన రాష్ట్రంలో జరుగుతున్న 11 ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల పనుల ప్రగతిని సమీక్షించారు. పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్‌అండ్‌బి, పురపాలక పట్టణాభివృద్ధి, జలవనరులు, పాఠశాల విద్య,
పరిశ్రమలు, ఆరోగ్యశాఖకు సంబందించిన రూ.27,259. 52కోట్ల ఖర్చుతో చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు రూ.5996.97కోట్ల విలువైన పనులను మాత్రమే నిర్వహించటం జరిగిందన్నారు. మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈప్రాజెక్టులకు రాష్ట్రవాటాతోపాటు లోన్ కాంపోనెంటును కూడా సమకూర్చుకోవటం జరిగిందన్నారు.

# కార్తీక స్నానాలకు తరలివచ్చిన భక్తజనం



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 20, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భక్తులు కార్తీకమాసం సోమవారం సందర్భంగా కృష్ణానది స్నానాలకు పెద్దఎత్తున తరలివచ్చారు. పవిత్ర సా న్నాలు ఆచరించిన పిదప దుర్గమ్మను దర్శించుకోడానికి బారులు తీరారు. దుర్గాఘాట్‌లో భక్తులకు స్నానాలాచరించటానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ముందుగా పవిత్ర కృష్ణవేణి మాతకు పూజాదికాలను ఆలయ పండితులు నిర్వహించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల సన్నిథిలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదన లందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం ఉదయం 8 గంటల నుండి లెక్కిస్తామని ఇఒ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. మహామండపంలోని 6 వ అంతస్తులో ఈ లెక్కింపులు నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మను సోమవారం నాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసాద్ రావు దంపతులు దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పి రాజన్న దొర సతీసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.


# సిగ్గుతో తలదించుకుంటున్న వైఎస్సార్సీ నేతలు

## - టిడిపి నేత వర్ల రామయ్య

**అమరావతి, నవంబర్ 20, ప్రభాతవార్త** ప్రతినిధి: ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని, అబద్ధం పాతవేయబడుతుందనేది చంద్రబాబుకు బెయిల్ మంజూరులో నిజమైందని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. సోమవారం ఆయన టిడిపి జాతీయ కార్యాయంలో మీడియాతో మాట్లాడారు.. ఎపి హైకోర్టు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వటం హర్షదాయకం అన్నారు. కోర్టు బెయిల్ ఇస్తూ చేసిన కామెంట్లు చూసి సిఐడి చీఫ్ సంజయ్ సిగ్గుతో తలదించుకోవాలన్నారు. ఫండ్స్ రిలీజ్ చేయమనటం నేరం చేసినట్టు కాదు అని కోర్టు చెప్పిందనాననరు.. ఎక్కడైనా సిఎం ఫండ్స్ ఇవ్వొద్దని చెబుతారా? అని కోర్టే ప్రశ్నించిందనాననరు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పమన్నారని సిఐడి చీఫ్ చెబితే కోర్టు అంగీకరించదు అని అన్నారు.. కోర్టు దర్యాప్తు అధికారిని ఆ చెంప, ఈ చెంప వాయించిందన్నారు.. పేరుకే దర్యాప్తు అధికారి ధనుంజయరెడ్డి అని,కానీ అంతా చేసింది సిఐడి చీఫ్ సంజయ్ అని అన్నారు.. సిఐడి చీఫ్ ఎందుకిలా తప్పుచేయాల్సి వచ్చింది;? ఎందుకు సిఐడి చీఫ్ సంజయ్, జగన్‌రెడ్డి ఏం చెబితే అది చేస్తున్నారు. సబ్ కాంట్రాక్టర్లు, వేరేవారు చేసింది చంద్రబాబుకు ఆపాదించటానికి వీలులేదని క్లియర్‌గా జడ్జిమెంట్‌లో చెప్పటం జరిగిందన్నారు.. వీటికి జగన్‌రెడ్డితోపాటు వైకాపా నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. సబ్ కాంట్రాక్టర్లు, డీవియేట్ చేశారనటానికి చంద్రబాబుకు ఏం సంబంధం ఉందన్నారు.. కోర్టు బెయిల్ ఇస్తూ చేసిన కామెంట్స్ అధికార యంత్రాంగం కూడ డీవియేట్ అయిందని చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చినట్టుగా సాక్ష్యాలు లేవని తేల్చి చెప్పిందన్నారు. వీటన్నింటిని బట్టి చూస్తుంటే దర్యాప్తు అధికారులు దిక్కుమాలిన దర్యాప్తు చేస్తున్నారని అన్పిస్తోందన్నారు. వీటికి జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇది తప్పుడు కేసు అని అర్థమవుతోందని, హైకోర్టు చేసిన కామెంట్ విని వైకాపా నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతు న్నాయని అన్నారు. హైకోర్టు కామెంట్‌తో వైకాపా నాయకులు సిగ్గుతో తలదించుకుంటున్నారన్నారు.

# కార్తీకదీపం సర్వశ్రేష్టం

## - కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీతీర్థస్వామి



తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందని, కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని స్వామివారిని ప్రార్థించి నట్లు కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానందభారతీతీర్థస్వామి ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలోనిమైదానంలో 2వేలమందితో కార్తీకదీపోత్సవాలు నిర్వహించారు. టిటిడి ఈ దీపోత్సవాలను వెలిగించడం వల్ల సర్వశ్రేష్టమని అన్నారు. ఈ దీపోత్సవం మనందరిలో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలన్నారు. సోమవారం కార్తీకదీపోత్సవంలో టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకు లపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వర రావు, డిఎల్ఓ వీరరాజు, పిఆర్ఒ డాక్టర్‌తలారి రవి ,భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతిలో క్రికెట్ అభిమాని మృతి

**తిరుపతిరూరల్, నవంబర్20 ప్రభాతవార్త:** ఇండియా - ఆస్ట్రేలియా వరల్ట్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా ఓడిపోయిందని ఓ క్రికెట్ అభిమాని మృతి చెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాలు మేరకు.....తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన జ్యోతీష్ కుమార్ యాదవ్ (35) క్రికెట్ వీరాభిమాని. ఇతను సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా బెంగళూరులో విధులు నిర్వర్తిస్తున్నాడు. దీపావళి సెలవుల నిమిత్తం సొంత ఊరికి వచ్చాడు. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన వరల్ట్ కప్ మ్యాచ్‌ను టివి చూస్తూ. ఆస్ట్రేలియా చేతిలో ఇండియా ఓడిపోవడంతో, జీర్ణించుకోలేక హఠాత్తుగా గుండె నొప్పి రావడంతో హుటాహుటీన కుటుంబసభ్యులు తిరుపతి రుయా హాస్పిటల్‌కు తీసుకెళ్ళుతుండగా మార్గమధ్యలలో మృతి చెందారు. యుక్త వయస్సులో ఆకారణంగా మృతి చెందడంతో దుర్గసముద్రం ప్రజలు దిగ్భ్రాంతికి గురైయ్యారు. ఉన్నత భవిష్యత్ ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీరు హఠత్తు మరణం కలిచివేసిందని ప్రజలు వాపోయారు.

**జ్యోతీష్ కుమార్ మృతికి నివాళులర్పించిన తుడ చైర్మెన్**

జ్యోతీష్ కుమార్ యాదవ్ ఆకాల మృతి బాధాకరమని తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం జ్యోతీష్ కుమార్ భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు.

# ఉపాధి కోర్సుల్లో మహిళలకు శిక్షణ



**పేద, మధ్యతరగతి మహిళలు సొంతంగా ఎదగాలనే ఆశ ఆమెది. తొమ్మిదేళ్ల వయసులోనే తల్లి పడిన ఇబ్బందుల్ని చూసింది. ఆ కష్టం ఇంకెవరికి రాకూడదనే లక్ష్యంతో స్వయం ఉపాధి కోర్సుల్లో మహిళలకు శిక్షణనిస్తోంది రాజమేంద్రవరానికి చెందిన లద్ధిక నాగవరలక్ష్మి..**

పుట్టింట్లో నాన్న.. అత్తారింట్లో భర్త ఆడాళ్లకి అన్నీ సమకూర్చి ఊరుకుంటారు. ఆ ఇద్దరి తోడూ లేనివారి సంగతేంటి? అప్పుడేం చేయాలో దిక్కుతోచక సతమతమవుతారు. ఆ స్థితి ఎవరికీ రావొద్దనే నా తాపత్రయం. ఈ ఆలోచనకు కారణం అమ్మే! పుట్టింట్లో గారాబంగా పెరిగింది. నాన్నా ఏ కష్టం తెలియనీయలేదు. నాకు తొమ్మిదేళ్లున్నప్పుడు ఆయన చనిపోయారు. ఇకప్పుడు మొదలయ్యాయి అమ్మకి కష్టాలు. నలుగురం పిల్లలం. నాన్న రైల్వే ఉద్యోగం అమ్మకొచ్చింది. పోనీలే తన కాళ్లమీద తను నిలబడుతోంది అనుకోలేదెవరు. ఆలస్యంగా ఇంటికొస్తోందంటూ నానా మాటలనేవారు. తట్టుకోలేక టైలరింగ్ నేర్చుకొని, ఇంటి వద్దే ఆదాయం పొందుదామనుకున్నా. నేర్చుకోవడానికి సమయమేది?కట్టిన ఫీజు వృథా కాకూడదని నాకు చేర్పించింది. నాకు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మీద మక్కువ అప్పుడే కలిగింది. సెలవులు దొరికిన ప్రతిసారీ ఏదో ఒక చేతివృత్తిని నేర్చుకునేదాన్ని. ఇంటరయ్యాక హైదరాబాద్‌లోని ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులో చేరా. అక్కడ కుట్లు, అల్లికలు, గ్లాస్ పెయింటింగ్, ప్రింటింగ్, మగ్గం వర్క్ జనపనారతో బ్యాగులు కుట్టడం లాంటి 25 రకాల అంశాల్లో నైపుణ్యం సంపాదించా. ప్రతి మహిళా ఏదైనా చేతివృత్తి నేర్చుకుంటే మేలు. అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు అనిపించింది. అందుకే నేను నేర్చుకున్న విద్యను నలుగురికీ నేర్పాలనుకున్నా. నామమాత్రపు ఫీజుతో లక్కీ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రారంభించాను ప్రభుత్వ పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా చేరి పదేళ్లుగా పిల్లలకు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణనిస్తున్నా. ఎక్కడ ఎగ్జిబిషన్లు జరిగినా పాల్గొని, చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలనే సందేశాన్ని ప్రచారం చేస్తుంటా. నా దగ్గరకు వచ్చిన విద్యార్థులకు నేర్పించడమే కాదు వ్యాపారాలు పెట్టుకోవడానికి వీలుగా ప్రభుత్వం అందించే పథకాలు, వాళ్లకు కావాల్సిన సరకులు ఎక్కడ, ఎలా లభిస్తాయి? పెట్టుబడి ఆదాయ మార్గాలు వంటివన్నీ వివరిస్తా. వేలమందికి నేర్పా, 2 వేలమంది సొంత వ్యాపారాలు పెట్టుకొనేలా చేశా. కొందరు క్రాఫ్ట్ టీచర్లుగానూ మారారు. ఆన్‌లైన్‌లోనూ శిక్షణిస్తున్నా. ఈ క్రమంలో 'నీకెందుకు ఇవన్నీ.. పెళ్లిచేసుకోక! నువ్వూ మీ అమ్మలాగే ఒంటరిగా మిగిలిపోతావ్ అంటూ హేళన చేసేవారు. నేను మాత్రం పట్టించుకోకుండా సాగుతున్నా ప్రస్తుతం ఓ ఫ్యాషన్ సంస్థను ప్రారంభించి నేరుగా మహిళలకు ఉపాధి కల్పించే పనిలో ఉన్నా. ❑

# పిల్లలెందుకు పడుకోవట్లేదో తెలుసా !



**ఆధునికీకరణ జీవనశైలిలో మార్పులెన్నో తెచ్చింది. వాటిల్లో పొద్దుపోయే వరకూ మెలకువగా ఉండటం ఒకటి. కారణాలేవైనా దీర్ఘకాలంలో ఈ అలవాటు నిద్రలేమి సమస్యకు దారితీస్తుంది అంటున్నాయి అధ్యయనాలు.**

ఈ ప్రభావం పెద్దలకంటే ఎదిగే పిల్లలపై ఎక్కువగా కనిపిస్తోందని చెబుతున్నారు నిపుణులు. దీన్ని అధిగమించేందుకు కొన్ని సూచనలూ చేస్తున్నారు.

❖ పెద్దలుగా మీ పనివేళలు..ఆలస్యంగా నిద్రించడానికీ, తెల్లవార్లూ మెలకువగా ఉండటానికీ కారణాలు కావొచ్చు. కానీ, దాని ప్రభావం పడనీయకూడదు. ఇల్లంతా వెలగే లైట్ల నుంచి పడే వెలుతురు, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ తెరల కాంతి కంటిమీదకు కునుకు రానీయవు. పడకగదికి దూరంగా వీరు పనిచేసుకేనేందుకు ప్రత్యేకంగా ఓ స్థానం ఏర్పాటు చేసుకోండి. ఫోన్లూ, ల్యాప్‌టాప్‌లూ అన్నీ అక్కడే పెట్టుకుని చేసుకోండి. అప్పుడే పిల్లల దృష్టి అటుమరలకుండా ఉంటుంది. హాయిగా నిద్రపోగలరు. లేదంటే ఊబకాయం, అలసట, కుంగుబాటు ఇబ్బంది పెడతాయి.

❖ పిల్లలు చూస్తే నిద్రపోతారులే అని వారి చేతికి మొబైల్స్ ఇస్తున్నారా? ఇది వారి కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయొచ్చు. కళ్ల పొడిబారడం, నీళ్ల కారడం వంటి సమస్యలతో పాటు నిద్రలేమికీ కారణం అవుతాయి. పడుకోవడానికి రెండు మూడు గంటల ముందు నుంచే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కి దూరంగా ఉంచండి. లేదంటే ఆలస్యంగా నిద్రించి స్కూలు సమయానికి లేవడం వల్ల వారిలోసత్తువ ఉండదు. చదువులపై ధ్యాసఏర్పడదు.

❖ ప్రతి తల్లీ తన పిల్లలకు కడుపు నిండా భోజనం పెట్టాలనుకుంటుంది. అలాగని మితిమీరి తినిపించి వెంటనే నిద్రపుచ్చాలనుకుంటే మాత్రం సమస్యే అది జీర్ణ కాక కలత నిద్రతో బాధపడాలి. అందుకే, సాయంత్రం పూట అరగంట ఆటలు, ఆపై మితంగా భోజనం తిన్నాక ఓ గంటాగి మంచమెక్కితే హాయిగా నిద్రపో గలరు. ❑

# కళ్లకు రిలీఫ్ ఐ మసాజర్ !

మారిన లైఫ్ స్టయిల్ వల్ల మన బాడీలో బాగా స్ట్రెయిన్ అవుతున్నవ కళ్లే ! కంప్యూటర్, సెల్‌ఫోన్.. కళ్లకు క్షణం తీరికనివ్వడం లేదు. దాంతో ఆ అలసట అందాన్ని ఎఫెక్ట్ చేస్తోంది. దానికి చక్కటి రిలీఫే ఐ మసాజర్, చిత్రంలోని ఈ హీటింగ్ ఫటీగ్ థెరపీ వెల్‌నెస్ డివైసప .. కళ్ల భారాన్ని ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇందులో హై, మీడియం, లో అనే త్రీ మోడ్స్ ఉంటాయి. 'లో' ఆప్షన్‌కి 36 డిగ్రీల సెల్సియస్ (97 డిగ్రీ ఫారెన్ హీట్) ప్రభావం ఉంటే.. 'మీడియం' ఆప్షన్‌కి 39 డిగ్రీల సెల్సియస్ (102 డిగ్రీ ఫారెన్ హీట్) ప్రభావం ఉంటుంది. ఇక 'హై' ఆప్షన్‌లో 42 డిగ్రీల సెల్సియస్ (108 డిగ్రీల ఫారెన్ హీట్) టెంపరేచర్ ఉత్పత్తి అవుతుంది. ఈ డివైస్ చేతిలో ఇమిడిపోయేంత చిన్నగా.. కళ్లకు అమరేంత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది వేడెక్కడానికి 10 సెకన్ల సమయం పడుతుంది. అలాగే దీనికి చార్జింగ్ పెట్టుకోవడానికి ప్రత్యేకమైన ప్యాడ్ లభిస్తుంది. దాంతో ఈ మసాజర్‌ని వైర్‌లెస్ వినియోగించుకోవచ్చు. ఇది ఒత్తిడిని తగ్గించడంతోపాటు అలసటను దూరం చేస్తుంఇ. కళ్లచుట్టూ మచ్చలు, ముడతలు ఏర్పడి, కళాహీనంగా మారకుండా సంరక్షిస్తుంది. అలాగే సరికొత్త ఉత్తేజాన్ని ఇచ్చి రిలాక్స్ చేస్తుంది. ఈ పోర్టబుల్ ఐ మసాజర్‌ని ప్రతిరోజూ వినియోగించుకోవచ్చు. ❑



# పాస్తా మసాలా టేస్టీగా..

▸ ముందుగా పాస్తాను ఉడికించాలి. అందులో చెంచాడు నూనె వేస్తే అతుక్కోకుండా ఉంటాయి. ▸ ఇందుకోసం మార్కెట్లో దొరికే ఏ రకం పాస్తానైనా వాడుకోవచ్చు. ▸ మాక్రోనీ తీసుకుని 80% మాత్రమే ఉడికించి చల్లార్చుకోండి. మిగిలిన 20% మసాలాతో పాటు ఉడుకుతుంది. ▸ కాప్సికం, స్వీట్ కార్న్, మష్రూమ్స్, ఇలా మీకు నచ్చిన ఏరంగు కూరగాయలైనా వాడుకోవచ్చు. పనీర్ కూడా వేసుకోవచ్చు. తాజాగా ఉన్న పచ్చి బఠాణీలు వాడినట్లయితే ఉల్లిపాయ మగ్గాక వేయాలి.

▸ సాస్ లేకుండా రుచిగా చేసుకోవచ్చు. టొమాటోలు వాడితే గనుక.. టొమాటో సాస్ వేయనవసరం లేదు. ▸ టొమాటోలు అందుబాటులో లేకుంటే టొమాటో కెచప్, పిజ్జా సాస్, చిల్లీ ఫ్లేక్స్ ఉపయోగించవచ్చు.



▸ పాస్తా రుచి పెంచేది చీజ్. కనుక మొత్తం ఉడికించనుకున్నాక.. చీజ్ తురుము వేయాలి.

▸ పాస్తాను దించే ముందు కొద్దిగా నిమ్మరసం, కాస్త కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది. పాస్తా చల్లబడితే రుచి తగ్గపోతుంది. అందుకే వేడిగా ఉన్నప్పుడే వడ్డించుకుని తినాలి. ❑

# హృదయాంతరాళము

**వేదము 'సత్యం వద, ధర్మం చర' అని** ప్రబోధిస్తున్నది. సత్యాన్ని పలకాలి. ధర్మాన్ని ఆచరించాలి. అప్పుడు సర్వమూ మనకు సహాయంగానే వుంటుంది. ప్రకృతి కూడా మనకు అండగా నిలుస్తుంది. మన వెంటనే ఉంటుంది. మనకు సర్వమూ సహకరించేందుకు సిద్ధంగా వుంటాయి. ధర్మ స్వరూపుడైనా ఆ శ్రీరామచంద్రమూర్తికి సీతాన్వేణలో మర్కటాలు సాయం చేసాయి. ఉడుతలు సాయం చేశాయి. చివరకు రాళ్ల కూడా సహకరించాయి. మనం ధర్మాన్ని అనుసరించితే ప్రపంచమంతా మనకు మిత్రులైపోయి సాయం చేయడానికి అవకాశం వుంటుంది. కావున ధర్మాన్ని అనుసరించటంలో ఎలాంటి సందేహానికీ మనం చోటివ్వరాదు. సత్యం అనే పునాదిపైనే ధర్మం అనే భవనం నిలుస్తుంది. భవనం కనిపిస్తుంది కానీ పునాది కనిపించదు. అంత పెద్ద అందమైన భవనానికి కనిపించని పునాదులే ఆధారమని ఎవరైనా అంగీకరించక తప్పదు అదే రీతిగా ఈ కనిపించే ప్రకృతికి కనిపించని పరతత్త్వమే పునాది అని చెప్పక తప్పదు.

**సత్యాన్నాస్తి పరో ధర్మః**

ఈ విశ్వంలో గ్రహాలు ఏ కాలంలో సృష్టింపబడ్డాయో! ఈ నాటివరకూ గ్రహాలు తిరుగుతున్నా యంటే, వీటిని సృష్టించిన వాడు ఎవరు? వీటిని సృష్టించిన వాడు ఎవడు? ఈనాడు మానవుడు చంద్రమండలానికి వెళ్తున్నాడు. లక్షల మైళ్ల అంతరిక్షయానం చేస్తున్నాడు. కానీ అర ఇంచైనా హృదయాంతరాళమునకు చేరుకోలేకపోతున్నారు. ఎన్ని లక్షలమైళ్ల ప్రయాణంచేస్తే మాత్రం ఏమి ప్రయోజనం? తన హృదయాన్నే తాను చేరుకోలేకపోతే. హృదయమును ఎల్లప్పుడూ పరిశుద్ధంగా ఉంచుకోగలగాలి. అప్పుడే తాను చేసే తపాలూ, జపాలూ, ధ్యానాలూ సఫలమవుతాయి.

ఆధ్యాత్మికం

డా. పులివర్తి కృష్ణ మూర్తి

# నిమ్మరసం ఉదయాన్నే తాగితే..

నిమ్మరసం ఉదయాన్నే తాగితే అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. నిమ్మరసానికి సంబంధించిన అనేక విశేషాలు తెలుసుకుందాం..

**ఏ సమయంలో తాగితే మంచిది ?**

ఉదయాన్నే లేచిన వెంటనే ఖాళీ కడుపుతో నిమ్మరసాన్ని తాగటం మంచిది. దీని వల్ల మన మెటాబాలిజం పెరుగుతుంది. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. అయితే నిమ్మరసం తాగిన తర్వాత మంచినీటితో నోటి శుభ్రపరుచుకోవటం మంచిది. లేకపోతే పళ్ల మీద ఉండే ఎనామిల్‌పై నిమ్మరసం ప్రభావం చూపించే అవకాశం ఉంది.దీని వల్ల పళ్ల పాడైపోతాయి.

**గోరు వెచ్చని నీళ్లా? చల్లటి నీళ్లా ?**

వాతావరణం ఆధారంగా.. ఆరోగ్యపరిస్థితి ఆధారంగా ఎంపిక చేసుకోవాలి. గోరువెచ్చని నీళ్ల



జీర్ణశక్తిని పెంచుతాయి. జలుబు, దగ్గు వంటివాటికి వ్యతిరేకంగా పనిచేస్తాయి. వేసవి కాలంలో చల్లటి నీళ్లలో నిమ్మరసాన్ని కలుపుకొని తాగితే బావుంటుంది.

**... ప్రయోజనాలివే...**

- నిమ్మరసం కలిపిన నీళ్లు తాగితే దాహం తీరుతుంది. జీర్ణశక్తి పెంపొందుతుంది.
- నిమ్మరసంలోని విటమిన్ సి వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చిన్న చిన్న గాయాలు త్వరగా మానిపోతాయి.
- నిమ్మరసం తాగితే త్వరగా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారం తక్కువ తినే అవకాశముంది. తక్కువ ఆహారం తింటే బరువు తగ్గుతారు.
- నిమ్మరసం తాగితే మూత్రాశయంలోని సిట్రేట్ విలువలు పెరుగుతాయి. సిట్రేట్ విలువలు పెరిగితే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడవు.
- నిమ్మవాసన వల్ల ఒత్తిడి ఆందోళన తగ్గుతాయి. ❑

# బ్యాగులో ఇవి మర్చిపోవద్దు..

బయటకు వెళ్లాక ఏ క్షణాన ఏ అవసరం వస్తుందో తెలీదు. అమ్మాయిలం కదా! కొన్నింటికి ఎవరి సాయం అడగలేని పరిస్థితి రావొచ్చు. అందుకే ముందు జాగ్రత్తగా హ్యాండ్ బ్యాగులో ఏ వస్తువులు పెట్టుకవోఆలనేది ఓ సారి చూసేయండి.



- బయటకు వెళ్లేటప్పుడు బ్యాగులో శానిటరీ ప్యాడ్స్ తప్పనిసరి. ఎందుకంటే ఒక్కోసారి అనుకున్న సమయం కన్నా ముందే పీరియడ్స్ వచ్చే అవకాశం ఉంది. అలానే కొన్ని అత్యవసర మందులతో పాటు బ్యాండ్ ఎయిడ్ వంటి ప్రథమ చికిత్సకు సంబంధించిన ఔషధాలూ అందుబాటులో ఉంచుకోండి.
- ఇప్పుడు అన్నీ కార్డులూ, యూపిఐ చెల్లింపులే కదా అని భావించి నగదును దగ్గర ఉంచుకోవాల్సిన అవసరం లేదనుకోవద్దు. అత్యవసర పరిస్థితుల కోసమైనా కొంత మొత్తాన్ని మీ దగ్గర ఉంచుకోండి. మీ ఐడెంటిటీని తెలిపే ఆధార్, పాన్ వంటి కొన్ని ధ్రువ పత్రాలను మీ దగ్గర పెట్టుకోండి. అత్యవసర పరిస్థితుల్లో మీ కుటుంబాన్ని చేరుకోవడానికి ఇవి సాయపడతాయి.
- కాలమేదైనా గొడుగు ఎప్పుడూ వెంట ఉంచుకుంటే మేలు. ఓ నీళ్ల సీసా ఉంటే అలసటగా అనిపించినా, కళ్లు తిరిగినా ఉపయోగపడుతుంది. తినడానికి చాక్లెట్లు, బిస్కెట్లూ కూడా పెట్టుకుంటే ఆకలిని నియంత్రించుకోవచ్చు.
- ఫోన్ మాత్రమే వెంట ఉంటే సరిపోతుంది అనుకోవద్దు. పవర్‌బ్యాంక్, పోర్టబుల్ ఛార్జర్ వంటివీ అవసరమే.
- పోకిరీల భయం ఉందా? అయితే మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బ్యాగులో తప్పనిసరిగా పేప్పర్ స్ప్రే వంటి ఆత్మరక్షణ ఆయుధాలు ఉంచుకోవాల్సిందే.
- బయట వివిధ రకాల వ్యాధులు వేగంగా వ్యాపిస్తుంటాయి. మన చుట్టు ప్రాణాంతకమైన సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియా ఉంటాయి. వాటి నుంచి భద్రంగా ఉండాలనుకుంటే బ్యాగులో శానిటైజర్ తప్పనిసరిగా ఉంచుకోవాలి.
- గాలిలో ఉండే దుమ్మూధూళీ ముఖంపై చేరుతుంది. కాబట్టి వెంట ఓ ఫేస్‌వాష్‌నీ పెట్టుకోండి. కొన్ని సందర్భాల్లో హెయిర్ బ్యాండ్స్, సేఫ్టీ పిన్నుల అవసరం ఉండొచ్చు. అన్నట్లు ఓ దారపు రీలు, సేదీ కూడా బ్యాగులో ఉంటే ఏ ఇబ్బంది ఎదురైనా అధిగమించే యొచ్చు. ❑

# మొక్కకు మాత్ర..

**అప్పటి వరకు పచ్చగా ఉండే ఆకులన్నీ పసుపుగా మారి రాలిపోతుంటాయి. చూస్తుండగానే కళకళలాడే మొక్క ఎండిపోతుంది. సమస్య గుర్తించి వెంటనే పాటించే చిట్కాలు మొక్కలను తిరిగి బతికేలా చేస్తాయి. అవేంటో చూద్దాం..**

**అదనపు నీటిని..** అలవాటుగా ప్రతిరోజూ మొక్కలకు నీటిని అందిస్తుంటాం. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు నీరు అదనంగా చేరి వేర్లు కుళ్లిపోయే ప్రమాదం ఉంటుంది. చూస్తుంగానే మొక్క చనిపోతుంది. ఆకులు మొక్క ఆరోగ్యాన్ని చెబుతుంటాయి. వీటిలో తేడా కనిపిస్తే తొట్టెలో తేమను పరిశీలించాలి. నీటి శాతం ఎక్కువగ ఉంటే కాస్తంత ఎరువు కలిపిన మట్టిని తొట్టెలో సర్దితే అదనపునీటిని పిల్చుకొంటుంది. అలాగే తొట్టెలో ఓవైపు మట్టిని తొలగించి చిన్న స్పాంజిని ఉంచినా.. అదనపు నీటిని పీల్చుకుంటుంది.

**కలిపితేనే..** తొట్టెలో మొక్కను నాటే ముందు పూర్తిగా మట్టి నింపకూడదు. వారం పది రోజులకు గట్టిపడి వేర్లకు ఆక్సిజన్ అందదు. మట్టికి రెండింతలు కోకోపిట్, గుప్పెడు సేంద్రియ ఎరువు కలిపిన మిశ్రమాన్ని నింపి మొక్క నాటితే ఆరోగ్యంగా పెరుగుతుంది. మొక్క పెదుగుదలకు కావాల్సిన నైట్రోజన్ కోసం గ్రీన్ టీ పొడిని మొక్క అడుగున వేస్తే చాలు , కీటకాలను మొక్కల ఆకుల వెనక కంటికి కనిపించని కీటకాలుంటాయి. వీటివల్ల ఆకులు చుట్టుకొని పోయి వడిలిపోతాయి. అశ్రద్ధ చేస్తే మొత్తం మొక్కకే ప్రమాదం వాటిల్లుతుంది. ఆరేడు తొడిమలు తీసిన పండు మిరపకాయలను మిక్సీలో మెత్తగా చేయాలి. ఈ మిశ్రమానికి నాలుగింతలు నీటిని కలిపి మొక్కకు స్ప్రే చేస్తే చాలు.

**మాత్రతో..** ఎసిటామినోఫెన్ లేదా ఆస్ప్రిన్ మాత్రను లీటరు నీళ్లలో కలిపి ఇండోర్ మొక్కలపై చల్లితే బ్యాక్టీరియా ఉండదు. మొక్కలు నిస్సత్తువగా కనిపిస్తే పారాసెటమాల్ మాత్రను మొక్క మొదట్లో ఉంచాలి.





ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కలకు ఎరువులతో చేస్తున్న మాత్రలు ప్రత్యేకంగా దొరుకుతున్నాయి. వాటిని నెలకొకటి చొప్పున వేసినా మొక్క తాజాగా ఉంటుంది. అలాగే పుదీనా, కొత్తిమీర, తోటకూర వంటి ఆకుకూరల తొట్టెల్లో పాలు, మట్టి సమానపాళ్లలో కలిపిన మిశ్రమాన్ని వేసే మొక్కలకు కావాల్సిన కాల్షియం అందుతుంది. ❑

# కిస్‌మిస్‌తో కొండంత ఆరోగ్యం..

**ఇంట్లో పాయసం, పరమాన్నం.. వంటివి చేసినప్పుడు/ఎండు ద్రాక్ష చేయడం మనకు అలవాటే! అయితే వీటిని తింటే బరువు పెరుగుతామోనని భయం కొందరిలో ఉంటుంది. కానీ మితంగా తింటే కిస్‌మిస్ వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోనాలున్నా యంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం ...**



❖ పోషకాలు మెండుగా ఉండే ఆహార పదార్థాల్లో కిస్‌మిస్ కూడా ఒకటి రక్తంలో ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరగాలంటే ప్రొటీన్లు అవసరం. ఈ పోషకం ఎక్కువగా ఉండే కిస్‌మిస్ ఇందుకు దోహదం చేస్తుంది. అలేగే ఇందులో ఐరన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల హెమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఇక పొటాషియం , ఫైటో న్యూట్రియంట్లు ఎండ ద్రాక్షలో ఎక్కువగానే ఉంటాయి.

❖ ఆకలిగా ఉన్నప్పుడు, అలసగా అనిపించినప్పుడు కిస్‌మిస్ తింటే తక్షణ శక్తిని పొందచ్చు. వీటిలో కార్బోహైడ్రేటు, సహజ.సిద్ధమైన చక్కెరలు పుష్కలంగా పుష్కలంగా ఉండడమే దనికి కారణం. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్నవారు ఔమిస్ తీసుకోవటం వల్ల అలసట దరిచేరకుండా శక్తిని కోల్పోకుండా జాగ్రత్త పడచ్చు.



❖ ఎముకలు బలంగా ఉండాలంటే శరీరానికి 'బోరాన్' అనే పదార్థం చాలా అవసరం. ఇది కిస్‌మిస్‌లో ఎక్కువగా దొరుకుతుంది. ఎముకలకు దృఢత్వాన్ని అందించడంతో పాటు మెనోపాజ్ దశలో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్ సమస్యను నివారించడంలో ఇది సమర్థంగా పనిచేస్తుంది.

❖ దంతక్షయం, పళ్ల పుచ్చిపోవడం, పెళుసుబారండం.. వంటి సమస్యలను చెక్ పెట్టాలంటే కిస్‌మిస్‌ని రోజూ ఆహారంలో భాగం చేసుకోఆల్సిందే కిస్‌మిస్‌లో ఉండే ఔషధ గుణాలు నోటి బ్యాక్టీరియాను నిర్మూలించి, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.


❖ కిస్‌మిస్‌లో ఉండే విటమిన్ 'ఎ' బీటా కెరోటిన్, బీటా కెరోటినాయిడ్ వంటి పోషకాలు కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్,యాంటీ బయోటిక్ గుణాలు వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడి జ్వరం వంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. ❑

# 23 నుండి టి20 సిరీస్

## విశాఖపట్నంలో తొలి మ్యాచ్
## హైదరాబాద్ వేదికగా డిసెంబరు 3న చివరి మ్యాచ్
## భారత్‌తో మరోసారి తలపడనున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త :** భారత్, ఆస్ట్రేలియా మధ్య నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనున్నాయి. ఈ సిరీస్ కింద జరుగనున్న ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ప్రారంభం కానుంది. తదుపరి చివరి మ్యాచ్ డిసెంబరు 3తో ముగియనుంది. ఈ నెల 23న విశాఖపట్నంలోని వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి క్రికెట్ స్టేడియంలోను, 26వ తేదీన కేరళలోని తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, 28వ తేదీన అస్సాంలోని గౌహతి వేదికగా బర్సాపారా క్రికెట్ స్టేడియం, డిసెంబరు 1వ తేదీన మహారాష్ట్రలోని నాగపూర్ విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో, చివరి మ్యాచ్ 3వ తేదీన హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలోనూ భారత్, ఆస్ట్రేలియా మధ్య రాత్రి 7 గంటల నుండి మ్యాచ్‌లు జరుగనున్నాయి.

అయితే ఈ మ్యాచ్‌లకు భారత్, ఆ స్ట్రేలియా నుండి కీలక ప్లేయర్లు పాల్గొవడం లేదు. ఈ మ్యాచ్‌లో ఆడే భారత్ జట్టులో యువ ఆటగాళ్లు ఉన్నారు. వీరిలో తిలక్ వర్మ, రింకు సింగ్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. అక్షర పటేల్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ భారత్ ఆల్‌రౌండర్లు కాగా, హార్థిక్ పాండ్యా తదితరులు పాల్గొనున్నారు. హార్థిక్ పాండ్యా ప్రపంచ కప్ సమయంలో గాయం కారణంగా విశ్రాంతి తీసుకోవడంతో టీ20లో పాల్గొనబోతున్నాడు. ఇక ఆసియా క్రీడల్లో సుందర్, దూబే మంచి ప్రతిభ కనపరచగా, అక్షర్ గాయం నుండి కోలుకుని పునరాగమనం చేయనున్నాడు. జితేష్ శర్మ, రిషబ్ పంత్ కూడా ఉండే అవకాశం ఉంది. అయితే ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ ఆడటం లేదు. వరల్డ్ కప్‌లో పాల్గొన్న వీరంతా విశ్రాంతి తీసుకోనున్నారు. ఆస్ట్రేలియా టీమ్‌లో మార్క్యుస్ స్టోనీస్, జెలెన్ మ్యాక్స్‌వెల్, తన్వీర్ సింగ్, నేతన్ ఎల్లీస్ తదితరులు ఉన్నారు. కాగా ఐదవ, చివరి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు డిసెంబరు 3 నుండి షెడ్యూల్ చేయబడింది. ఈ ఏడాది అగస్టులో ఐర్లాండ్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్ తొలి రెండు గేముల్లో ఆధిక్యం సాధించిన తర్వాత స్వదేశంలో భారత్ 2-0 స్కోర్‌తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వాతావరణం కారణంగా మూడో టీ20 రద్దయింది. అగస్టు 2023లో ఆస్ట్రేలియా తన ఆఖరి టీ20 సిరీస్‌ను విదేశీ పర్యటనలో ఆడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేఇయా మూడు గేములను సులువుగా గెలుచుకుంది. 3-0తో విజయం సాధించింది.



# వరల్డ్ కప్ పట్ల ఆసిస్ జట్టు అహంకారం

## ట్రోఫీపై కాళ్లు పెట్టి అవమానించిన మిచెల్ మార్ష్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ ట్రోఫీ పట్ల ఆస్ట్రేలియా జట్టుకు ఏ మాత్రం గౌరవ లేకపోగా, అవమానించేలా వ్యవహరించింది. గెలుపు అహంకారమో, బలుపో ఏమో వరల్డ్ కప్‌పై కాళ్లు పెట్టి తీవ్రంగా అవమానించడం ఇప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వరల్డ్ గప్ గెలవడంతో ఆస్ట్రేలియా జట్టు సంబరాలు చేసుకుంటోంది. ట్రోఫీని తీసుకున్న తర్వాత ఆటగాళ్లు దాన్ని వారు బస చేసిన హోటల్ గదులకు తీసుకెళ్లారు. ఇంత వరకూ బాగానే ఉంది. అయితే హోటల్‌కు వెళ్లిన అక్కడ మందు పార్టీ చేసుకున్నారు. కాకపోతే సోఫాలో కూర్చుని చేతిలో బీరు బాటితో ఉన్న ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ వరల్ కప్ ట్రోఫీపై కాళ్లు పెట్టడం వివాదాస్పదమవుతోంది. అంతేకాకుండా ఈ ఫొటోను సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)లో సైతం పోస్టు చేయడంపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తూ దుమ్మెత్తిపోస్తున్నారు. కనీసం కప్‌కు గౌరవం ఇవ్వాలి కదా, ఇంత బరి తెగింపా, కప్ అంటే అంత చులకనా అంటూ తిట్టిపోస్తున్నారు. ఆరోసారి కప్ గెలిచాక ఆసిస్ తన బుద్ధి చూపించిందంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వరల్డ్ కప్ అంటే అంత అహంకారమా అని ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.

## వరల్డ్ కప్ 2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** వచ్చే వరల్డ్ కప్ 2027 మరో నాలుగేళ్లలో జరగబోతున్నాయి. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఉమ్మడిగా ఆతిధ్యమివ్వబోతున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు, నమీబియా దేశం ప్రపంచ కప్‌ను హోస్ట్ చేయనుంది. ఈ టోర్నీలో పలు కీలక మార్పులు జరగనున్నాయి. 2023 వరల్డ్ కప్ 9 మ్యాచ్‌ల్లో 10 జట్లు ఆయా దేశాలతో తలపడ్డాయి. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన నాలుగు జట్లు సెమీస్‌కు చేరాయి. కాగా 2027 మ్యాచ్‌ల్లో 14 జట్లు పోటీలో నిలవబోతున్నాయి. ఈ జట్లను రెండేసి గ్రూప్‌లుగా విడదీస్తారు. ప్రతీ టీమ్ ఆరు జట్లతో తలపడుతుంది. తొలి నాలుగు స్థానాల్లో నిలిచే జట్టు సెమీస్‌కు చేరతాయి. అలాగే ఈ సారి 48 మ్యాచ్‌లు జరగ్గా, వచ్చే వరల్డ్ కప్‌లో వీటి సంఖ్య 54కు పెరగనుంది. వన్డే ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలో నిలిచిన జట్లు నేరుగా ప్రపంచ కప్ ఆడనుండగా, అర్హత టోర్నీలో క్వాలిఫై అయిన మిగిలిన 4జట్లు వరల్డ్ కప్ సమరంలో పాల్గొనున్నాయి.

# వరల్డ్ కప్ కోసం మళ్లీ నిరీక్షణ

## మరో నాలుగేళ్లకు మెగా టోర్నీ
## అప్పటి భారత్ జట్టులో ఉండే దెవరు?
## రోహిత్, కోహ్లీ, షమీ తదితరులు ఔట్!

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** క్రికెట్‌లో వరల్డ్ కప్ సాధించి విశ్వ విజేతగా నిలవాలని 12 ఏళ్లుగా భారత్ నిరీక్షణ ఈ సారి కూడా ఫలించ లేదు. 2003 వరల్డ్ కప్ చరిత్ర ముగిసింది. ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అయితే అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న భారత్ ఈ సారి కచ్చితంగా ట్రోఫీని కొడుతుందని యావత్ భారత్‌తో, పాటుగా, వివిధ దేశాలు సైతం ఎంతో నమ్మకంగా ఉన్నాయి. కానీ చివరి మ్యాచ్‌లో భారత్ జట్టుకు కలిసి రాలేదు. వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించాలంటే మరో నాలుగేళ్ల పాటు భారత్‌కు ఈ నిరీక్షణ తప్పదు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ప్లేయర్లు అప్పటి భారత్ జట్టులో ఎందరు ఉంటారనేది ఇప్పుడు భారత్ ముందున్న ప్రశ్న. ఈ టోర్నీలో ఆడిన పలువురు ప్లేయర్లు వయసు రీత్యా 2027 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే భారత్ జట్టులో ఉండే అవకాశాలు అరుదుగా ఉన్నాయి. ఫిట్‌నెస్ ఇబ్బందులతో ఆయా ప్లేయర్లు 2027లో జరిగే వరల్డ్ కప్‌లో వీరు కనిపించే పరిస్థితి ఉండకపోవచ్చనేది క్రికెట్ ప్రియుల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో భారత్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడటం కష్టమే అంటున్నారు. ప్రస్తుతం రోహిత్ శర్మ వయస్సు 36 ఏళ్లు. వచ్చే వరల్డ్ కప్ సమయానికి అతపే 40 ఏళ్లు పూర్తి చేసుకుంటాడు. ఈ వయస్సులో పూర్తి ఫిట్‌నెస్ సాధించడం కష్టమైన పనే అవుతుంది. ఇప్పటికే ఫిట్‌నెస్ సమస్యలతో రోహిత్ కొన్ని మ్యాచ్‌లు ఆడటం లేదు. ఇక మరో నాలుగేళ్లకు అంటే భారత్ జట్టు తరపున వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఆడగలడనేది సందేహాస్పదమే అవుతోంది. అలాగే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 35 సంవత్సరాలు. ఇప్పుడైతే విరాట్‌కు ఫిట్‌నెస్ పరంగా ఎటువంటి ఇబ్బందులూ ఎదురుకాలేదు. అయితే మరో నాలుగేళ్ల నాటికి అంటే 39 సంవత్సరాల వయస్సు వచ్చే టప్పటికి ఇప్పుడున్న ఫిట్‌నెస్‌తోనే ఉంటాడన్న నమ్మకం మాత్రం లేదు. అతడి ఆట తీరు ఇలాగే కొనసాగితే 2027 వరల్డ్ కప్‌లో మరోసారి ఆడే అవకాశం లభిస్తుంది. కానీ అది అంత సులువేం కాదనే వాదన వ్యక్తవుతోంది. అదేవిధంగా పేస్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ప్రపంచ కప్‌కు గుడ్ బై చెప్పినట్లే. ప్రస్తుతం షమీ వయస్సు 33 సంవత్సరాలు కాగా, ఇంకో నాలుగేళ్లు జట్టులో కొనసాగే ఛాన్స్ దాదాపు లేనట్టే. దీంతో కెరీర్ అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న ఈ పేసర్ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడకపోచ్చు. ఇక స్పిన్ ఆల్ రౌండర్‌లు 37 ఏళ్ల రవిచంద్రన్ అశ్విన్, 34 సంవత్సరాల రవీంద్ర జడేజా కూడా వచ్చే 2027 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడే అవకాలు తక్కువగా ఉన్నాయి. దీంతో వచ్చే వరల్డ్ కప్‌లో ఇటువంటి ప్లేయర్లకు మళ్లీ ఎంత వరకూ భారత్ జట్టులో స్థానం ఉంటుందనేది సందేహాస్పదమే అవుతోంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో మహ్మద్ నబీ (38), డేవిడ్ వార్నర్ (37), స్టివ్ స్మిత్ (34), స్టార్క్ (33), కేన్ విలియమ్సన్ (33), ట్రెంట్ బౌల్ట్ (34), టిమ్ సౌథీ (34), షకీబుల్ హసన్, డేవిడ్ మలన్, మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్, బవుమా, మిల్లర్, వాండర్ డసన్‌కు కూడా 2003 వరల్డ్ కప్ ఆఖరిది అవుతోంది.



# టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఆరుగురు భారత్ ఆటగాళ్లు

## సారధిగా రోహిత్‌ను ఎంపిక చేసిన అతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ 2023లో అత్యుత్తమంగా ఆడిన ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రకటించింది. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన మరుసటి రోజే సోమవారం క్రికెట్ మండలి తన అత్యుత్తమ జట్టును ప్రకటించింది. 11 మంది ఆటగాళ్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఎంపిక చేసింది. తన జట్టుకు 12వ ఆటగాడిని కూడా ఎంపిక చేసుకుంది. ఈ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు సారధిగా భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మను ఎంపిక చేసుకుంది. అలాగే దక్షిణాఫ్రికా యువ పేసర్ గెరాల్డ్ కోయెట్జీని 12వ ఆటగాడిగా ఎంచుకుంది. వన్డ్ వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో వరుసగా 10 విజయాలు సాధించి ఫైనల్‌కు చేరిన భారత్ జట్టు నుండి ఏకంగా 6 గురు ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జట్టులో ఎంపిక చేసిన 12 మందిలో క్వింటన్ డికాక్, రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, డారిల్ మిచెల్, కెఎల్ రాహుల్ (కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మధుశంక, ఆడమ్ జంపా, మహ్మద్ షమీ, గెరాల్డ్ కోయెట్జీ ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచ కప్ 2023 సందడి ముగిసింది. భారత్ గడ్డపై అక్టోబరు 5వ తేదీన మొదలైన వరల్డ్ కప్ పండుగ ఈ నెల 19 తేదీతో ముగిసిపోయింది. నరేంద్ర మోదీ స్టేడియంలో రిగిన ఫైనల్స్‌లో 6 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఆరోసారి ట్రోఫీని కవసం చేసుకుంది. ఆ మరుసటిరోజునే క్రికెట్ మండలి ఈ టోర్నీలో ప్రతిభ కనపరచిన 12 మందితో జట్టును ఏర్పాటు చేయడం విశేషం.

## మహ్మద్ షమీని గుండెలకు హత్తుకున్న ప్రధాని మోడీ



**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** ఎంతో ఆశలు పెట్టుకున్న వరల్డ్ కప్ చేజారిపోవడంతో యావత్ భారత్‌తో పాటు, రోహిత్ సే తీవ్ర విచారంలో మునిగిపోయింది. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తదుపరి భారత్ జట్టు డ్రెస్సింగ్ రూంలో సీరియస్ వాతావరణం నెలకొంది. మోడల్ సెర్మనీలో ఆటగాళ్ల ముఖాలపై నవ్వు కనిపించినా, గుండెల్లో బాధ సుడులు తిరుగుతోంది. ఈ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డ్రెస్సింగ్ రూమ్‌లోకి అడుగుపెట్టారు. విచారంలో ఉన్న ఆటగాళ్ల మనసులు తేలికపరిచేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలవడాన్ని జీర్ణించుకోలేని భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ పడుతున్న తీవ్ర మనోవేదనకు ప్రధాని గుర్తించి సమదాయించే యత్నం చేశారు. షమీని ప్రధాని అప్యాయంగా దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకున్నారు. వీపుపై చేయి వేసి వాత్సల్యంతో నిమురుతూ షమీని ఊరడించారు. దీనికి సంబంధించిన ఫొటోను షమీ సోషల్ మీడియలో పంచుకున్నాడు. "దురదృష్టవశాత్తూ నిన్న (19వ తేదీ) మాకు కలిసి రాలేదు. ఈ టోర్నీ ఆసాంతం భారత్ జట్టుకు, నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చి మాలో స్ఫూర్తిని ఇనుమడింపచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మేం తప్పకుండా పుంజుకుంటాం" అని షమీ ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేశాడు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ 37 పాయింట్లు క్షీణించి 19,694 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 139 పాయింట్లు నష్టపోయి 65,655 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగిరావడం, అమెరికా బాండ్లపై రాబడులు తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు కలిసివచ్చినట్లు తెలుస్తోంది. ఈ వారం ఫెడ్ రిజర్వ్ మినిట్స్ సమావేశం ఉండడంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం స్మాల్‌క్యాప్ స్టాక్‌లు అంతగా నష్టాల్లోకి వెళ్లడం లేదని, కానీ లార్జ్‌క్యాప్ కంపెనీలు మంచి డిస్కౌంట్లో ట్రేడవుతున్నాయని కొందరు నిపుణులు తెలియచేస్తున్నారు. అయితే మంచి లార్జ్‌క్యాప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా లాభాలు సంపాదించవచ్చని సూచిస్తున్నారు. భారతీ ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, టైటాన్, ఎస్‌బిఐ స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. బాజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.



# ప్రభుత్వ ఖజానాకు సహారా సొమ్ము!

**ముంబై, నవంబరు 20:** సహారా ఇండియా అధినేత సుబ్రతా రాయ్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అయితే అసలు ఆయన మరణించిన తర్వాత కేసు ఏమౌతుంది? డబ్బులు పెట్టుబడిదారులకు వస్తాయా? అనే అనుమానాలు పెద్ద చర్చకు దారితీశాయి. ఈ క్రమంలో చిన్న మొత్తాలను సహారాలో దాచుకున్న లక్షలాది పెట్టుబడిదారుల సొమ్ము ఏమవుతుందనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. నివేదికల ప్రకారం ప్రస్తుతం సహారా-సెబి రిఫండ్ ఖాతాలో క్లెయిమ్ చేయబడని నిధులను ఏకీకృత ఫండ్‌కు బదిలీ చేయాలనే ఆలోచన పరిగణించబడుతోంది. దీనిపై ప్రభుత్వం న్యాయ సలహా తీసుకుంటోంది. దీనివల్ల భవిష్యత్తులో పెట్టుబడిదారులు తమ రీఫండ్‌ను క్లెయిమ్ చేసినప్పుడు డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది. ఈ యేడాది మార్చి 31 వరకు 48,326 ఖాతాలకు రూ.138 కోట్లు బదిలీ అయ్యాయి. క్లెయిమ్ చేయని డబ్బును సంక్షేమ పథకానికి ఉపయోగించవచ్చని ఒక అధికారి చెప్పారు. సహారా గ్రూప్ నుంచి మొత్తం రూ.25,163 కోట్లు రికవరీఅయ్యాయి. ఈ మొత్తం సొమ్ము ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేయబడింది. వాస్తవానికి 2012లో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తన ఆర్డర్‌లో పెట్టుబడిదారుల డబ్బును వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని సహారా గ్రూప్ కంపెనీలను ఆదేశించిన విషయం విదితమే. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. పెట్టుబడిదారులను గుర్తించలేకపోయినట్లయితే ఆ నిధులను ప్రభుత్వానికి జమ చేస్తామని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ యేడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.5వేల కోట్లు కేంద్ర సహకారా సంఘాల రిజిస్ట్రార్‌కు బదిలీ చేయబడ్డాయి. కొత్త ఆర్డర్ ప్రకారం డబ్బును 9 నెలల్లో పెట్టుబడిదారుల ఖాతాలకు బదిలీ చేయాలి. లేకుండా డబ్బు మళ్లీ సహారా-సెబి రీఫండ్ ఖాతాకు పంపబడుతుంది. డబ్బును తిరిగి వెనక్కి అందించేందుకు వీలుగా రీఫండ్ పోర్టల్ రూపొందించబడినప్పటికీ, ఇంకా పెద్ద సంఖ్యలో హక్కుదారులు తమ సొమ్ము తీసుకునేందుకు ముందుకు రాలేదు. పోర్టల్‌కి వెళ్లి తన రశీదును అప్‌లోడ్ చేయడం ద్వారా వాపసు పొందవచ్చు. అలాగే పోర్టల్‌లో అందించిన ఫారమ్ నింపి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.



# టిసిఎస్ చేతికి ఆస్ట్రేలియా స్టాక్ మార్కెట్

**ముంబై, నవంబరు 20:** అనిశ్చిత వ్యాపార వాతావరణంలో దేశీయ టెక్ కంపెనీలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజం టిసిఎస్ ఆస్ట్రేలియా నుంచి మంచి డీల్ కొట్టేసింది. ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆపరేటర్ ఎఎస్ఎక్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు తన క్లియరింగ్ అండ్ సెటిల్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ని తిరిగి నిర్మించడానికి నియమించుకున్నట్లు వెల్లడించింది. అనేక విమర్శలు ఎదుర్కొన్న తర్వాత బ్లాక్‌చెయిన్ ఆధారిత ప్రయత్నాన్ని విరమించుకుని తాజా చర్యకు ఉపక్రమించింది. 2017లో ఆస్ట్రేలియన్ స్టాక్ ఎక్ఛేంజ్ తీసుకున్న నిర్ణయం నుంచి తాజాగా నిష్క్రమించింది. ఎఎస్ఎక్స్ దాని వినియోగదారులు ప్రమాదకరమని భావించే 'బిగ్ బ్యాంగ్' మార్పు కాకుండా దశలవారీగా కొత్త సాఫ్ట్‌వేర్‌కి మారుతోంది. అయితే దీనికి సమయం పడుతుంది. ఈ క్రమంలో భారతదేశానికి చెందిన టెక్ దిగ్గజం టిసిఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఫిన్ లాండ్, కెనడాతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎక్ఛేంజీలు ఎఎస్ఎక్స్ క్లియరింగ్ హౌస్ ఎలక్ట్రానిక్ సబ్‌రిజిస్టర్ సిస్టమ్ లేదా చెస్ కోసం నిర్వహించగల ఫంక్షన్ల కోసం ఉపయోగిస్తున్నాయని ఆస్ట్రేలియన్ ఎక్ఛేంజ్ సోమవారం తెలిపింది. వాస్తవానికి ఆస్ట్రేలియా స్టాక్ ఎక్ఛేంజీ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారంగా నిర్మించిన టెక్నాలజీలో కోడ్‌లో చాలా తప్పులు ఉన్నాయని, వాటిని తిరిగి రీరైట్ చేయాలని సమీక్షలో వెల్లడికావడంతో తన ప్రయత్నాలను రద్దు చేసుకుంది.




# క్షీణించిన 'సన్‌రెస్ట్ లైఫ్' షేర్లు




**ముంబై, నవంబరు 20:** ఎస్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రూ.84 రేట్ల వద్ద షేర్లు ఫ్లాట్ లిస్టింగ్‌ను నమోదుచేశాయి. అయితే కొద్ది సేపటికే షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేరు ధర ఒక్కసారిగా రూ.79.80 స్థాయికి పడిపోయింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సమయంలో సన్‌రెస్ట్ లైఫన సైన్సెస్ లిమిటెడ్ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.84గా నిర్ణయించింది. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కోసం లాట్ సైజుకు 1600 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1,4,000 పందెం వేయాల్సి వచ్చింది. సన్‌రెస్ట్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఐపిఒ రిటైలర్ల కోసం నవంబర్ 7 నుంచి నవంబరు 9 వరకు తెరచి ఉంది. అలాగే నవంబరు 15న దరఖాస్తుదారులకు షేర్ల కేటాయింపు జరిగింది. తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి కంపెనీ రూ.10.85 కోట్లను సమీకరించింది. ఐపిఒ తెరవబడిన మూడు రోజుల్లో 62 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. కేవలం చివరి రోజున మొత్తం 48 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఐపిఒ తర్వాత ప్రమోటర్ల వాటా 100 శాతం నుంచి 69.91 శాతానికి తగ్గింది.

# ఎల్‌అండ్‌టికి ఖతార్ రూ.111.30 కోట్లు జరిమానా

**ముంబై, నవంబరు 20:** దిగ్గజ కంపెనీ లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్‌కు ఖతార్ పన్నుశాఖ రూ.111.30 కోట్లు, రూ.127.60 కోట్ల చొప్పున రెండు జరిమానాలు విధించినట్లు ఎల్‌అండ్‌టి తెలిపింది. సోమవారం కంపెనీ షేర్లు రూ.3,090.15 స్థాయిలో ట్రేడవుతున్నాయి. మార్చి 2017 నుంచి మార్చి 2018 మధ్యకాలంలో కంపెనీపై ఈ జరిమానా విధించబడింది. ఈ జరిమానాపై కంపెనీ తన పిటిషన్‌ను దాఖలు చేయనుంది. కంపెనీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో రెండవ అతిపెద్ద నిర్మాణ సంస్థగా కొనసాగుతోంది. లార్సెన్ అండ్ టూబ్రో హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలో పెద్దకాంట్రాక్టును పొందింది. కంపెనీ రూ.15




వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులను అల్ట్రా మెగా కేటగిరీలో వర్గీకరిస్తుంది. ఎల్‌అండ్‌టి హైడ్రోకార్బన్ వ్యాపారం పశ్చిమాసియాలోని ఒక ప్రసిద్ధ కస్టమర్ నుంచి పెద్దకాంట్రాక్ట్ కోసం లెటరన ఆఫ్ ఇంటెంట్‌ను అందుకున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. కొత్త కస్టమర్ నుంచి ఈ ప్రధాన ఒప్పందం మాసామర్థ్యాలకు ప్రపంచ ఆమోదాన్ని పునరుద్ఘాటిస్తుందని ఎల్‌అండ్‌టి హోల్ టైమ్ డైరెక్టర్అండ్‌సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం శర్మ పేర్కొన్నారు.

# వాణిజ్యం

## మైక్రోసాఫ్ట్‌కు సామ్ ఆల్ట్‌మాన్..

**వాషింగ్టన్, నవంబరు 20:** ఓపెన్ఎఐ ఇటీవల కంపెనీ సిఇఒ సామన ఆల్ట్‌మాన్‌ను కంపెనీ నుంచి తొలగించింది. ఆయన పనితీరుతో సంతృప్తి చెందలేదంటూ బోర్డు దీనికి కారణంగా పేర్కొంది. అయితే తొలగింపు జరిగిన రోజుల వ్యవధిలోనే ఈ వ్యవహారంలోకి ప్రపంచ టెక్ దిగ్గజ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ రంగంలోకి దిగింది. దీంతో మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌లో చేరబోతున్నారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్ మ్యాన్ కూడా మైక్రోసాఫ్ట్‌లో చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సామ్, గ్రిగ్‌తో పాటు వారి బృందం చేరికను మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల స్వయంగా సోషల్ మీడియా



ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ధృవీకరించారు. మైక్రోసాఫ్ట్ ప్రకటనపై ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. సామన టీమ్ విజయవంతం కావడానికి అవసరమైన వనరులను అందించడానికి తాము ఎదురు చూస్తున్నామని సత్య నాదెళ్ల తన ట్వీట్‌లో వెల్లడించారు. సామ్ ఆల్ట్‌మాన్ తొలగించబడిన తర్వాత ఓపెన్ఎఐ పెట్టుబడిదారులు ఆయనను తిరిగి నియమించుకోమని కంపెనీ బోర్డుపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఓపెన్ఎఐ బోర్డు తర్వాత సంస్థకు సిఇఒగా తిరిగి రావడానికి సామ్ ఆల్ట్‌మాన్‌తో చర్చలు ప్రారంభించింది. అయితే ఇకపై సామ్ ఆల్ట్‌మన్ మైక్రోసాఫ్ట్‌తో కలిసి పని చేయనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించడం సంచలనంగా మారింది. ప్రస్తుతం ఉన్న వ్యాపార వాతావరణంలో గూగుల్ బార్డ్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు అవసరమైన సాంకేతికత పూర్తిస్థాయిలో మైక్రోసాఫ్ట్ వద్ద సంసిద్ధంగా సామ్ రూపంలో ఉంటుందని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.